నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
ప్రకాశం
బాపట్ల
గురువారం | 21 ఆగస్టు 2025






# ట్రాక్టర్ల ర్యాలీ అదుర్స్



**250పై ట్రాక్టర్లతో 'అన్నదాత సుఖీభవ' విజయోత్సవ ర్యాలీ - కొప్పోలు నుంచి కొత్తపట్నం వరకు భారీ ర్యాలీ**

**తరలివచ్చిన కూటమి నేతలు, రైతులు, ప్రజలు - ట్రాక్టర్‌ను నడిపిన ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్**

**ట్రాక్టర్‌పై ఆశీనులైన జనసేన, బిజెపి జిల్లా అధ్యక్షులు రియాజ్, శెగ్గం - అడుగడుగున జననేత డిజేకు గజమాలలతో ఘన స్వాగతం**

**కూటమి పాలనలో రైతేరాజు - రాష్ట్రాన్ని అప్పుల ఊబిలోకి నెట్టిన వైఎస్ జగన్**

**ఆర్థిక సంక్షోభంలోనూ సూపర్ సిక్స్ పథకాలు అమలు - కొత్తపట్నం బహిరంగ సభలో ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్**

ఒంగోలు, కొత్తపట్నం, మేజర్‌న్యూస్ : 'అన్నదాతన సుఖీభవ' విజయోత్సవ ర్యాలీ అదుర్స్ అనిపించింది. ఒంగోలు శాసన సభ్యులు దామచర్ల జనార్ధన్‌కు జనం నీరాజనం పలికారు. ఒంగోలు నుంచి ప్రారంభమైన ఈ ర్యాలీలో దామచర్ల ట్రాక్టర్‌ను నడిపి కార్యకర్తలో జోష్ పెంచారు. అత్యధిక సంఖ్యలో కూటమి నేతలు, రైతులు, ప్రజలు ఈ విజయోత్సవ ర్యాలీలో పాల్గొన్నారు. కొప్పోలు నుండి కొత్తపట్నం వరకు ఈ ర్యాలీ కొనసాగింది. అడుగ డుగునా జనం డిజేకి నీరాజనం పలికారు. ట్రాక్టర్‌పై ఎమ్మెల్యే దామచర్లతో పాటు జనసేన జిల్లా అధ్యక్షులు షేక్ రియాజ్, బిజెపి జిల్లా అధ్యక్షులు శెగ్గం శ్రీనివాస రావు, పిడిసిసి బ్యాంకు ఛైర్మన్ డాక్టర్ కామేపల్లి



సీతారామయ్యలు ఆశీనులయ్యారు. పార్టీ శ్రేణులు గజమాలలతో సాదర స్వాగతం పలికారు. ర్యాలీ ముగిసిన తర్వాత కొత్తపట్నంలో బహిరంగ సభ నిర్వహించారు. సభను ఉద్దేశించి ఎమ్మెల్యే దామచర్ల ప్రసంగించారు. రాష్ట్ర వ్యాప్తంగా అన్నదాత సుఖీభవ పథకం కింద 46 లక్షల 88,800 మంది రైతులకు 3,478 కోట్ల రూపాయలు రైతుల ఖాతాలో జమైనందుకు విజయోత్సవ ర్యాలీ నిర్వహించామని తెలిపారు. ప్రభుత్వం ఏర్పడి 14 నెలలు అయినప్పటికీ ఎన్నికల

మిగతా 8లో



5 లో...

## ఒంగోలు డెయిరీ పునరుద్ధరణకు కృషి చేస్తాం

జిల్లా పాడి రైతుల సమావేశంలో జిల్లా సంయుక్త కలెక్టర్

## ప్రజలకు మెరుగైన సేవలు అందించాలి

**పారిశుద్ధ్యం, తాగునీటిపై ప్రత్యేక దృష్టి పెట్టాలి**

**జిల్లా కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా అధికారులకు ఆదేశం**

ఒంగోలు, మేజర్‌న్యూస్ : అందుబాటులో ఉన్న వనరులను సమర్థంగా వినియోగించుకుంటూ ప్రజలకు మెరుగైన సేవలు అందిం చడంపై మున్సిపాలిటీలు దృష్టి సారించాలని జిల్లా కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా స్పష్టం చేశారు. ముఖ్యంగా పారిశుద్ధ్యం, తాగునీటి సరఫరాపై ప్రత్యేక దృష్టి పెట్టాలని ఆదేశించారు. ఒంగోలుతో పాటు జిల్లాలోని అన్ని మున్సిపా లిటీల కమిషనర్లతో బుధవారం తన క్యాంపు కార్యాలయంలో ఆమె ప్రత్యేక సమావేశం నిర్వహించారు. మున్సిపాలిటీల వారీగా కార్యాల యంలో ఉన్న పారిశుద్ధ్య కార్మికుల వివరాలు, ఇంటింటికీ వెళ్లి చెత్త సేకరణ, డ్రైనేజీలను శుభ్రం చేయటం, తాగునీటి సరఫరాపై ప్రధానంగా ఆమె సమీక్షించారు. పారిశుద్ధ్య నిర్వహణపై ఐ.వి.ఆర్.ఎస్ ద్వారా ప్రజల నుంచి ప్రభుత్వం అభిప్రాయాలు సేకరిస్తున్నందున పారిశుద్ధ్య పనుల నిర్వహణలో నిర్లక్ష్యం ఉండకూడదు అని స్పష్టం



చేశారు. జిల్లా కేంద్రమైన ఒంగోలు మున్సిపల్ కార్పొరేషన్ ఆయా విషయాలలో ఇతర మున్సిపాలిటీల కు ఆదర్శంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని కమిషనరు కె.వెంకటేశ్వరరావును కలెక్టర్ ఆదేశించారు. డ్రైనేజీలను శుభ్రం చేయటానికి నగరంలో 15 రోజులపాటు ప్రత్యేక డ్రైవ్ నిర్వహించాలని చెప్పారు. పారిశు ద్ధ్యం ప్రస్ఫుటంగా కనిపించేలా ప్రత్యేక దృష్టి సారించాలని కలెక్టర్ దిశా నిర్దేశం చేశారు. అన్న క్యాంటీన్లలోనూ పారిశుద్ధ్యము, మౌలిక సదుపాయాలు కీలకమని కమిషనర్లకు చెప్పారు. వీధికుక్కలను కట్టడి చేయటం, వాటికి వ్యాక్సిన్ వేయించడంపైనా దృష్టి సారించాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ విషయంలో పశుసంవర్ధక శాఖ అధికారులతో సమన్వయం చేసుకోవాలని మున్సిపల్ కమిషనర్లకు చెప్పారు. జంతు ప్రేమికుల సహకారం కూడా తీసుకోవాలని సూచించారు. ఈ సమావేశంలో మునిసిపల్ కమిషనర్లతో పాటు పబ్లిక్ హెల్త్ అధికారులు కూడా పాల్గొన్నారు.



## జాతీయస్థాయిలో మెరిట్ సర్టిఫికెట్ అందకున్న శిద్ధా శృతి

ఒంగోలు, మేజర్‌న్యూస్: హైదరాబాద్ రవీంద్రభారతిలో స్వర మహతి కళా పరిషత్, తెలంగాణ ప్రభుత్వ భాష సంస్కృతి విభాగం సౌజన్యంతో సృజనోత్సవ్ - 2025 నిర్వహించారు. ఈ సందర్భంగా జాతీయ స్థాయి పోటీ (ఆన్‌లైన్ - ఆఫ్‌లైన్) భారతీయ కళలు సంస్కృతి ఉత్సవంలో మెరిట్ సర్టిఫికేట్ శిద్ధా శృతి అందుకున్నారు. అనంతరం శిద్ధా శృతి, సుధీర్‌లను వేదికపై సత్కరించారు.

## సూర్యలంకలో మూడు రోజుల బీచ్ ఫెస్టివల్‌కు ముహూర్తం

- సెప్టెంబర్ 26, 27, 28 తేదీల్లో సాంస్కృతిక, క్రీడా, వినోద కార్యక్రమాలు
- సెప్టెంబర్ 27న బాపట్లకు సీఎం చంద్రబాబు నాయుడు

2 లో...



## చౌకీ వాలా కాదా.. చోర్ వాలా

8 లో...

సూర్య
www.suryaa.com
PRAKASAM ప్రకాశం BAPATLA బాపట్ల

# సూర్యలంకలో మూడు రోజుల బీచ్ ఫెస్టివల్‌కు ముహూర్తం

- సెప్టెంబర్ 26, 27, 28 తేదీల్లో సాంస్కృతిక, క్రీడా, వినోద కార్యక్రమాలు
- సెప్టెంబర్ 27న బాపట్లకు సీఎం చంద్రబాబు నాయుడు



సూర్యప్రతినిధి, బాపట్ల: ప్రపంచ పర్యాటక దినోత్సవం సందర్భంగా బాపట్ల జిల్లాలోని సూర్యలంక బీచ్ సెప్టెంబర్ 26, 27, 28 తేదీల్లో మూడు రోజుల పాటు బీచ్ ఫెస్టివల్‌కు వేదిక కానుంది. ఈ ఏర్పాట్లపై బుధవారం కలెక్టర్ జె. వెంకట మురళీ సమీక్ష నిర్వహించారు. పర్యాటక, సాంస్కృతిక, వినోద అంశాలను జోడించి జిల్లా ప్రత్యేకతను చాటేలా ఈ వేడుకలు ఉండాలని ఆయన సూచించారు. మూడు రోజుల పాటు సాంస్కృతిక ప్రదర్శనలు, బీచ్ క్రీడలు, సంగీత నృత్య వినోదం, ఫుడ్ ఫెస్టివల్ వంటి కార్యక్రమాలు సందర్శకులను అలరించనున్నాయి. ఈ ఉత్సవాల్లో భాగంగా సెప్టెంబర్ 27న ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సూర్యలంక బీచ్‌కు రానున్నారు. అదే రోజు రూ.97 కోట్లతో చేపట్టనున్న సూర్యలంక అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేస్తారు. ఈ ప్రాజె క్టు పూర్తయితే సూర్యలంక జాతీయ, అంత ర్జాతీయ పర్యాటక పటంలో నిలిచిపోతు ందని కలెక్టర్ ఆశాభావం వ్యక్తం చేశారు. సమీక్షా సమావేశంలో టూరిజం రీజనల్ డైరెక్టర్ లక్ష్మీ ప్రసన్న, ఇన్‌ఛార్జ్ జెసి గంగాధర్ గౌడ్, ఆర్డీవో గ్లోరియ, డిప్యూటీ కలెక్టర్ నాగిరెడ్డి, డిఆర్డిఏ పిడి శ్రీనివాసరావు, ఏవో మల్లికార్జున,మున్సిపల్ కమిషనర్ రఘునాథరెడ్డి తదితరులు పాల్గొన్నారు.




## స్త్రీ శక్తి పథకం సూపర్ సక్సెస్

చెరుకుపల్లి, మేజర్‌న్యూస్: సూపర్ సిక్స్ హామీలో భాగంగా కూటమి ప్రభుత్వం ప్రవేశపెట్టిన స్త్రీ శక్తి పథకం (మహిళలకుఉచిత బస్సు ప్రయాణం) తో మహిళలలో సంతోషాన్ని నింపుతుంది. మండల కేంద్రం చెరుకుపల్లి నుండి చుట్టుపక్కల గ్రామాల ప్రయాణికులు వేలాది సంఖ్యలు తెనాలి, రేపల్లె, బాపట్ల, పొన్నూరు, గుంటూరు, విజయవాడ ప్రయాణం చేస్తూ ఉంటారు. స్త్రీ శక్తి పథకం అమలు కాకముందు అంతంత మాత్రం కనిపించే మహిళ ప్రయాణికులు ఆర్టీసీలు మహిళలకు ఉచిత ప్రయాణం పథకం అమలు అయిన తర్వాత మహిళ ప్రయాణికులు సంఖ్య గణనయంగా పెరిగింది. పల్లె వెలుగు, ఎక్స్ ప్రెస్ సర్వీసు లో మహిళా ప్రయాణికులు సంఖ్య అత్యధికంగా ఉంటుంది. నిత్యం వేరే ప్రాంతాలకు వెళ్లి కూలి పని చేసే మహిళలు కి స్త్రీ శక్తి పథకం వరం గా మారింది. గ్రామాలలోని మహిళలు అయితే వివాహాలకు, పుణ్యక్షేత్రాలకు వేల రూపాయలు డబ్బులు ఇచ్చి ప్రయాణం చేయాల్సి వచ్చేది. ఇప్పుడు జీరో ఫెర్ టికెట్స్ తో మహిళలు వారి గమ్యస్థానానికి చేరుకుంటున్నారు. స్త్రీ శక్తి పథకం అమలు నేపథ్యంలో మహిళలు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. కొంతమంది మహిళలు కూటమి ప్రభుత్వానికి అభినందనలు తెలుపుతున్నారు. సూపర్ సిక్స్ హామీలలో స్త్రీ శక్తి పథకం విజయవంతం అవ్వడంతో టిడిపి శ్రేణుల్లో ఉత్సాహం పెరిగింది.




## 104 వైద్య సేవలను ఆరోగ్యశ్రీ డిస్ట్రిక్ట్ కోఆర్డినేటర్ తనిఖీ

కొల్లూరు , మేజర్‌న్యూస్: ఆరోగ్యశ్రీ డిస్ట్రిక్ట్ కోఆర్డినేటర్ డా. ప్రవీణ్ ,104 డిస్ట్రిక్ట్ మేనేజర్ నాగేశ్వర్రావు, ఆకస్మిక తనికి చేసారు ప్రజలతో మాట్లాడి వారికి అందుతున్న సేవల గురించి అడిగి తెలుసుకున్నారు. పరికరాల పనితీరు, మందులని పరిశీలించారు. కొల్లూరు మండల పి.హెచ్.సి ల పరిధిలోని నిర్వహిస్తున్న 104 సేవలు సద్వినియోగం చేసుకోవాలని మెడికల్ ఆఫీసర్ డాక్టర్ వెంకట్ సాయి తెలిపారు. బుధవారం ఈపూరు గ్రామంలో104 వైద్య శిబిరం నిర్వహించారు ఈ శిబిరంలో బీపీ,షుగర్,హెచ్ బి, ఆర్ బి ఎస్,బిపి,పలుపరీక్షలు నిర్వహించి ఉచిత మందులు అందించారు. ఈ కార్యక్రమంలో ఎ ఎన్ ఎమ్ కుమారి,ఎం ఎల్ హెచ్ పి సుష్మ ,ఆశా వర్కర్లు సుజాత సామ్రాజ్యం వెంకటరమణ ,104 సిబ్బంది కుటుంబ రెడ్డి,రవి వరప్రసాద్ పాల్గొన్నారు.



## వాటర్ డిస్పెన్సరీ విరాళం అందించిన నరేష్

బాపట్ల టౌన్, మేజర్‌న్యూస్: పాఠశాల అభివృద్ధికి అవసరమైన సహకారం చేస్తానని బిజెపి నాయకుడు బజరంగ్దళ్ అధ్యక్షుడు నాళం నరేష్ అన్నారు. పట్టణంలోని ఇస్లాంపేటలో గల ఆజాద్ మున్సిపల్ మోడల్ ప్రైమరీ స్కూల్ లో విద్యార్థుల సౌకర్యార్థం బుధవారం వాటర్ డిస్పెన్సరీ ఎంఈఓ నిరంజన్ ఆధ్వర్యంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు పురం సాంబశివరావు కు నాళం నరేష్ విరాళం ఇచ్చారు. ఈ సందర్భంగా ఎస్ నిరంజన్ మాట్లాడుతూ పాఠశాలకు దాతల సహకారం అభినందనీయమని ప్రతి సంవత్సరం పాఠశాలకు అవసరమైన వనరులను విరాళం ఇస్తున్న నరేష్ ను అభినందించారు. విద్యార్థులు ఉన్నత స్థితిలోకి చేరుకొని ఇలాంటి కార్యక్రమాలు చేయాలని ఈ సందర్భంగా సూచించారు. నాలం నరేష్ మాట్లాడుతూ విద్యార్థులు క్రమశిక్షణతో విద్యనభ్యసించి ఉన్నత చదువులు చదువుకొని భవిష్యత్తులో ఉన్నత శిఖరాలు అధిరోహించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో బజరంగ్ దళ్ సభ్యులు బొమ్మిశెట్టి ప్రసాద్, తాడికొండ నాగేశ్వరరావు, చొక్కాకుల వీర్రాజు, జొన్నకూటి శ్రీనివాస్, బుర్రం శెట్టి సుజిత్, చీమకుర్తి నారాయణ, కాకరపర్తి ప్రసన్నకుమార్, జి ప్రసాద్ రావు, పాఠశాల ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు, బి రామకృష్ణ, బి కోటేశ్వరరావు, పి ఆర్ చంద్రబాబు, ఆర్థి మల్లేష్, పివి రమణ తదితరులు పాల్గొన్నారు.

## పులివెందులలో ప్రజాస్వామ్యం కానరాదు: వేల్పూరి



భట్టిప్రోలు,మేజర్‌న్యూస్: పులివెందుల లలో ప్రజాస్వామ్యం కానరాదని.వైయస్ రాజశేఖర రెడ్డి పులివెందుల శాసనసభ్యులు గా 1978 లో గెలుపొందిన తరువాత ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేశారని కాపు ఉద్యమ నేత వేల్పూరి శ్రీనివాసరావు పేర్కొన్నారు.గురువారం భట్టిప్రోలు విలేకరులతో ఆయన మాట్లాడుతూ 1978 నుండి పులివెందులలో అనేక నేరాలు, భూకబ్జాలు, హత్యలు,దోపిడి చేస్తూ పులివెందుల మాఫియా లీడర్ గా పేరు పొందిన,గత 30 సంవత్సరాల నుండి స్థానిక సంస్థలకు ఎన్నికలు లేకుండా అరాచకం సృష్టించిన వైయస్ రాజశేఖర రెడ్డి పేరును కడప జిల్లాకు పెట్టడం రాష్ట్ర ప్రజలకు అవమానమని,తక్షణమే వైయస్ రాజ శేఖర రెడ్డి పేరును కడప జిల్లాకు తొలగించాలని శ్రీనివాసరావు,సిఎం చంద్రబాబు నాయుడు కు వ్రాసిన లేఖలో డిమాండ్ చేశారు. హత్య, అవినీతి చేసే రాజకీయ నాయకులు పేర్లు చూసి యువత ఉగ్రవాదులుగా మారే అవకాశం ఉందని శ్రీనివా సరావు ఆందోళన వ్యక్తం చేశారు. స్వాతంత్ర్య సమర యోధులు,త్యాగం చేసిన వారి పేర్లు మాత్రమే జిల్లా లకు,ప్రభుత్వ పథకాలకు పెట్టాలని సిఎం చంద్ర బాబు నాయుడు కు,ఉప ముఖ్య మంత్రి పవన్ కళ్యాణ్ కు శ్రీనివాసరావు విజ్ఞప్తి చేశారు.

## గణేష్ విగ్రహాల మండపాలకు అనుమతి తప్పనిసరి



నిజాంపట్నం, మేజర్‌న్యూస్: వినాయకచవితి పర్వదినాన్ని పురస్కరించుకొని స్టేషన్ పరిధిలో మండపాలు, పందిళ్లు, ఏర్పాటు కోసం తప్పనిసరిగా పోలీసుల అనుమతి తీసుకోవాలని అడవులదీవి ఎస్సై బత్తుల బాబురావు తెలియజేశారు. ఈ మేరకు బుధవారం ఆయన మాట్లాడుతూ వినాయకుడి విగ్రహాలను ఏర్పాటు చేసిన మండపాలవద్ద భద్రతపరమైన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఎలాంటి ఘటనలు జరగకుండా కమిటీ సభ్యులు కూడా అప్రమత్తంగా ఉండేలా చూడాలన్నారు. మండపాల స్థలాల దగ్గర వివాదాలు జరగకుండా చూడాలని తెలిపారు. యాప్ లో కమిటీ సభ్యుల వివరాలు నమోదు చేసుకోవాలన్నారు. నిమజ్జం ఎప్పుడు అయితే అప్పుడు తేదీ నమోదు చేయాలని యాప్ ని పోలీసు వారు మానిటర్ చేస్తారని ఎస్సై తెలియజేశారు.

## నీట్ పిజి ఫలితాల్లో హేమంత్‌కు జాతీయ ర్యాంక్



రేపల్లె, మేజర్‌న్యూస్: ఆల్ ఇండియా నీట్ పీజీ ఫలితాలలో రేపల్లె పట్టణం 11వ వార్డు కు చెందిన డాక్టర్ దివి శ్రీ సాయి హేమంత్ జాతి స్థాయిలో ఉత్తమ ర్యాంకు సాధించినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. డాక్టర్ దివి శ్రీ సాయి ప్రస్తుతం గుంటూరు కాటూరు మెడికల్ కళాశాలలో వైద్య విద్యను అభ్యసిస్తూ నీట్ పీజీ ఎంట్రన్స్ పరీక్షలు రాసినట్లు తెలిపారు. నీట్ పీజీ ఫలితాలలో578 మార్కులు సాధించి ఆల్ ఇండియా స్థాయిలో 5850 ర్యాంకు సాధించినాడు. ఈ మేరకు కుటుంబ సభ్యులు తండ్రి న్యాయవాది శ్రీనివాస హరికుమార్, తల్లి అనంత శైలజ బంధుమిత్రు లు అభినందిం చారు. రేపల్లె బార్ అసోసియేషన్ అధ్యక్షులు గరికపాటి వెంకట గిరిధర్, కార్యదర్శి ఉప్పాల శ్రీనివాస రావు, మాజీ భారత్ అసోసియేషన్ అధ్యక్షులు కేసన వెంకట గోపాల రావు, సీనియర్ న్యాయవాదులు దారం సాంబశివరావు, మున్సిపల్ వైస్ చైర్మన్లు ప్రముఖ న్యాయవాదులు గుజ్జర్లమూడి ప్రశాంత్ కుమార్, తూనుగుంట్ల కాశీ విశ్వనాథ్ గుప్తా, మాజీ ఏజీపీ సీనియర్ న్యాయవాది పి . ఎన్.బి.శర్మ న్యాయవాదులు పట్టణ ప్రముఖులు హేమంత్ కు అభినందనలు తెలిపారు.

## కంచర్ల ఆనందబాబుకు డాక్టరేట్




రేపల్లె, మేజర్‌న్యూస్: ఎలక్ట్రిక్ వెహికల్ అప్లికేషన్స్‌లో ఆప్టిమైజ్ కంట్రోలర్స్‌తో కూడిన నవల డీసీ-డీసీ కన్వర్టర్ల డిజైన్ పనితీరు విశ్లేషణ అనే అంశంపై పరిశోధనలకు గాను కంచర్ల ఆనంద బాబుకు డాక్టరేట్ లభించినట్లు ఆయన తెలిపారు. ఒడిశా జీఐఇటి యూనివర్సిటీ, గునుపూర్ నుండి ఎలక్ట్రికల్ అండ్ ఎలక్ట్రానిక్స్ ఇంజనీరింగ్ విభాగంలో డాక్టర్ ఆఫ్ ఫిలాసఫీ డిగ్రీ ప్రదానం చేసినట్లు తెలిపారు. డాక్టర్ ఎన్. భాను ప్రసాద్, డాక్టర్ డి. రవికిశోర్ మార్గదర్శకత్వంలో ఈ పరి శోధ న విజయవంతంగా పూర్తి చేసినట్లు చెప్పారు. డాక్టర్ ఆనంద్ బాబు పరిశోధన ఎలక్ట్రిక్ వెహికల్స్‌లో ఉపయోగించే పవర్ ఎలక్ట్రానిక్ సిస్టమ్స్ సామర్థ్యాన్ని విశ్వసనీ యతను మెరు గుపర చడంపై దృష్టి సారించినట్లు యూనివర్సిటీ ప్రొఫెసర్ లు తెలిపారు. ఈ అధ్యయనం సస్టైనబుల్ మొబిలిటీ సొల్యూషన్స్ అభివృద్ధికి విశేషంగా తోడ్పడుతుందని వివరించారు. ఈ మేరకు డాక్టర్ కంచర్ల ఆనందబాబును మాజీ రాజ్యసభ సభ్యులు మోపిదేవి వెంకటరమణ రావు, గ్రామ సర్పంచ్ గుజ్జర్లమూడి విజయ ఇమ్మానియేల్, మున్సిపల్ వైస్ చైర్మన్ గుజ్జర్ల మూడి ప్రశాంత్ కుమార్, కుటుంబ సభ్యులు, బంధువులు, స్నేహితులు అభినందనలు తెలిపారు.




## ఘనంగా రాజీవ్‌గాంధీ జయంతి

బాపట్ల టౌన్ మేజర్‌న్యూస్: దేశ సమగ్రతను కాపాడేందుకు రాజీవ్ గాంధీ అమరుడయ్యారని బాపట్ల పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు దోనేపూడి దేవరాజ్ అన్నారు. బుధవారం స్థానిక మహాత్మా గాంధీ రోడ్డులో గల రాజీవ్ గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి జయంతి కార్యక్రమం కాంగ్రెస్ పార్టీ నాయకులు నిర్వహించారు. ఈ సందర్భంగా దేవరాజ్ మాట్లాడుతూ దేశానికి సాంకేతిక నైపుణ్యాన్ని అందించడంలో కృషిచేసి పునాదులు వేసిన నేత రాజీవ్ గాంధీ అని, యువతకు 18 ఏళ్లకే ఓటు హక్కు వినియోగించుకునేందుకు అవకాశం కల్పించిన ఓ మహోన్నతమైన నేత అని అన్నారు. అనంతరం పట్టణ ప్రజలకు మిఠాయిలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో బాపట్ల కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు మేడిబోయిన గిరి, పెదపాల సుబ్బారెడ్డి, దగ్గుమల్లి రాజు, మాజీ కౌన్సిలర్ నక్కల రాంబాబు, యుగంధర్, దాసు, గొల్లమూడి కిరణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.



## సాంకేతిక విప్లవానికి నాంది పలికిన మహనీయుడు రాజీవ్‌గాంధీ

### కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తాడికొండ

వేమూరు(భట్టిప్రోలు) మేజర్‌న్యూస్: దేశంలో సాంకేతిక విప్లవానికి నాంది పలికిన మహనీయులు స్వర్గీయ మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ అని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తాడికొండ వెంకటేశ్వరరావు తెలియజేశారు. గురువారం మండలంలోని చావలి గ్రామంలో మాజీ ప్రధాని స్వర్గీయ రాజీవ్ గాంధీ జయంతి వేడుకలను కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలోఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తాడికొండ వెంకటేశ్వరరావు మాట్లాడుతూ స్వర్గీయ రాజీవ్ గాంధీ చొరవతోనే గ్రామపంచాయతీలకు కేంద్రం నిధులు నేరుగా అందే విధంగా చర్యలు తీసుకుంటున్నారన్నారు. రోజ్గార్ యోజన పథకం ద్వారా గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి ఎంతగానో కృషి చేశారని కొనియాడారు. కార్యక్రమంలో వేమూరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ కోఆర్డినేటర్ బూరగ సుబ్బారావు, కాంగ్రెస్ పార్టీ నాయకులు చుండూరు జాషువా,బేతాళ వీరయ్య, బేతాళ సుందర రావు పలువురు పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# నీటి కాలువల్లో పూడికతీత, జంగిల్ క్లియరెన్స్ పనులు నాణ్యతగా చేపట్టాలి

- తాగునీటి చెరువులను పూర్తిస్థాయిలో నింపాలి
- జిల్లా కలెక్టర్ అధికారులకు ఆదేశం



ఒంగోలు, మేజర్‌న్యూస్ : నీటి కాలువల్లో పూడికతీత, జంగిల్ క్లియరెన్స్ పనుల్లో నాణ్యత ముఖ్యమని జిల్లా కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా స్పష్టం చేశారు. ఇరిగేషన్ అధికారులతో బుధవారం తన క్యాంపు కార్యాలయంలో ఆమె ప్రత్యేక సమావేశం నిర్వహించారు. జిల్లాలో వివిధ నీటి కాలువల్లో జరుగుతున్న ఈ పనులలో పురోగతిపై ఆమె సమీక్షించారు. నాగార్జునసాగర్, రామతీర్థం, మోపాడు, కంభం చెరువుల నుంచి నీళ్లు సరఫరా అయ్యే కాలువల్లో చేపట్టిన పనుల పురోగతిని ఇరిగేషన్ ఎస్.ఈ వరలక్ష్మి ఈ సందర్భంగా కలెక్టరుకు వివరించారు. ఎస్.డి.ఎం.ఎఫ్ పనులను టెండర్ల ద్వారా చేపట్టమన్నారు. రూ.10 లక్షల లోపు విలువైన పనులైతే ఆయా సాగునీటి సంఘాల ఆధ్వర్యంలో చేపట్టినట్లు తెలిపారు. కాగా ఈ పనులను సకాలంలో పూర్తి చేయడంతో పాటు నాణ్యత కూడా అత్యంత కీలకమని కలెక్టర్ అన్నారు. ఈదిశగా పర్యవేక్షించాలని అధికారులను ఆదేశించారు. తాగునీటి చెరువులను కూడా పూర్తిస్థాయిలో నింపాలన్నారు. భూగర్భ నీటిమట్టం పెంచేందుకు ఆయా ప్రాంతాలను బట్టి నీటి సంరక్షణ నిర్మాణాలు చేపట్టేందుకు ప్రతిపాదనలను కూడా రూపొందించాలని చెప్పారు. ఈ సమావేశంలో ఇరిగేషన్ ఈ.ఈ.లు, భూగర్భ నీటివనరుల శాఖ అధికారులు పాల్గొన్నారు.

## గణేష్ మండపాలకు అనుమతులు తప్పనిసరి



టంగుటూరు, మేజర్‌న్యూస్: మండలంలో జరుగనున్న వినాయకచవితి పర్వదిన సందర్భంగా గణేష్ మండపాల నిర్వాహకులు మండపాలకు ముందస్తుగా అనుమతులు తీసుకోవాలని ఎస్సై వి.నాగమల్లేశ్వరరావు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. గణేష్ మండపాలు ఏర్పాటు చేసుకు నేవారు ముందుగా పోలీస్‌శాఖ, గ్రామరెవెన్యూ, విద్యుత్‌శాఖ అనుమతి తీసుకోవాలని తెలిపారు. మండపాలలో శబ్ద యంత్రాలలో 10గంటల తర్వాత వినియో గించరాదని తెలిపారు. ట్రాఫిక్కు ఆటంకం కలగకుండా మండపాలను ఏర్పాటు చేసుకొని వాలంటీర్లు నియమించుకోవాలని తెలిపారు. మండప నిర్వాహకులు సీసీ కెమెరాలు, అగ్నిప్రమాదానికి సంబంధించిన భద్రతా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఎవరైనా అనుమానాస్పద వ్యక్తులు, వస్తువులు గమనించిన వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని తెలిపారు. గణేష్ విగ్రహాన్ని ఏర్పాటు చేసుకొనుటకు మండపం కమిటీ సభ్యులు పోలీసు వారి పర్మిషన్ కొరకు పోలీస్ యాప్‌లో నమోదు చేసుకున్నట్లయితే, సరైనపత్రాలు ఉన్నట్లయితే అందులోనే అనుమతులు జారీ అవుతాయని ఎస్సై వి.నాగమల్లేశ్వరరావు తెలిపారు.

## ఆర్.ఎల్.పురంలో ప్రపంచ దోమల దినోత్సవం



చీమకుర్తి, మేజర్‌న్యూస్: ప్రపంచ దోమల దినోత్సవము సందర్భంగా జిల్లా మలేరియా అధికారి ఆదేశానుసారం ఒంగోలు సబ్‌యూనిట్ 2 పరిధిలోని బండ్లమూడి ఆరోగ్య కేంద్రము పరిధిలోని రాజుపాలెం లక్ష్మీపురం గ్రామంలో జిల్లాపరిషత్ హైస్కూల్లో విద్యార్థులతో అవగాహన కార్యక్రమం నిర్వహించటం జరిగినది. ఈ సందర్భంగా జిల్లా సహాయ మలేరియా అధికారి పి.శ్రీనివాసరావు మాట్లాడుతూ సర్ రోనాల్డ్ రాస్ 1897 ఆగస్టు 20 వ తేదీన ఆడ.ఎనాఫిలిస్ దోమ వలన మలేరియా వ్యాధి వ్యాప్తి చెందుతుందని కనుగొనటం జరిగింది. అందువల్ల ప్రతి సంవత్సరం ఆ రోజును ప్రపంచ దోమల దినోత్సవంగా జరుపుకుంటున్నారని తెలియ పరిచారు. కావున ప్రతి విద్యార్థి దోమల పెరుగుదల జరిగే నీటి నిల్వలను ఇంటి పరిసరాలలో లేకుండా చూడాలని, దోమలు కుట్టకుండా దోమతెరలు వాడాలని, వేపాకుతో పొగ వేసుకోవటం ద్వారా కూడా దోమలను నివారించవచ్చని చెప్పారు. పాఠశాల ఉపాధ్యాయులు, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ ఆర్ ప్రసాదరావు, సబ్ యూనిట్ ఆఫీసర్ పి.శ్రీనివాసులు, సాగర్, హెల్త్ సూపర్వైజర్ జి వెంకటరావు, హెల్త్ అసిస్టెంట్ కె.శ్రీనివాస్, ఏఎన్ఎం.శ్రీలక్ష్మి, ఎంఎల్‌హెచ్‌పి. శాలెం,ఆశాలు, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొని విజయవంతం చేశారు.

## విద్యార్థుల్లో నైపుణ్యాన్ని పెంచాలి : ఎంఇఓ



సీ.ఎస్.పురం, మేజర్‌న్యూస్: ఉపాధ్యాయులు విద్యార్థులకు నాణ్యమైన విద్యను భోదించి విద్యార్థులు ఉన్నతస్థాయిలో రాణించే విధంగా తీర్చిదిద్దాలని ఎంఇఓ ఆర్.కొండారెడ్డి అన్నారు. బుధవారం మండలకేంద్రమైన సిఎస్ పురం కస్తూర్బాగాంధీ విద్యాలయం అదేవిధంగా గుమ్మిలేనిపల్లె ప్రాథమిక పాఠశాలను సందర్శించారు. ఈ సందర్భంగా కెజిబివిలో విద్యార్థినులకు ఉపాధ్యాయులు భోదిస్తున్న బోధనా విధానాన్ని పరిశీలించి విద్యార్థుల నుండి విద్యా నైపుణ్యం గురించి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎంఇఓ మాట్లాడుతూ విద్యార్థినులు బాగాచదువుకుని అన్నిరంగాల్లో అభివృద్ధి చెందేలా సిబ్బంది కృషిచేయాలని అదేవిధంగా కెజిబివి ఆవరణలో నూతనంగా నిర్మించిన ఇంటర్మీడియట్ విద్యార్థులకు అవసరమైన తరగతి గదులు,ల్యాబులను త్వరలో ప్రారంభించనున్నట్లు బాలికా విద్యకు ప్రభుత్వం అత్యధిక ప్రాధాన్యత ఇస్తున్నందున అందుకనుగుణంగా విద్యాభివృద్ధికి కృషిచేయాలని ఎంఇఓ కెజిబివి సిబ్బందికి సూచించారు. అనంతరం మండలంలోని గుమ్మిలేనిపల్లె పాఠశాలను సందర్శించి రికార్డులు అదేవిధంగా విద్యార్థులకు ఆరోగ్య సిబ్బంది వ్యాక్సినేషన్ పరిశీలించిన ఎంఇఓ పలుసూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో ఎంఇఓ కొండారెడ్డి, కెజిబివి ప్రిన్సిపాల్ షేక్ రేష్మ, సిబ్బంది ఉన్నారు.

## 27 నుంచి వినాయకచవితి ఉత్సవాలు

### ముత్యాల వెంకటసుబ్బారెడ్డి



సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: గణేష్ చతుర్థిని పురస్కరించుకుని ఈనెల 27వ తేది బుధవారం నుండి మూడురోజుల పాటు మండలంలోని అయ్యా లూరి వారిపల్లె గ్రామంలో శ్రీలక్ష్మీగణపతి దేవస్థానం ఆవరణలో వినాయక చవితి ఉత్సవాలు అత్యంత వైభవంగా నిర్వ హించనున్నట్లు టిడిపి నాయకులు, మాజీ జడ్పిటిసి ముత్యాల వెంకట సుబ్బారెడ్డి, లక్ష్మీదేవి దంపతులు తెలిపారు. మండలంలోని భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని గణేష్ ఉత్సవాలను విజయవంతం చేయాలని ముత్యాల వెంకటసుబ్బారెడ్డి దంపతులు తెలిపారు.

## ఆదర్శ వివాహంలో వినుకొండ రాజారావు




ఒంగోలు, మేజర్‌న్యూస్ : కులమతాలకు అతీతంగా సమాజ నిర్మాణంలో భాగమై, నవ చైతన్యానికి ఆదర్శంగా నేటి కాలంలో ఆదర్శ వివాహం జరిపించడం అభినందనీయం అని గెజిటెడ్ అధికారుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు వినుకొండ రాజారావు కొనియాడారు. విజయవాడ గాంధీ నగర్ లోని శ్రీరామ ఫంక్షన్ హాల్‌లో హంస రాష్ట్ర అధ్యక్షులు అరవ పాల్ కుమారుడు ప్రవీణ్ కుమార్, ఝాన్సీ రాణి వివాహం ఇతరులకు ఆదర్శంగా నిర్వహించడం భవిష్యత్ తరాల వారికి మార్గదర్శకంగా ఉంటుందని వినుకొండ రాజారావు ప్రత్యేకించి నూతన వధూవరులను వివాహ శుభాకాంక్షలు అభినందించారు.

## సమన్వయంతో సమస్యల పరిష్కారమే లక్ష్యం



కొమరోలు, మేజర్‌న్యూస్: సమన్వయంతో సమస్యలు పరిష్కరిస్తూ సంక్షేమాన్ని ప్రజలకు అందించే దిశగా మండల అధికారుల సమావేశం ఏర్పాటు చేయడం జరిగిందని ఎంపీడీవో జేసిహెచ్ చెన్నారావు బుధవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో జరిగిన అభివృద్ధి సమావేశంలో తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ప్రతి బుధవారం మండల స్థాయిలో ఎంపీడీవో అధ్యక్షతన అన్ని శాఖల మండల అధికారులు ఒకచోట చేరి సమన్వయంతో ప్రభుత్వ సంక్షేమ పథకాలను అర్హులైన వారికి అందించే దానికి, అలాగే ప్రజల సమస్యలను పరిష్కరించే దానికి చర్చించుకొని, అభివృద్ధికి ఆటంకం లేకుండా చర్యలు తీసుకోవాలని సూచించడం జరిగిందని, అందులో భాగంగానే నేడు కార్యక్రమాన్ని ఏర్పాటు చేసుకొని ప్రస్తుతం జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలు, ఆయా గ్రామ పంచాయతీల నుండి అధికారుల ద్వారా వచ్చిన సమస్యలను పరిష్కారానికి అందరం కలిసి కృషి చేస్తున్నామని తెలియజేశారు. కాబట్టి ఇకనుండి ప్రతి బుధవారం అన్ని శాఖల అధికారులు తప్పక స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో జరిగే అభివృద్ధి సమావేశానికి హాజరై ప్రజా సమస్యల పరిష్కారానికి సమన్వయంతో సంక్షేమ పథకాలను ప్రజలకు దరి చేర్చడానికి కృషి చేయాలని తెలియజేశారు. కార్యక్రమంలో డిప్యూటీ తాసిల్దార్ వెంకటయ్య, ఎంఈఓలు వెంకటేశ్వర్లు, వెంకటరత్నం, సిడిపిఓ మహిత, ఆర్డబ్ల్యూఎస్ ఏఈ శ్రీనివాసరావు, పిఆర్ఏఈ వీరయ్య, ఐసిడి సూపర్వైజర్ వసంత, ఆయా శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## మండలంలో చిరుత పులి సంచారం



కంభం, మేజర్‌న్యూస్: మండల ప్రాంతాలలో చిరుత సంచరిస్తున్నట్లుగా అటవీశాఖ అధికారులు అంచనా వేశారు. బుధవారం నడింపల్లి, ఎల్.కోట పరిసరాలలో చిరుత పులి సంచరించినట్లుగా స్థానికులు ఇచ్చిన సమాచారంతో అటవీశాఖ అధికారులు నిర్ధారించారు. చిరుత సంచారాన్ని గుర్తించేందుకు ట్రాప్ కెమెరాలు ఏర్పాటు చేసినట్లు అటవీశాఖ అధికారులు తెలిపారు. గ్రామ పరిసర ప్రాంతాలలోకి చిరుత రాలేదని స్థానికులు ఆందోళన చెందవలసిన అవసరం లేదని అధికారులు తెలిపారు.

## ఆముదం పంట సాగు విధానంలో శిక్షణ



అర్ధవీడు, మేజర్ న్యూస్: మండలంలోని బొల్లుపల్లి గ్రామంలో ఆముదం పంట వేసిన రైతులకు శిక్షణ కార్యక్రమం బుధవారం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి జి శివగంగ ప్రసాద్ మాట్లాడుతూ రైతులు ఆముదం పంట విత్తినప్పుడు నుంచి పంట కోసే సమయం వరకు రైతులు తీసుకోవలసిన జాగ్రత్తల గురించి క్షుణ్ణంగా వివరించారు. ఈ కార్యక్రమంలో విఏఏ శ్రీమంతు, గ్రామ రైతులు పాల్గొన్నారు.

## ఎయిడ్స్ వ్యాధి అంటువ్యాధి కాదు

టంగుటూరు, మేజర్‌న్యూస్: ఎయిడ్స్ వ్యాధి అంటువ్యాధి కాదని మదర్ ల్యాండ్ సొసైటీ స్వచ్ఛంద సంస్థ ప్రాజెక్టు మేనేజర్ రమేష్ బాబు తెలిపారు. స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాల వద్ద బుధవారం ఆంధ్రప్రదేశ్ స్టేట్ ఎయిడ్స్ కంట్రోల్ సొసైటీ, జిల్లా ఎయిడ్స్ ప్రివెన్షన్ కంట్రోల్ యూనిట్ సహకారంతో మదర్ ల్యాండ్ సొసైటీ స్వచ్ఛంద సంస్థ ఎయిడ్స్‌పై అవగాహన ర్యాలీ నిర్వహించింది. ఈ కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ హెచ్ఐవి, ఎయిడ్స్ సుఖ వ్యాధుల గురించి 2027 ఎయిడ్స్ చట్టం గురించి వివరించారు. హెచ్ఐవి నాలుగు విధాలుగా వస్తుందని సురక్షితం కానీ లైంగిక సంబంధాలు, సురక్షితం కానీ సూదులు సిరంజిలు, పరీక్షింపబడని రక్తం, హెచ్ఐవి ఉన్న తల్లి నుంచి బిడ్డకు వస్తుందని తెలిపారు. ఏఆర్‌టి మందులు వాడటం వల్ల తమ జీవిత కాలాన్ని పెంచుకోవచ్చని తెలిపారు. విద్యార్థిని విద్యార్థులు సైకిల్ ర్యాలీ నిర్వహించి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఓఆర్‌డబ్ల్యు నాగ కోమలి, పిఈఐ మస్తానమ్మ, పిడి అరుణ, ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.



సూర్య www.suryaa.com

PRAKASAM ప్రకాశం BAPATLA బాపట్ల

# ఉద్యోగ నియామక పత్రాలను అందజేసిన కలెక్టర్, ఎమ్మెల్యే

ఉలవపాడు, మేజర్‌న్యూస్: గుడ్లూరు పోర్టు ఆధా రిత పరిశ్రమల రాకతో రామాయపట్నం పరిసర ప్రాంతా ల రూపురేఖలు పూర్తిగా మారిపోతాయని,అందులో భా గంగానే భూములిచ్చిన రైతుల కుటుంబాలకు అండగా ఉంటూ, స్థానిక యువత ఉద్యోగాల కల్పనకు ప్రభుత్వం కృషి చేస్తుందని జిల్లా కలెక్టర్ ఒ.ఆనంద్ తెలిపారు. గుడ్లూరు మండలం చేవూరు గ్రామంలో ఇండోసోల్ సోలార్ పరిశ్రమలో స్థానిక యువతకు ఉద్యోగ నియామక పత్రాల పంపిణీ కార్యక్రమం బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కందుకూరు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు, జిల్లా కలెక్టర్ ఆనంద్,సబ్ కలెక్టర్ హిమ వంశి ముఖ్యఅతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రామాయపట్నం పోర్టు ఆధారిత పరిశ్రమలకు భూములిచ్చిన రైతు కుటుంబాల్లోని యువతీ యువకులకు పరిశ్రమల్లో ఉద్యోగాలు కల్పించి వారికి తోడుగా ఉన్నామని చెప్పడమే ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశంగా చెప్పారు. గ్రామాల్లోని నిరుద్యోగ యు వతకు శిక్షణ ఇచ్చి ఉద్యోగావకాశాలు కల్పించేందుకు సిద్ధంగా ఉన్నట్లు చెప్పారు.ఇండోసోల్, బిపిసిఎల్ కంపె నీల ఏర్పాటుతో పెద్దఎత్తున స్థానికులకు ఉద్యోగాలు లభిస్తాయన్నారు.ప్రస్తుతం ఇండోసోల్ కంపెనీలో స్థాని కులకు 68మందికి ఉద్యోగాలు కల్పిస్తున్నారని, ప్రతి నెలా యువతకు శిక్షణ ఇచ్చి ఉద్యోగాలు కల్పించేలా కంపెనీ ప్రతినిధులతో మాట్లాడినట్లు చెప్పారు. కేవలం భూములు తీసుకున్న కుటుంబాల వారే కాకుండా ఇత రులకు కూడా వారి అర్హత మేరకు శిక్షణ ఇచ్చి ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించనున్నట్లు చెప్పారు.





కందుకూరు శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు మాట్లాడు తూ 2047 స్వర్ణాంధ్ర సాధనే లక్ష్యంగా ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు నిర్దిష్టమైన ప్రణాళికతో ముందు కు సాగుతున్నారన్నారు. సీఎం అపార అనుభవం,దూర దృష్టితో రాష్ట్రంలో భారీగా పెట్టుబడులతో పరిశ్రమలు ఏర్పాటుకు పెద్దపీట వేస్తున్నట్లు చెప్పారు. లోకేష్‌బాబు పాదయాత్ర సమ యంలో ఇక్కడి ప్రజలు పనులు లేక దూరప్రాంతాలకు వలసలు వెళ్లిపోతున్న విషయాన్ని,ఈ ప్రాంత ప్రజల కష్టాలు స్వయంగా గమనించి ప్రకాశం జిల్లాను పారిశ్రా మిక హబ్‌గా మారుస్తామని ఆనాడే హా మీ ఇచ్చినట్లు గుర్తుచేశారు. విజన్ ఉన్న నాయకుడు చంద్రబాబు సారథ్యంలో ఈ ప్రాంత రూపురేఖలు సమూ లంగా మారి కాకినాడ,విశాఖపట్టణం పోర్టుల తరహాలో రామాయపట్నం పోర్టు ప్రాంతం అభివృద్ధి చెందనున్నట్లు చెప్పారు. త్వరలోనే కందుకూరును ప్రకాశం జిల్లాలో చేర్చేందుకు సీఎం హామీ ఇచ్చారని ఈ సందర్భంగా ఎమ్మెల్యే చెప్పారు. వేలకోట్లతో చేవూరులో ఇండోసోల్ కంపెనీ పెట్టిన ప్రతినిధులకు ధన్యవాదాలు తెలిపారు.

**అభ్యర్థులు దరఖాస్తులు చేసుకోవాలి....**

స్థానిక యువతీ యువకులు ఉద్యోగాల కోసం తమ దరఖాస్తులను కంపెనీ కార్యాలయంలో గానీ,కంపెనీ ఈమెయిల్‌కు గానీ పంపాలని కంపెనీ హెచ్‌ఆర్ ప్రతిని ధులు సూచించారు. అభ్యర్థుల అర్హతల మేరకు కార్పొ రేషన్ ఆధ్వర్యంలో శిక్షణ ఇచ్చి ఉద్యోగాలు కల్పిస్తామని వారు చెప్పారు. సెప్టెంబర్ 1వ తేదీ నుంచి శిక్షణ కార్యక్ర మాలు ప్రారంభించనున్నట్లు తెలిపారు.ప్రతిరోజు కూడా 4:00 గంటలు వృత్తి నైపుణ్యంపై శిక్షణ ఇస్తామని ఇండో సోల్ కంపెనీ స్కిల్ డెవలప్మెంట్ అధికారి భారతి తెలి పారు. కంపెనీ కార్పొరేట్ ప్రొఫైల్‌ను కలెక్టర్, ఎమ్మెల్యే ఆవిష్కరించారు. అనంతరం అతిథుల చేతుల మీదుగా చేవూరు, రావూరు, కరేడు, ఏలూరుపాడు గ్రామాల యువ తకు ఉద్యోగ నియామాక పత్రాలను అందించారు. ఈ కార్యక్రమంలో ఇండోసోల్ చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్ కె.బాలచందర్ కృష్ణన్, బైరెడ్డి రంగారెడ్డి, జిల్లా స్కిల్ డెవలప్‌మెంటు అధికారి అబ్దుల్ ఖయ్యూం, కంపెనీ వివిధ భాగాల ప్రతినిధులు, మండల స్థాయి అధికారులు, స్థానిక గ్రామాల యువతీ యువకులు, రైతులు పాల్గొన్నారు.



## రవితేజ కుటుంబాన్ని పరామర్శించిన ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల

కొండేపి, మేజర్‌న్యూస్: నియోజకవర్గ కేంద్రమైనటు వంటి కొండేపి పంచాయతీ పరిధిలోని కట్ట వారి పాలెం గ్రామంలో ఇటీవల విద్యుత్ షాకుకి గురై మరణించినటు వంటి ఆరికట్ల రవితేజ కుటుంబాన్ని బుధవారం ఒంగోలు శాసనసభ్యులు దామచర్ల జనార్ధన్ పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన రవితేజ కుటుంబ పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు. రవితేజ కుటుంబానికి దామచర్ల కుటంబం అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. ప్రభుత్వ పరంగా వారికి అందవలసిన సహాయ సహకారాలను అందేవిధంగా చూస్తామన్నారు. అనంతరం రవితేజ ఇద్దరు కుమార్తెలు అయినటువంటి జోషికాశ్రీ తన్విశ్రీ లకు లక్ష రూపాయల బాండ్‌లను తల్లి ఊహకి అందజేశారు. పిల్లల కు పద్దెనిమిది సంవత్సరాలు వచ్చేసరికి ఒక్కొక్కరికి ఆరు లక్షల రూపాయలు చోప్పున పన్నెండు లక్షలు వస్తాయ న్నారు. కార్యక్రమంలో కొండపి సొసైటీ చైర్మన్ రావెళ్ల రఘునాథ బాబు, చెరువు అధ్యక్షులు మానికొండ వెంక టేశ్వర్లు, కూనంనేని రమేష్, గ్రామ నాయకులు రావెళ్ళ పెంచయ్య, చింతల సోమయ్య, వంకాయలపాటి తిరుపత య్య, ముప్పరాజు గోపాలు తదితరులు పాల్గొన్నారు.



## డయాలసిస్ కేంద్రం త్వరితగతిన పూర్తి చేయాలి: ఎమ్మెల్యే ఉగ్ర

కనిగిరి, మేజర్‌న్యూస్: డయాలసిస్ కేంద్రంను త్వరితగతిన పూర్తి చేయాలని ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్రనరసింహారెడ్డి అన్నారు. బుధవారం స్తానిక ప్రభు త్వాసుపత్రిలో నిర్మాణం జరుగుతున్న నూతన డయాలసిస్ కేంద్రంను ఇన్ఫ్రాస్ట్రక్చరల్ టీమ్ మేనేజర్ దిలీప్‌తో కలసి పరిశీలించారు. ఇన్ఫ్రాస్ట్రక్చరల్ టీమ్ మేనేజర్‌తో కలసి పరిశీలించిన అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రస్తుతం ఉన్న డయాలసిస్ కేంద్రం సరిపోని కారణంగా అదనంగా డయాలసిస్ కేంద్రంను నిర్మిస్తున్నట్లు తెలిపారు. డయా లసిస్ చేయించుకునేందుకు గాను మరొక అధునాతన సెంటర్‌ను ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు. .డయాలసిస్ సెంటర్లో సదుపాయాలు రోగులకు అన్ని విధాలుగా అనుకూలంగా ఉండేలా నిర్మాణం చేపట్టాలి అన్నారు.

# బంగారం ఇప్పిసానని రూ.4 లక్షలు లూటీ

- వ్యక్తిపై కత్తితో దాడి చేసి నగదుతో పరారీ
- చీరాల ఏరియా వైద్యశాలలో చికిత్స పొందుతున్న బాధితుడు
- కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్న పోలీసులు



చీరాల, మేజర్‌న్యూస్: బంగారం తక్కువ ధరకే వస్తుందని నమ్మబలికి విజయవాడకు చెందిన వ్యక్తిని చీరాలకు పిలిపించి అతనిపై కత్తితో దాడి చేసి నగదుతో దుండగులు పరారైన సంఘటన లక్ష్మీపురంలో బుధవారం జరిగింది. ఈ ఘటన ఆ ప్రాంత వాసులను భయభ్రాంతులకు గురిచేసింది. తక్కువ ధరకు బంగారం ఇప్పిస్తానని నమ్మబలికి, విజయవాడకు చెందిన వ్యక్తిపై కత్తితో దాడి చేసి, రూ.4 లక్షల నగదుతో దుండగులు పరారయ్యారు. వివరాల్లోకి వెళ్తే విజయవాడ చిట్టినగర్ ప్రాంతానికి చెందిన షేక్ రెహమాన్ అబ్దుల్ అజీమ్ అనే వ్యక్తిని,వేటపాలెం మండలం లక్ష్మీపురం గ్రామానికి చెందిన మల్లి రాజేష్ అనే వ్యక్తి తక్కువ ధరకు బంగారం ఇప్పిస్తానని ఆశపెట్టాడు.అయితే నగదును ఫోన్‌పే ద్వారా కాకుండా చేతికే ఇవ్వాలని ఒప్పందం కుదుర్చుకున్నాడు. అందుకు సరే అని అతని పై నమ్మకంతో షేఖ్ రెహమాన్ అబ్దుల్ అజీమ్ రూ.4 లక్షల నగదుతో లక్ష్మీపురానికి చేరుకున్నాడు.కాగా రాజేష్ మరో ఇద్దరితో కలిసి స్థలం చూపించకుండా లక్ష్మీపురం లోనే తన ఇంటిలోనే కూర్చోబెట్టి కాలయాపన చేస్తూ అనుమానం కలిగించాడు. పరిస్థితి అర్ధం చేసుకున్న బాధితుడు నగదుతో వెళ్లిపోవడానికి యత్నించగా, రాజేష్ ముఠా అతనిపై కత్తితో దాడి చేసి డబ్బులు, సెల్ ఫోన్లు లూటీ చేసి అక్కడి నుండి పరారయ్యారు. గాయపడిన అబ్దుల్ అజీమ్ అరుపులు విన్న స్థానికులు అతన్ని తక్షణమే సమీపంలోని ఏరియా వైద్యాశాలకు తరలించారు. సమా చారం అందుకున్న వేటపాలెం పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. దుండ గుడు రాజేష్‌పై ఇప్పటికే పలు పోలీస్‌స్టేషన్లలో కేసులు నమోదై ఉన్నట్లు తెలుస్తోంది. ఇదిలా ఉండగా పట్టపగలే నమ్మకంగా పిలిపించి కత్తితో దాడి చేసే డబ్బులతో దుండగులు పారిపోవటం వంటి ఘటనతో లక్ష్మీపు రం లోని స్థానికులు భయాందోళన చెందుతున్నారు.

## తెలుగువారిని అవమానిస్తున్న కాంగ్రెస్

**- బిజేపీ నేత ఏలూరి**



మార్కాపురం, మేజర్‌న్యూస్: తెలుగువారిని ఉపరాష్ట్రపతి అభ్యర్థిగా నిలబెట్టామని కాంగ్రెస్ పార్టీ చెప్పడం పూర్తిగా రాజకీయ నాటకం తప్ప మరేదీ కాదని బీజేపీ రాష్ట్ర నాయకుడు డాక్టర్ ఏలూరి రామచంద్రారెడ్డి విమర్శించారు. ఈ మేరకు ఆయన బుధవారం ప్రెస్ నోట్ విడుదల చేశారు . ఈ సందర్భంగా ఆయన ఇండి యా కూటమి, ముఖ్యంగా కాంగ్రెస్ వైఖరిపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. బలం లేనిచోట, ఎలాగో ఓడిపోయే పోటీకి ఒక న్యాయమూర్తి సుదర్శన్ రెడ్డిని ముందుకు తెచ్చి పోటీలోకి నిలిపి అవమానించడమే అన్నారు. జీవితాంతం నిష్పక్షపాతంగా సేవ చేసిన వ్యక్తిని కేవలం స్వార్ధ రాజకీయాల కోసం బలి పీఠంపై కూర్చోబెట్టడం కాంగ్రెస్ పార్టీ తెలుగు వారికి చేసిన తీరని అన్యాయం అని అన్నారు. అంతేకాకుండా తెలుగు, తమిళ ప్రజల మధ్య వైషమ్యాలు రెచ్చగొట్టేలా కాంగ్రెస్ వ్యవహరిస్తుందని ఆరోపించారు. గెలిచే అవకాశం ఉన్నప్పుడు మాత్రం పదవులు తమ కుటుంబ సభ్యులకు కేటాయించుకోవడం కాంగ్రెస్ నాయకుల సహజ స్వభావమని ఆయన ఎద్దేవా చేశారు.

# దొరువును సుందరీకరణంగా తీర్చిదిద్దాలి

కనిగిరి, మేజర్‌న్యూస్: పట్టణంలోని దొరువు, కొండపై శివాలయం ప్రాంతాన్ని ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి బుధవారం సందర్శించారు. ఈ సందర్భంగా దొరువు అభివృద్ధి, కొండపై శివాలయానికి వెళ్ళే దారి విస్తరణ, సౌకర్యాల అభివృద్ధి తదితర అంశాలపై అధికా రులు, నాయకులతో చర్చించారు. ప్రజలకు మరింత సౌల భ్యం కలిగేలా ఆధునీకరణ పనులకు సమగ్ర ప్రణాళిక సిద్ధం చేయాలని ఎమ్మెల్యే ఆదేశించారు. దొరువు ప్రాంతం ప్రజలకు విశ్రాంతి కేంద్రంగా, ఆధ్యాత్మికంగా మరింత అందంగా తీర్చిదిద్దేందుకు ప్రత్యేక చర్యలు చేపట్టాలన్నారు. అనంతరం బసవయ్య సెంటర్‌లో నిర్మాణంలో ఉన్న శివాలయం కాంప్లెక్స్ పనులను పరిశీలించారు. ఆలయ నిర్మాణ పనులు వేగవంతం చేయాలని, ప్రజలందరికీ అవ సరమైన వసతులు కల్పించాలని అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో మున్సిపల్ కమీషనర్ పిల్లి కృష్ణమోహన్ రెడ్డి, యారవ శ్రీనివాసులు, పట్టణ యువత అధ్యక్షులు షేక్ ఫిరోజ్, కొలిపర్తి మారుతీ కుమార్, రవి సురేష్, గౌస్, శ్రీను, దశరద, తిరుపాలు, బాలు పాల్గొన్నారు.





# వైస్ ఎంపిపిని అభినందించిన కృష్ణానంద పూరి మహారాజ్



త్రిపురాంతకం, మేజర్‌న్యూస్: శ్రీశ్రీశ్రీ 1008 మహామండలేశ్వర స్వామి కృష్ణానంద్ పూరి మహారాజ్ ద్వారక కు చెందిన స్వామీజీ శ్రీ త్రిపురాంతకేశ్వర స్వామి దేవస్థాన పారువేట మండపం వద్ద గల అభయాంజనేయ స్వామి ఆలయాన్ని దర్శించారు. ఆలయాల నిర్మాణ కర్త సనాతన ధర్మ వారసత్వాన్ని ఇమలింప జేసుకొని ఎల్లపుడ్డు పకృతి పంచ భూతాలను ప్రేమిస్తూ ద్యాన మార్గములో నడిచే త్రిపురాంతకం మండల పరిషత్ ఉపాధ్యక్షుడు పాటిబండ్ల కృష్ణ ఆయనను సాదరంగా స్వాగతం పలికి హనుమాన్ దర్శనం చేయించారు.ఈ క్రమంలో కృష్ణానంద్ పూరి మహారాజ్ స్వామీజీ మాట్లాడుతూ లోక కళ్యాణం కోసం దేశమంతటా పర్యటన చేస్తూ శాంతి కళ్యాణం యజ్ఞయాగాదులలో పాల్గొంటామని పేర్కొన్నారు. అనంతరం స్వామి శిష్యులు కొందరు కృష్ణ ఎవరిని ఒక్క రూపాయి అడగకుండా మేడపిలో వినాయక స్వామి ఆలయం,ప్రసిద్ది ఆలయాల దగ్గర ఆంజనేయ స్వామి నిర్మాణం చేస్తున్నారని హిందీ నుండి తెలుగులో అనువదించగా మహానంద భరితుడైన మహామండలేశ్వర స్వామి కృష్ణానంద్ పూరి మహారాజ్ మండల వైఎస్ ప్రెసిడెంట్ కృష్ణ ను అభినందించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర దేవాదాయ శాఖా హెచ్డిపిటి జిల్లా సభ్యులు యామర్తి ధనుంజయరావు,బిజెపి మాజీ మండల పార్టీ అధ్యక్షుడు వీరంజి యాదవ్, దోర్నాల బిజెపి రాష్ట్ర నాయకులు అశోక్ రెడ్డి స్వామి వారి శిష్య బృందం తదితరులు పాల్గొని జయప్రదం చేశారు.

# విద్యుత్తు శాఖ సేవలు విస్తృతం కావాలి: కలెక్టర్

ఒంగోలు, మేజర్‌న్యూస్ : కోతలు లేకుండా నాణ్యమైన విద్యుత్ సరఫరాకు రాష్ట్ర ప్రభుత్వం అధిక ప్రాధాన్యం ఇస్తున్నందున సిబ్బంది ప్రవర్తన వల్ల ప్రభుత్వానికి చెడ్డపేరు రాకుండా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా స్పష్టం చేశారు. విద్యుత్‌శాఖ అధికారులతో బుధవారం తన క్యాంపు కార్యాలయంలో ఆమె ప్రత్యేక సమావేశం నిర్వహించారు. వ్యవసాయ, పరిశ్రమలకు విద్యుత్ డిమాండు – సరఫరా, పీఎం సూర్యఘర్, ఆర్.డి.ఎస్.ఎస్ పనులు, స్మార్ట్ మీటర్లు, నూతన సబ్ స్టేషన్ల నిర్మాణ పనుల్లో పురోగతి, సిబ్బంది – ఖాళీలు, గ్రీవెన్స్ అర్జీల పరిష్కారం, ఐ.వి.ఆర్.ఎస్. సర్వేలో ప్రజల నుంచి వచ్చిన ఫీడ్ బ్యాక్, తదితర అంశాలపై ఆమె సమీక్షించారు. ఆయా అంశాలపై ఏపీ సిపిడిసిఎల్ ఎస్.ఈ కట్టా వెంకటేశ్వర్లు ఈ సందర్భంగా



కలెక్టరుకు వివరించారు. ఖాళీగా ఉన్న ఏ.ఈ.ఈ పోస్టులను భర్తీ చేయటానికి ప్రభుత్వం అనుమతి ఇచ్చిందన్నారు. ప్రస్తుతం అందుబాటులో ఉన్న సిబ్బందితో నిర్వహణ విధులు చేస్తున్నామన్నారు. దీనిపై కలెక్టర్ స్పందిస్తూ పనిచేసే ప్రాంతంలోనే సిబ్బంది ఉండేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. దీని ద్వారా సేవలలో నాణ్యత పెరుగుతుందని, ప్రజలలోనూ సానుకూల దృక్పథం ఏర్పడుతుందని చెప్పారు. ప్రధానంగా ఐ.వి.ఆర్.ఎస్ సర్వేలో విద్యుత్తు శాఖ సేవలపై ప్రజల్లో సంతృప్తి స్థాయి పెరిగేలా చూడాలన్నారు. దోర్నాల, మార్కాపురం, ముండ్లమూరు, చీమకుర్తి, పెద్దారవీడు, ఎర్రగొండపాలెం, సంతనూతలపాడు, పామూరు, మద్దిపాడు మండలాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని ఆదేశించారు. ఆర్.డి.ఎస్.ఎస్ కార్యక్రమంలో భాగంగా గ్రామాలకు కొత్తగా వేస్తున్న 3–ఫేస్ విద్యుత్ లైన్ల పనులు కూడా వేగవంతం చేయాలని కలెక్టర్ చెప్పారు. ఈ సమావేశంలో విద్యుత్ శాఖ ఈ.ఈలు, డి. ఈ.ఈలు, నెడ్ క్యాప్ అధికారులు పాల్గొన్నారు.

## నూతన రథం నిర్మాణ శంకుస్థాపనలో ఎమ్మెల్యే ఇంటూరి



ఉలవపాడు, మేజర్‌న్యూస్: ఉలవపాడులో వేంచేసియున్న శ్రీ వేణుగోపాల స్వామి ఆలయంలో నూతన రథం తయారీ పూజా కార్యక్రమంలో కందుకూరు నియోజకవర్గం శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు బుధవారం పాల్గొన్నారు. స్వామి వారి నూతన రథం తయారీ పూజా కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థప్రసాదాలు స్వీకరించి ప్రజలందరూ ఆయురారోగ్యాలతో సుఖశాం తులతో ఉండాలని కోరారు.ముందుగా ఈ కార్యక్రమా నికి విచ్చేసిన ఎమ్మెల్యేకి వేద పండితులు, ఆలయ అధికారులు, పార్టీ నాయకులు,కార్యకర్తలు స్వాగతం పలికి శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కార్యనిర్వహణాధికారి వీరయ్య, మండల పార్టీ అధ్యక్షుడు రాచగర్ల సుబ్బారావు, గ్రామ పార్టీ అధ్యక్షుడు చిరుతోటి గిరి, పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

# ఒంగోలు డెయిరీ పునరుద్ధరణకు కృషి చేస్తాం

జిల్లా పాడి రైతుల సమావేశంలో జిల్లా సంయుక్త కలెక్టర్

ఒంగోలు, మేజర్‌న్యూస్ : ఒంగోలు డెయిరీ పునరుద్ధరణకు చర్యలు తీసుకుంటామని జిల్లా సంయుక్త కలెక్టర్ రోణంకి గోపాలకృష్ణ అన్నారు. ప్రకాశం భవనంలోని జేసి ఛాంబర్‌లో బుధవారం ఒంగోలు డెయిరీ పునరుద్ధరణపై జిల్లా పాడి రైతులతో ప్రాథమిక సమావేశం జరిగింది. పాడి రైతులు, గతంలో పాల ఉత్పత్తిదారుల సహకార సంఘాల అధ్యక్షులుగా పనిచేసిన వారు పాల్గొన్నారు. రైతులు అభిప్రాయాలు వ్యక్తం చేస్తూ డెయిరీ పునరుద్ధరణ అవసరాన్ని వివరించారు. ప్రధానమైన అంశాలపై చర్చించారు. ఒంగోలు డైరీకి 78.1 ఎకరాల భూమి ఉంది. ప్రస్తుత బకాయిలు రూ. 43 కోట్లు. డెయిరీ జనవరి 31, 2021 నుంచి మూతపడి ఉండటంతో పరికరాలు, మిషనరీ చెడిపోయాయి. కనిగిరి (3.8 ఎకరాలు), కంభం (5.34 ఎకరాలు), ఎర్రగొండపాలెం (4.7 ఎకరాలు), కొండమంజులూరు (12.07 ఎకరాలు), దర్శి (4 ఎకరాలు) ప్రాంతాల్లోని పాల శీతలీకరణ కేంద్రాల భూములను అన్యక్రాంతం కాకుండా కాపాడాలని విజ్ఞప్తి చేశారు. రైతులు నేషనల్ డైరీ డెవలప్మెంట్ బోర్డు ఆధ్వర్యంలో గతంలో (2007–2012) డైరీ విజయవంతంగా నడిచినప్పుడు బకాయిలు మాఫీ చేసి



లాభాల్లో నడిపిన విషయాన్ని గుర్తు చేశారు. అదే విధంగా మదర్ డైరీ మోడల్ అమలు చేస్తేనే మంచి ధరలు రైతులకు లభిస్తాయని కోరారు. మంత్రి నారా లోకేష్ పాదయాత్రలో పాల కేంద్రం వద్ద ఆగి అధికారంలోకి వచ్చిన తర్వాత ఒంగోలు డెయిరీను ప్రారంభిస్తామని హామీ ఇచ్చారని గుర్తు చేశారు. అదేవిధంగా డెయిరీ ఆస్తుల రక్షణకు ఫెన్సింగ్ లేదా ప్రహరీ గోడ నిర్మించాలని కోరారు. ఈ సందర్భంగా జేసి మాట్లాడుతూ అన్ని రకాల ప్రయత్నాలు చేసి డెయిరీ పునరుద్ధరణకు కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ సమావేశంలో పశుసంవర్ధక శాఖ జాయింట్ డైరెక్టర్ డాక్టర్ బి.రమి, ఏపీ డెయిరీ మేనేజర్, ఒంగోలు డైరీ సీఈఓ రాజమోహన్, మద్దినేని హరిబాబు (గొర్లమెట్ట), అబ్బూరి శ్రీనివాసరావు (మంగమూరు), బాచిన నాగేశ్వరరావు (ఈడుముడి), కాట్రగడ్డ వెంకట కృష్ణయ్య (తెల్లబాడు), నాగినేని అవినీంద్ర ప్రసాద్ (జేనుగొండ), చుండూరు నాగేశ్వరరావు (నాగులుప్పలపాడు), చెరుకూరి బోసు (సంతనూతలపాడు), అడాకా స్వాములు (దొడ్డవరం), మొవ్వ మధు (నిప్పట్లపాడు) ఇతర పాడి రైతులు పాల్గొన్నారు.

## జిల్లా కలెక్టర్, జేసిని కలిసిన కందుకూరు సబ్ కలెక్టర్ హిమవంశీ





ఒంగోలు, మేజర్‌న్యూస్: జిల్లా కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా, జాయింట్ కలెక్టర్ ఆర్.గోపాలకృష్ణను కందుకూరు సబ్‌కలెక్టర్ డా. హిమవంశీ మర్యాదపూర్వకంగా కలిశారు. బుధవారం ప్రకాశం భవనంలోని వారి కార్యాలయాల్లో కలిసి పుష్ప గుచ్ఛం అందజేశారు.

## తొమ్మిది మంది హెడ్‌కానిస్టేబుళ్లకు ఏఎస్ఐలుగా పదోన్నతి

**– అభినందనలు తెలిపిన జిల్లా ఎస్పీ ఏఆర్ దామోదర్**



ఒంగోలు, మేజర్‌న్యూస్: పదోన్నతితో ప్రజలకు మెరుగైన సేవలు అందించడంతో పాటు, శాంతి భద్రతల పరిరక్షణలో కీలక పాత్ర పోషించాలని జిల్లా ఎస్పీ ఏఆర్ దామోదర్ అన్నారు. జిల్లాలోని వివిధ పోలీస్ స్టేషన్లలో ఖాళీల ఆధారంగా 9 మంది హెడ్ కానిస్టేబుల్‌లకు అసిస్టెంట్ సబ్–ఇన్స్పెక్టర్‌గా హోదాకు పదోన్నతి కల్పిస్తూ బుధవారం ఎస్పీ కార్యాలయంలో ఎస్పీ చేతుల మీదగా పదోన్నతి ఉత్తర్వులను అందజేశారు. ఈ సందర్భంగా పదోన్నతులు పొందిన వారిని ఎస్పీ అభినందించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ పోలీస్ శాఖలో విధులు నిర్వర్తిస్తూ పదోన్నతి పొందడం ఒక గౌరవకరం అయిన విషయమని, పదోన్నతి పొందిన మీరు మరింత నిబద్ధతతో, అంకిత భావంతో విధులు నిర్వర్తించాలని, పోలీస్‌స్టేషన్లను ఆశ్రయించే బాధితులకు అండగా నిలబడి, త్వరితగతిన న్యాయం అందించేందుకు నిరంతరం కృషి చేయాలన్నారు. పోలీస్‌శాఖ ప్రతిష్ఠను మరింతగా పెంచేలా విధులు నిర్వర్తించాలని, విధి నిర్వహణలో శాఖాపరమైన సహకారం అందించడానికి ఎల్లవేళలా సిద్ధంగా ఉన్నామని తెలిపారు. పదోన్నతి పొందిన పోలీస్ సిబ్బంది జిల్లా ఎస్పీకి ప్రత్యేక హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు. పదొన్నతి పొందిన వారిలో ఐ.సుభాన్ సాహిబ్ బాపట్ల జిల్లా, కె.మురళీధర్ నెల్లూరు జిల్లా, ఎస్ఆర్ ఖాసీం షరీఫ్ తాళ్ళూరు పిఎస్, ఎస్‌కె జిల్లా సాహెబ్ బాపట్ల జిల్లా, ఐ.వి శ్రీనివాసరావు మార్కాపురం రూరల్, ఎస్‌కె బాజీబాబు త్రిపురాంతకం పిఎస్, ఎస్‌కె ప్రవీణ్‌షా ఒంగోలు, సిహెచ్ హెప్సిరాణి డిసిఆర్‌బి ఒంగోలు, వి. కోటేశ్వరరావు బాపట్ల జిల్లావారు ఉన్నారు. ఈ కార్యక్రమంలో ఏవో రామ్మోహనరావు, డిపిఓ సిబ్బంది పాల్గొన్నారు.

# రాజీవ్‌గాంధీ విగ్రహానికి భూమిపూజ

అడ్డుకునేందుకు ప్రయత్నించిన క్లోపేట వాసులు

ఒంగోలు, మేజర్‌న్యూస్: గొప్పనాయకుడు రాజీవ్‌గాంధీ ఆయన జయంతి సందర్భంగా ఒంగోలు పట్టణంలోని రైల్వేస్టేషన్ రోడ్‌లో నూతనంగా నిర్మాణం చేయనున్న విగ్రహానికి భూమి పూజ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ప్రకాశం జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు షేక్ సైదా మాట్లాడుతూ ప్రజాస్వామ్య ప్రక్రియలో యువకులు పాల్గొనే విధంగా 18 సంవత్సరాలకే ఓటు హక్కు ఇచ్చిన ముందుచూపు కలిగిన నాయకుడు రాజీవ్‌గాంధీ అని కొనియాడారు. రాష్ట్ర ఉపాధ్యక్షులు శ్రీపతిప్రకాశం మాట్లాడుతూ మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ విగ్రహ ఏర్పాటుకు అందరూ కలిసి రావాలని అన్నారు. బడుగుబలహీన వర్గాల ఉన్నతికి రాజీవ్‌గాంధీ ఎంతో కృషిచేశారని అన్నారు. ఈ కార్యక్రమంలో దర్శి నియోజకవర్గ కోఆర్డినేటర్ కైపు వెంకట కృష్ణారెడ్డి, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షురాలు తుర్కపల్లి నాగలక్ష్మి, యూత్‌కాంగ్రెస్‌రాష్ట్ర కార్యదర్శి, యర్రగొండపాలెం నియోజకవర్గ కోఆర్డినేటర్ పాలపర్తి విజేష్‌రాజ్, కొండపి నియోజకవర్గ కోఆర్డినేటర్ శ్రీపతి సతీష్, జిల్లా పార్టీ ఎస్సీ సెల్ అధ్యక్షులు మన్నం ప్రసన్నరాజు, జిల్లా పార్టీ కెకెసీ





అధ్యక్షులు ఉంగరాల శ్రీను, రాష్ట్ర ఎస్సీసెల్ కన్వీనర్ ఉద్దండి మల్లికార్జున తదితరులు పాల్గొన్నారు.

**అడ్డుకునేందుకు ప్రయత్నించిన క్లోపేట వాసులు..**

ఒంగోలు మున్సిపల్ కార్పొరేషన్ ఏర్పాటు చేసిన ఈ భూమిపూజ కార్యక్రమాన్ని అడ్డుకునేందుకు క్లోపేట వాస్తవ్యుల ముసుగులో టీడీపీ నాయకుడు రాజ్ విమల్ ఆధ్వర్యంలో విఫలయత్నం చేశారు. స్థానిక శాసనసభ్యులు దామచర్ల జనార్ధన్ అనుమతితో, మున్సిపల్ కార్పొరేషన్ అధికారులు టెండర్ పిలిచి అధికారకంగా ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమాన్ని టీడీపీ నాయకుడు రాజ్ విమల్ అడ్డుకొని పార్టీ పరువు ఎమ్మెల్యే పరువు తీశారని, గతంలో రాజ్ విమల్ తండ్రి జీవి శేషు మంత్రిగా, శాసనసభ్యులుగా, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడిగా పనిచేసి, కాంగ్రెస్‌పార్టీ ద్వారా గౌర వాన్ని, ఉన్నతిని పొంది, నేడు అదే పార్టీలో కీలక నేత అయిన స్వర్గీయ రాజీవ్‌గాంధీ విగ్రహ భూమిపూజను అడ్డుకునేందుకు ప్రయత్నించడం ఒంగోలు పట్టణ వాసులకు, రాజీవ్‌గాంధీ అభిమానులకు, క్లోపేట వాసులకు ఆశ్చర్యానికి గురిచేసింది. టీడీపీ నేతల ఇటువంటి చర్యల ద్వారా ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్‌కి చెడ్డపేరు అని పలువురు పేర్కొన్నారు.

## జిల్లా వ్యాప్తంగా బార్లు ఏర్పాటుకు దరఖాస్తుల ఆహ్వానం

పొదిలి, మేజర్‌న్యూస్: ప్రకాశంజిల్లా వ్యాప్తంగా ఓపెన్ కేటగిరిలో 26 బార్లు,గీత కార్మికులకు 3చొప్పున ఏర్పాటు చేసుకునేందుకు 26 తేదీ వరకు దరఖాస్తు చేసుకోవచ్చని అసిస్టెంట్ ఎక్సైజ్ సూపర్నిడెంట్ వెంకట్ తెలిపారు. ఒక్క దరఖాస్తు ధర 5లక్షలు, ప్రాసెసింగ్ ఫిజ్ మరో 10వేలు ఉంటుందని చెప్పారు. పొదిలి ఎఇఎస్ ను ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా ప్రభుత్వం విడుదల చేసిన బార్ల నోటిఫికేషన్ పై వివరాలు వెల్లడించారు.జిల్లాలో ఒంగొలు పరిధిలో 16,మార్కాపురం 5,గిద్దలూరు 1, చీమకుర్తి 1,దర్శి1,పొదిలి 1 గా కేటాయించినట్లు ఆయన పేర్కొన్నారు. 50వేల పైగా జనాభా ఉన్న ప్రాంతంలో సంవత్సరానికి బార్ ఫిజు రూ.35 లక్షలు, 50 వేలనుంచి 5 లక్షల జనాభా ఉన్నప్రాంతానికి రూ.55లక్షలు, 5లక్షల పైన జనభా గలిగిన ప్రాంతాలకు రూ 75 లక్షలుగా నిర్ణయించినట్లు ఆయన తెలిపారు. 6 విడతలలో నిధులు చెల్లించడానికి ప్రభుత్వం వెసులుబాటు ఇచ్చిందన్నారు. బిఆశక్తి గల వారు ఆన్లైన్,ఆఫ్ లైన్లో దరఖాస్తు చేసుకొవచ్చున్నారు. 28న జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో లక్కిడ్రా ద్వారా తెరవబడునని ఆయన తెలిపారు.

సూర్య
www.suryaa.com
PRAKASAM ప్రకాశం BAPATLA బాపట్ల

## జీజీహెచ్‌కి డిజేఆర్ ట్రస్ట్ స్ట్రెచర్లు బహుకరణ




ఒంగోలు, మేజర్‌న్యూస్ : డిజేఆర్ ట్రస్ట్ సేవలు అభినందనీయని జీజీహెచ్ సూపరిండెంట్ డా. మాణిక్యరావు అన్నారు. బుధవారం ట్రస్ట్ నుంచి మారుతీ రావుకూ రూ.30వేల విలువైన స్ట్రెచర్లు అందించారు. సూపరెంటెండెంట్ డా. మాణిక్యరావు, డిప్యూటీ సూపరెంటెండెంట్ డా. కిరణ్ కుమార్, డిప్యూటీ ఆర్ఎంవో డా. చెంచయ్య అందుకున్నారు. ఈ సందర్భంగా గతంలో పేషంట్లకు అవసరమైన వీల్ చైర్స్, స్ట్రెచర్లు సమకూర్చరని డా. కిరణ్ కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా స్ట్రెచర్లు సమకూర్చడానికి చొరవ చూపిన మారుతీ రావును సూపరెంటెండెంట్ అభినందించారు.

## ఇంటెన్సిఫైడ్ ఐఈసి అవగాహన




దర్శి, మేజర్‌న్యూస్: మండలంలోని రాజంపల్లి గ్రామంలో ఏపీ సాక్స్ జిల్లా ఎయిడ్స్ నివారణ నియంత్రణ, జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు చైల్డ్ ఫండ్ ఇండియా లింక్ వర్కర్ స్కీమ్ ఆద్వర్యంలో హెచ్ఐవి,ఎయిడ్స్ , సుఖ వ్యాధుల పట్ల డ్రగ్ డి- ఆడిక్షన్‌లపై అవగాహన నిర్వహించారు. నోడల్ అధికారి భాస్కర్ మాట్లాడుతూ హెచ్.ఐ.వి వ్యాధి పట్ల యువతకు హెచ్.ఐ.వి పట్ల అవగాహన కలిగి ఉండడం వల్ల హెచ్.ఐ.వికి గురికాకుండా చూసుకోవచ్చని, చికిత్స కన్నా నివారణ మంచిదని తెలిపారు.తదుపరి స్థానిక లింక్ వర్కర్ సుబ్బారావు మాట్లాడుతూ హెచ్.ఐ.వి కేవలం అసురక్షిత లైంగిక సంబంధాలు , హెచ్.ఐ.వి ఉన్న గర్భిణీ నుండి పుట్టబోయే బిడ్డకు, హెచ్ఐవితో కలుషితమైన సూదులు,సిరంజీలు,పరీక్షింపబడని రక్తము ద్వారా మాత్రమే సంక్రమించే అవకాశం ఉందని తెలిపారు. ఇక ప్రభుత్వ ఆసుపత్రులలో హెచ్.ఐ.వి పరీక్షలు ఉచితంగా అందుబాటులో ఉన్నాయని అలాగే పరీక్షలు చేయించుకున్న వారి వివరాలు గోప్యంగా ఉంచబడతాయని తెలిపారు. ఈ కార్యక్రమం జిల్లాలోని అన్ని గ్రామాల్లో అవగహన సదస్సులు ,సేవలు అందించడం జరుగుతుంది. ముఖ్యముగా యువత, మహిళలు, పొదుపు సంఘాలు, కార్మికులు , గ్రామ ప్రజలను భాగస్వాములు చెయ్యాలి అని చేప్పడం జరిగింది, ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ సీతా రామిరెడ్డి, లెక్చరర్స్, విద్యార్థిని- విద్యార్థులు, ఎ.ఎన్.ఎమ్, ఆశా వర్కర్స్, పాల్గొన్నారు.


## చింతలపాలెం గ్రామంలో 'పొలం పిలుస్తోంది'



బేస్తవారిపేట, మేజర్‌న్యూస్: చింతలపాలెం గ్రామంలో పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి మాట్లాడుతూ మొక్కజొన్న పైరును విత్తన ఉత్పత్తి కొరకు సాగు చేసే రైతులు విత్తనోత్పత్తి కంపెనీ ప్రతినిధుల నుండి అగ్రిమెంట్ తీసుకున్న తర్వాతనే సాగు చేయాలని తెలియజేశారు. ఎరువుల దుకాణాల నందు విత్తనములు ఎరువులు పురుగు మందులు మొదలైనవి ఏవి కొనుగోలు చేసిన దుకాణ యజమానుల నుండి అడిగి రసీదులు పొందవలెనని అలా తీసుకున్న మసీదులను, ప్యాకెట్లను భద్రంగా ఉంచుకోవాలని తెలియజేశారు. ప్రధానమంత్రి ఫసల్ భీమా యోజన పథకం కింద మన ప్రకాశం జిల్లాకు వరి కంది ఎండుమిరప మినుము సజ్జ పైర్లు ఎంపిక కావడం జరిగిందని దీనికి ఈ నెల 30వ తేది చివరి తేదీగా పొడిగించడం జరిగిందని పైర్లు వేసిన రైతులందరూ మీసేవ కేంద్రాల నందు క్రాఫ్ ఇన్సూరెన్స్ ప్రీమియం చెల్లించి పీఎం ఎఫ్బి వై పథకంలో నమోదు చేయిం చుకోవాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి షేక్ అబ్దుల్ రఫీక్, నేక్ నంబదు సర్పంచ్, రైతు సేవ కేంద్రాల సిబ్బంది రెడ్డి సుజాత, వ్యవసాయ విస్తరణాధికారి ఎన్.ఆదిగణేష్, గ్రామరైతులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ ఉద్యోగులకు ఐఆర్‌ను వెంటనే ప్రకటించాలి

**గుండ్లకమ్మ ప్రాజెక్టు -1 కార్యాలయంలో 'రండి టీ తాగుతూ మాట్లాడుకుందాం'**



ఒంగోలు, మేజర్‌న్యూస్: ప్రభుత్వ ఉద్యోగులకు ఐఆర్‌ను వెంటనే ప్రకటించాలని ఏపి ప్రభుత్వ ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షులు కిరణ్ కుమార్‌రెడ్డి డిమాండ్ చేశారు. బుధవారం నాడు గుండ్లకమ్మ ప్రాజెక్టు -1 కార్యాలయంలో 'రండి టీ తాగుతూ మాట్లాడుకుందాం' కార్యక్రమాన్ని నిర్వహిం చారు. ఒంగోలు పట్టణ అధ్యక్షులు మోటా శ్రీనివాసరావు ఆధ్వర్యంలో చేపట్టిన ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు చిన్నపరెడ్డి కిరణ్ కుమార్ రెడ్డి, కార్యదర్శి వరకుమార్, కోశాధికారి రంగారెడ్డి, తాలూకా అధ్యక్షులు సురేష్ బాబు, జిల్లా ఉపాధ్యక్షులు వెంకటేశ్వర్రావు, రాంభూపాల్ రెడ్డిలతో పాటు ఇరిగేషన్ శాఖ ఉద్యోగులు యేసురత్నం, అంకబాబు, సునీల్, సుమతి, ప్రసన్న, సరస్వతి, రామాంజనేయులు, విజయ్, పవన్ కళ్యాణ్, తదితరులు పాల్గొన్నారు. ప్రభుత్వ ఉద్యోగులకు వెంటనే ఐఆర్‌ను వెంటనే ప్రకటించాలని డిమాండ్ చేశారు.

## వినాయకుడి విగ్రహాల ఏర్పాటుకు అనుమతులు తప్పనిసరి

**డీజేలకు అనుమతి లేదు: సిఐ సుబ్బారావు**




మార్కాపురం, మేజర్‌న్యూస్: మార్కాపురం సర్కిల్ పరిధిలో వినాయకుడి విగ్రహాలు ఏర్పాటు చేసుకునే ప్రజలు తప్పనిసరిగా అనుమతులు పొందాలని సర్కిల్ ఇన్స్పెక్టర్ పి.సుబ్బారావు తెలిపారు. మైక్ సెట్, ఎలక్ట్రిసిటీ ఉపయోగించుకునేందుకు అనుమతులు తప్పనిసరి అని అంతేకాకుండా విగ్రహం ఏర్పాటు చేసే కమిటీ మెంబర్ల పూర్తి సమాచారం ముందుగానే పోలీసులకు ఇవ్వాల్సి ఉంటుందని ఎన్ని రోజులు విగ్రహం ఏర్పాటు చేస్తారో ముందుగానే తెలియజేయాలన్నారు. స్థానిక పోలీస్ స్టేషన్ లో పూర్తి సమాచారం తెలియజేస్తూ లిఖితపూర్వకంగా అందించాలన్నారు. విగ్రహం ఏర్పాటు చేసే ప్రాంతంలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని ఎందుకంటే ఎవరైనా ఉద్దేశపూర్వకంగా విగ్రహాన్ని ధ్వంసం చేస్తే అది గొడవలకు దారి తీసే అవకాశం ఉందని అన్నారు. అలానే రాత్రి వేళల్లో విగ్రహం ఏర్పాటు చేసిన ప్రాంతంలో తప్పనిసరిగా ఒక్కరు కాపలాగా పడుకోవాలన్నారు. ఏ గ్రామంలో విగ్రహం ఏర్పాటు చేస్తున్నారో అదే గ్రామానికి చెందిన పోలీస్‌కు పూర్తి సమాచారం అందించాలన్నారు. వినాయకుడి విగ్రహం నిమజ్జనం ఎటువంటి డీజే సౌండ్స్ అనుమతి లేదు మద్యం తాగి గొడవలకు కారకులైతే మాత్రం చట్టపరమైనటువంటి చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పట్టణ ఎస్సైలు సైదుబాబు, రామాంజనేయులు, రూరల్ ఎస్సై అంకమరావు లు పాల్గొన్నారు.

## పోగొట్టుకున్న ఫోన్‌ను బాధితుడికి అప్పగించిన ఎస్ఐ నరసింహారావు



కంభం, మేజర్‌న్యూస్: పోగొట్టుకున్న మొబైల్ ఫోన్ ను ఎస్ఐ బి.నరసింహారావు బాధితుడికి అప్పగించారు. వివరాల్లోకి వెళితే.. ప్రకాశం జిల్లా కంభం పట్టణంలో ఏప్రిల్ నెలలో షేక్ అహమ్మద్ బాషా తన మొబైల్ ఫోన్‌ను పోగొట్టు కున్నాడు. ఫోన్ పోయిన వెంటనే మొబైల్ స్విచ్చాఫ్ కావడంతో అహమ్మద్ బాషా వెంటనే పోలీసులను ఆశ్రయించి ఫిర్యాదు చేశాడు. సెంట్రల్ ఎక్విప్మెంట్ ఐడెంటింటీ రిజిస్టర్ (సీఈఐఆర్) వెబ్సైటులో నమోదు చేయగా పోగొట్టుకున్న ఫోన్ ఐఎంఈఐ నెంబర్ ను ట్రాక్ చేసి పోలీసులు ఫోన్ ను బుధవారం రికవరీ చేశారు. అనంతరం ఎస్ఐ నరసింహారావు బాధితుడు అహమ్మద్ బాషాకు ఫోన్‌ను అప్పగించారు. దీంతో అహమ్మద్ బాషా ఎస్ఐ నరసింహారావుకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఎస్ఐ నరసింహారావు మాట్లాడుతూ ఎవరైనా వారి ఫోన్ పోగొట్టుకున్నా, దొంగతనానికి గురైనా అట్టి ఫోన్ వివరాలను సీఈఐఆర్‌లో నమోదు చేయాలని లేదా స్థానిక పోలీస్ స్టేషన్‌లో సంప్రదించాలన్నారు. దీని ద్వారా ఫోన్‌ను పొందే అవకాశం ఉంటుందని, ఈ అవకాశాన్ని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఎవరికైనా మొబైల్ ఫోన్‌లు, అనుమానిత వస్తువులు, ఇతర విలువైన వస్తువులు దొరికితే సమీప పోలీస్‌స్టేషన్‌లో అప్పగించాలన్నారు. అంతే కాని అలాంటి వస్తువులను తమ దగ్గర ఉంచడం వల్ల నేరం అని ఎస్సై నరసింహారావు తెలిపారు.

## 53 మద్యం బాటిళ్లు, 3.5 లీటర్ల నాటుసారా ధ్వంసం



హనుమంతునిపాడు, మేజర్‌న్యూస్: స్థానిక హనుమంతుని పాడు పోలీసు స్టేషన్లలో ఆవరణము నందు అసిస్టెంట్ ఎక్సైజ్ సూపరింటెండెంట్, ఒంగోలు పర్యవేక్షణలో, మధ్యవర్తుల సమక్షంలో ఎస్సై కె.మాధవరావు, సిబ్బంది సి ప్రొహ్, ఎక్సైజ్ డిపార్ట్‌మెంట్, ఒంగోలు ఆదేశాల మేరకు, ఆర్‌సి నంబర్లు: 73/2025/బి1, తేదీ: 14.05.2025, తేదీ: 67/2024/బి1. తేదీ: 09.05.2025 కింద. మునుపటి కేసుల్లో స్వాధీనం చేసుకున్న మొత్తం 53 క్వార్టర్ బాటిళ్ల మద్యం, 3.5 లీటర్ల దేశీయ సారా ధ్వంసంచేశారు ఈ కార్యక్రమంలో సిబ్బంది పాల్గొన్నారు.

## యేలూరు, సల్లూరు గ్రామాల్లో పొలం పిలుస్తుంది



పొదిలి, మేజర్‌న్యూస్:మండలంలోని ఏలూరు, సల్లూరు గ్రామాల్లో బుధవారం పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ శాఖ అధికారి దేవి రెడ్డి శ్రీనివాస్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. ప్రస్తుతం ఖరీఫ్ సీజన్‌లో వేసినటువంటి పంటలకు తప్పనిసరిగా రైతులు అందరూ క్రాప్ ఇన్సూరెన్సు నమోదు చేయించు కోవాలని కోరారు. క్రాప్ ఇన్సూరెన్స్ కి సంబంధించిన గడువును జూలై 31 నుండి ఆగష్టు 31 వ తేదీ వరకు పొడిగించడం జరిగిందన్నారు. ఈ అవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అనంతరం కంది పంట లో కలుపు విషయం లో తీసుకోవలిసిన సమగ్ర పంట యాజమాన్య పద్ధతులను గురించి రైతులకు ఆయన వివరించారు. కార్యక్రమంలో గ్రామ వ్యవసాయ సహాయకులు ఆయా గ్రామ రైతులు పాల్గొన్నారు.

## నేడు విద్యుత్ సరఫరా నిలిపివేత



కొమరోలు, మేజర్‌న్యూస్: ఈ నెల 21వ తేది గురువారం ఉదయం 9 గంటల నుండి సాయంత్రం 6గంటల వరకు సురావారిపల్లి గ్రామంలో విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్లు స్థానిక ఏఈ శ్రీనివాసులు ఒక ప్రకటనలో తెలియజేశారు. సురావారిపల్లె గ్రామ పరిధిలో ఆర్టీఎస్ఎస్ పనులు ఉన్నందున కొత్త స్తంభాలు ఏర్పాటు, లైన్లు ఏర్పాటు ఉన్నందున, విద్యుత్‌ను నిలిపియడం జరుగుతుందని వినియోగదారులు గమనించి తగు జాగ్రత్తలు తీసుకొని సహకరించాలని తెలియజేశారు.

# మత్తు పదార్థాలు సరఫరా చేస్తే కఠిన చర్యలు: జెసి గంగాధర్‌గౌడ్

సూర్య ప్రతినిధి బాపట్ల

డ్రగ్స్ ముప్పు నుంచి యువతను కాపాడుకుందాం అని మత్తు పదార్థాలు సరఫరా చేస్తే కఠిన చర్యలు తీసుకోవాలని అధికారులకు జిల్లా ఇన్చార్జ్ సంయుక్త కలెక్టర్ గంగాధర్ గౌడ్ పిలుపునిచ్చారు. జిల్లాలో మత్తు పదార్థాల నియంత్రణ, నివారణ చర్యలపై సమన్వయం కోసం కలెక్టర్ కార్యాలయంలో బుధవారం జిల్లా స్థాయి మత్తు పదార్థాల సమన్వయ కమిటీ సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ఇన్‌ఛార్జ్ జాయింట్ కలెక్టర్ జీ. గంగాధర్ గౌడ్ అధ్యక్షత వహించారు. ఆయన మాట్లాడుతూ మత్తు పదార్థాల ముప్పు నుంచి యువతను రక్షించడం అందరి ప్రధాన బాధ్యతగా భావించాలన్నారు. ప్రతి శాఖ ఒకే దిశలో కృషి చేస్తేనే ఫలితం



వస్తుందని, పోలీసు, ఎక్సైజ్ శాఖలతో పాటు హెల్త్, ఎడ్యుకేషన్, పంచాయతీ రాజ్, సోషల్ వెల్ఫేర్ వంటి విభాగాలు కూడా చురుకుగా పనిచేయాలని సూచించారు. గ్రామ స్థాయిలో అవగాహన కార్యక్రమాలు, స్కూల్-కాలేజీల్లో జాగృతి సదస్సులు నిర్వహించాలన్నారు. మత్తు పదార్థాల వ్యాప్తిని అరికట్టడంలో సామాజిక సంస్థలు, స్వచ్ఛంద సంస్థల పాత్ర కీలకమని ఆయన పిలుపునిచ్చారు. గుంటూరు ఇంటెలిజెన్స్ బ్యూరో అదనపు ఎస్పీ బి. ఫణిరాజు శర్మ మాట్లాడుతూ డ్రగ్స్ వ్యాప్తి యువత జీవితాలను నాశనం చేస్తున్నదని ఆందోళన వ్యక్తం చేశారు. ట్రైన్లు, బస్ స్టాండ్లు, పట్టణ శివారు ప్రాంతాల్లో పోలీసులు ప్రత్యేక తనిఖీలు చేపట్టాలన్నారు. ఇతర రాష్ట్రాల నుంచి జిల్లాకు వచ్చే వలసలపై కూడా అప్రమత్తంగా ఉండాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవోలు గ్లోరియ, చంద్రశేఖర్, రామలక్ష్మి, మెజిస్ట్రీరియల్ సూపరింటెండెంట్ మల్లికార్జునరావు, క్రైమ్ డీఎస్పీ జగదీష్ నాయక్, బాపట్ల డీఎస్పీ రామాంజనేయులు, ఇతర అధికారులు ఎన్జీవోలు పాల్గొన్నారు.



## రహదారుల అభివృద్ధిని వేగవంతం చేయండి

భట్టిప్రోలు, మేజర్‌న్యూస్: నియోజకవర్గ పరిధిలోని రహదారులను త్వరితగతిన అభివృద్ధి చేయాలని శాసనసభ్యులు నక్కా ఆనందబాబు అధికారులకు తెలిపారు. నియోజకవర్గ పరిధిలోనిరోడ్లు మరియు భవనాల అధికారులతో గుంటూరు క్యాంపు కార్యాలయంలో గురువారం సమీక్షా సమావేశం ను ఆయన నిర్వహించారు. ఈ సందర్భంగా వేమూరు నియోజకవర్గం లోని రోడ్లు,పురోగతి గురించి అధికారులు వివరాలు ఎమ్మెల్యేకు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆనంద బాబు మాట్లాడుతూ ఇంకా ప్రారంభమైన పనులను వేగంగా పూర్తి చేయాలని ఆయన సూచించారు. టెండర్ దశలో ఉన్న పనులకు సంబంధించి టెండర్లను వెంటనే పూర్తి చేసి పనులు ప్రారంభమయ్యేలా చూడాలని తెలిపారు. నియోజకవర్గం లోని ప్రధాన పనులను గుర్తించాలని వాటిని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారి దృష్టికి తీసుకువెళ్లి అవసరమైన నిధులు వచ్చే విధంగా కృషి చేస్తానని తెలిపారు. ఈ సమావేశంలో వేమూరు నియోజకవర్గానికి చెందిన 5 మండలాల రోడ్లు భవనాలు డి. ఈలు,ఏఈ లు మరియు కాంట్రాక్టర్లు పాల్గొన్నారు.



## కిరాణా షాపుల్లో ఎస్సై తనిఖీ

కొండెపి, మేజర్‌న్యూస్: ఈనెల 27 వినాయక చవితి పండుగ సందర్భంగా జిల్లా ఎస్పీఆర్ దామోదర్ ఆదేశాలతో కొండపి సిఐ సోమశేఖర్ సూచనలతో యస్ఐ బి.ప్రేమ్ కుమార్ కొండేపిలోని పలు కిరాణా షాపులలో అనాదికారకంగా క్రాకర్స్ మందు గుండు సామాగ్రి నల్లమందు తారాజువ్వలు ఏమైనా అమ్ముతున్నారేమోనని తనిఖీలు చేశారు. ఈసందర్భంగా యస్ఐ షాపు యజమానులతో మాట్లాడుతూ ఎవరైనా అనుమతులు లేకుండా మందుగుండు సామాగ్రి అమ్మితే చట్టపరిమైన చర్యలు తీసుకుంటామని షాపు యజమానులకు అవగాహన కల్పించారు.

## మండల స్థాయి అధికారులతో సమావేశం

వెలిగండ్ల, మేజర్‌న్యూస్: జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారీయా ఆదేశాల మేరకు ప్రతి బుధవారం మండల పరిషత్ అభివృద్ధి అధికారి అధ్యక్షతన మండలంలో సమావేశ నిర్వహణలో భాగంగా మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో షేక్ మహబూబ్ బాషా అధ్యక్షతన మండల స్థాయి అధికారులతో బుధవారం ప్రత్యేక సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా సమావేశంలో మండలంలో వివిధ శాఖల ద్వారా అమలు జరుగుతున్న పనుల పనితీరు గురించి చర్చించడం జరిగింది క్లాప్ మిత్రాల శాలరీలు, పారుశుద్యం, గ్రామాల్లో తాగునీరు ఉపాధి హామీ పనితీరు తదితర విషయాలపై సమావేశంలో చర్చించడం జరిగింది ఉపాధి హామీ పథకంలో భాగంగా పండ్ల తోటలకు



ప్రభుత్వ అవకాశం ఇచ్చిందని ఈ అవకాశాన్ని రైతులకు తెలియజేసి వినియోగించుకునే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ అభివృద్ధి అధికారి షేక్ మహబూబ్ బాషా, డిప్యూటీ ఎంపీడీవో ఒంగోలు అన్నమ్మ, ఆర్డబ్ల్యూఎస్ అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ పవన్ కుమార్, పంచాయతీరాజ్ ఏఈ బ్రహ్మయ్య, వెలుగు ఏపిఎం జీవరత్నం, వెలుగు సీసీలు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## డిగ్రీ కోర్సుల్లో ప్రవేశాలకు దరఖాస్తులు



నగరం, మేజర్‌న్యూస్: ఇంటర్మీడియెట్ పూర్తి చేసిన విద్యార్థులు స్థానిక శ్రీ వెలగపూడి రామకృష్ణ స్మారక కళాశాలలో ఆయా డిగ్రీ కోర్సుల్లో ప్రవేశాలకు ఆన్‌లైన్ రిజిస్ట్రేషన్ ప్రక్రియను ప్రిన్సిపల్ డాక్టర్ అనగాని హరికృష్ణ ప్రారంభించారు. బుధవారం కళాశాల ప్రిన్సిపల్ ఛాంబర్‌లో ఆయన విలేకర్లతో మాట్లాడుతూ బి.ఎస్సీ హానర్స్‌లో ప్రవేశానికి కెమిస్ట్రీ, ఫిజిక్స్, జువాలజీ, కంప్యూటర్ సైన్స్, ఆక్వా కల్చర్, ఎలక్ట్రానిక్స్ కోర్సులున్నట్లు చెప్పారు. బిసిఏ హానర్స్, బి.ఏ. హానర్స్‌లో ఎకనామిక్స్, పొలిటికల్ సైన్స్ కోర్సులు, బి.కాం. హానర్స్, బి.కాం. హానర్స్ కంప్యూటర్ అప్లికేషన్స్ కోర్సుల్లో ప్రవేశాలకు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసికోవాలని హరికృష్ణ తెలిపారు.



## 'మహా ధర్నా' పోస్టర్ ఆవిష్కరణ

అద్దంకి, మేజర్‌న్యూస్: 25 వ తేది న జరిగే మహా ధర్నా కార్యక్రమం పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమం స్థానిక అంబేద్కర్ విగ్రహం వద్ద బుధవారం జరిగింది. యుటిఎఫ్, ఏపీటీఎఫ్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో పలువురు మాట్లాడుతూ పాత పెన్షన్ స్కీమ్ కేంద్ర ప్రభుత్వం మెమో 57 ప్రకారం వర్తింప చేయాలని కోరారు. ఈ కార్యక్రమం లో యూటీఎఫ్ అధ్యక్షులు రామారావు, జనరల్ సెక్రటరీ పూర్ణచంద్రరావు, ఏపీటీఎఫ్ అధ్యక్షులు నాగరాజు, అనపర్తి రమేష్, యుటిఎఫ్ నాయకులు బాబు రావు, శంకర్, ఐతా శ్రీనివాసరావు, భాస్కర్ రావు, కొమ్మ లపాటి కోటేశ్వరరావు, సుబ్బారావు, టి. ఐజాక్ పాల్గొన్నారు.

## హెచ్‌ఐవి నియంత్రణపై అవగాహన సదస్సు

గిద్దలూరు, మేజర్‌న్యూస్: పట్టణంలోని రచర్ల గేట్ వద్ద హ్యాండ్స్ ఆఫ్ కంపాషన్ ప్రాజెక్టు వారు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎయిడ్స్ కంట్రోల్ సొసైటీ ఆదేశాల మేరకు సమగ్ర ఐఈసి ప్రచార రథం 2025 కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సదస్సులో హెచ్.ఐ.వి అనగా ఏమీ? అది ఎలా వ్యాప్తి చెందుతుంది. ఎలా వ్యాప్తి చెందదు. హెచ్.ఐ.వి రాకుండా ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలి. వస్తే ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలి అనే విషయాలపై అవగాహన కల్పించడం జరిగినది. ఈ వ్యాధికి చికిత్స లేదు. నివారణ ఒక్కటే మార్గం. ఎయిడ్స్ వ్యాధిగ్రస్తుల పట్ల వివక్ష చిన్న చూపు లేకుండా సమాజంలో ఎలా కలిసి




జీవించాలో తెలియచేయడం జరిగింది. క్షయ వ్యాధి , సుఖవ్యాధుల గురించి అవగాహన కల్పించడం జరిగినది , కండోమ్ ఉపయోగం గురించి, హెచ్ఐవి/ఎయిడ్స్ ఆక్ట్ 2017 గురించి తెలియ చేయడం జరిగినది. కార్యక్రమంలో హెచ్ఎం రమేష్, టీచర్లు, హెచ్.ఓ.సి సిబ్బంది, ఏఎన్ఎం విజయకుమారి, ఓఆర్ డబ్ల్యూ భవాని, రిబ్కా, సునీత, కరుణ, విద్యార్థులు పాల్గొన్నారు.



## బస్టాండ్‌ను ఆధునీకరించాలి

మార్కాపురం రూరల్, మేజర్‌న్యూస్: మార్కాపురం డివిజన్ కేంద్ర ప్రాంతంగా ఎంతో ఆదాయం కలిగిన ఆర్టీసీ బస్టాండ్ అధ్వాన స్థితిలో దర్శనమిస్తుంది. చిన్నపాటి చిరుజల్లులకే ఈ విధంగా ప్రయాణికులు కాలు పెట్టాలంటేనే గందరగోళ పరిస్థితులు దాపరించాయి. ఆర్టీసీ అధికారులు ఆదాయం పైనే గురి పెడుతున్నారే తప్ప ప్రయాణికుల సౌకర్యాలను, గాలికి వదిలేసారని, పట్టించుకున్న పాపాన పోవడం లేదని ప్రయాణికులు గగ్గోలు పెడుతున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి, బస్టాండును ఆధునికరించాలని కోరుతున్నారు.



## నూతన చైర్మన్ రాంప్రసాద్‌ను కలసిన అర్చక సంఘం నాయకులు

చీరాల, మేజర్‌న్యూస్: ఆంధ్రప్రదేశ్ బ్రాహ్మణ కార్పొరేషన్ నూతన చైర్మన్‌గా నియమితులైన కలపటపు బుచ్చిరాంప్రసాద్‌ను ఆంధ్రప్రదేశ్ అర్చక ఐక్యవేదిక నాయకులు శేషాచార్యులు, జంధ్యాల వెంకట రామలింగేశ్వర శాస్త్రి, దిట్టకవి వాసుదేవాచార్యులు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా అర్చకులు సమస్యలు గురించి చైర్మన్‌కు వివరించారు. సమస్యలపై చైర్మన్ బుచ్చి రాంప్రసాద్ సానుకూలంగా స్పందించి హామీ ఇచ్చారు.

## సేవలందించి అభివృద్ధికి పాటుపడదాం

కొమరోలు, మేజర్‌న్యూస్: రోగులకు మెరుగైన సేవలు అందించి ఆసుపత్రి అభివృద్ధికి పాటుపడుదామని ఎంపీపీ అమూల్య బుధవారం కొమరోలు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఏర్పాటు చేసిన ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సమావేశంలో తెలియజేశారు. సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమానికి స్థానిక డాక్టర్ డి.చంద్రశేఖర్ అధ్యక్షత వహించారు. కార్యక్రమాన్ని ఉద్దేశించి డాక్టర్ మాట్లాడుతూ ఆసుపత్రి అభివృద్ధికి కావాల్సిన అవసరాలను, చేసిన తీర్మానాలను సభ దృష్టికి తీసుకురావడం జరిగింది. అలాగే ప్రధానంగా గత కొన్ని సంవత్సరాలుగా ఎక్రే ప్లాంట్ గురించి జిల్లా అధికారుల దృష్టికి తీసుకు వెళ్లడం మాత్రం జరుగుతుంది కానీ, సరైన సాంకేతిక సిబ్బంది లేని కారణంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో ప్లాంట్ లపై ప్రభుత్వం చర్యలు తీసుకోవాల్సి ఉందని తెలియజేశారు. కార్యక్రమంలో పాల్గొన్న ఎంపీడీవో జేసిహెచ్ చెన్నారావు మాట్లాడుతూ



ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సమావేశాన్ని ప్రతి మూడు నెలలకు ఒకసారి జరిగేలా, అందరూ ఆ సమావేశానికి హాజరయ్యేలా చర్యలు తీసుకోవాలి. అనంతరం హెచ్ డి సి చైర్మన్ ఎంపీపీ అమూల్య మాట్లాడు తూ ముందుగా డాక్టర్లు అంటేనే రోగులకు ప్రాణం పోసే వారిని అయితే ప్రస్తుతం మన ఆసుపత్రికి ఒక లేడీ డాక్టర్, ఒక జెంట్ డాక్టర్ ఇద్దరు కలిగి ఉండటం శుభ పరిణామం, ఆస్పత్రి నుంచి రోగులకు అందించాల్సిన సేవలు మెరుగైన సేవలు అందించాలి. కార్యక్రమంలో స్థానిక డాక్టర్ వి.శాంతి, డిప్యూటీ తాసిల్దార్ వెంకటయ్య, ఎంపీటీసీ శ్రీనివాసరెడ్డి, ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.



## పురుగుమందుల దుకాణాల్లో ఎడిఎ తనిఖీ

కొండపి, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని ఎరువులు పురుగు మందుల దుకాణాలను సింగరాయకొండ ఏడిఏ నిర్మల కుమారి బుధవారం ఆకస్మిక తనిఖీలు చేశారు. అందులో భాగంగా గోడౌన్‌లో ఉన్న స్టాకుకి రిజిస్టర్ నందు ఉన్న స్టాక్‌కి ఏమైనా వ్యత్యాసాలు ఉన్నాయని పరిశీలించి డిబిటి మిషన్ స్టాక్ రిపోర్ట్ తీసుకొని తనిఖీ చేశారు. డీలర్స్ అందరు ఎరువులు యంఆర్ పి ధరకు మాత్రమే అమ్మాలని సూచించారు. అధిక ధరలకి అమ్మితే కఠిన చర్యలు తీసుకుంటామన్నారు అదేవిధంగా కల్తీ ఎరువులు విత్తనాలు అమ్మిన లైసెన్స్ లేకుండా అనధికారికంగా అమ్మిన చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ అధికారి యం మాల్యాద్రి, విస్తరణ అధికారి పి కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# చౌకీ వాలా కాదా.. చోర్ వాలా

**మోదీ పాలనపై విరుచుకుపడ్డ రచయిత, సాహితీవేత్త, కవి జయరాజ్**

**ఘనంగా ప్రారంభమైన ఒంగోలు కళా ఉత్సవాలు**

ఒంగోలు, మేజర్‌న్యూస్ : భారతదేశ ప్రధాని మోదీ దేశానికి చౌకి దార్ కాదని, చోర్ దార్ అని ప్రముఖ గాయకులు, రచయిత, సాహితీవేత్త, ప్రకృతి ప్రేమికులు జయరాజ్ పేర్కొన్నారు. ఒంగోలులోని సివియన్ రీడింగ్ రూమ్ హాలులో ఏపీ ప్రజారాజ్యమండలి ఆధ్వర్యంలో సిపిఐ రాష్ట్ర 18వ మహాసభలను పురస్కరించుకొని ఏర్పాటు చేసిన ఒంగోలు కళా ఉత్సవాలకు ముఖ్యఅతిథిగా ఆయన హాజరయ్యారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభకు ఏపీ ప్రజానాట్యమండలి రాష్ట్ర అధ్యక్షులు చంద్ర నాయక్ అధ్యక్షత వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన జయరాజ్ ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రపంచంలోని అన్ని దేశాలలో ధనిక వర్గం, పేద వర్గం అనేవి రెండుగా ఉన్నాయని, ఆయా దేశాలలో సమ సమాజం నిర్మించడం కమ్యూనిస్టులకు పోరాటాల మార్గము కొంతమేర అనువుగా ఉండేటన్నారు. అయితే భారతదేశంలోకి వచ్చేసరికి కమ్యూనిస్టులకు పేద ధనిక వర్గాలతో పాటుగా కులం, మతం పెద్ద అడ్డుగోడలుగా నిలిచాయ అన్నారు. వీటిని







చేదించుకుంటూ ముందుకు స్వాగతం కత్తి మీద సాము వంటిది అన్నారు. అలాంటి సమాజంలో కమ్యూనిస్టు పార్టీలు పేదలను చైతన్య పరుస్తూ, మాట రాని వాడికి గొంతుకుని, హక్కులను తెలియజేస్తూ, ప్రశ్నించడం నేర్పుతూ, చైతన్య పరుస్తూ ముందుకు సాగుతుందని పేర్కొన్నారు. ప్రకాశం జిల్లాకి చెందిన ఏపీ ప్రజానాట్యమండలి కళాకారులు సినీ దర్శకులు టి కృష్ణ నటుడు మాదాల రంగారావు, మాదాల రవి, దర్శకులు బాబ్జి, గాయకులు వందేమాతరం శ్రీనివాస్, నటులు అజయ్ ఘోష్ వంటి ఎంతోమంది కళాకారులను సినీ రంగానికి అందజేసిన ఘనత ఏపీ ప్రజానాట్యమండలికి దక్కుతుందని, అన్న నల్లూరి వెంకటేశ్వర్లు దక్కుతుందని ఈ సందర్భంగా పేర్కొన్నారు. సిపిఐ రాష్ట్ర మహాసభ సందర్భంగా ఒంగోలుకు వస్తున్న కళాకారులను ప్రజలు ఆదరించాలని, వారి కళారూపాలను తిలకంచాలని, కళలలో మమేకం కావాలని పిలుపునిచ్చారు.

**ఆకట్టుకున్న కళారూపాలు**

ఈ సందర్భంగా ఏపీ ప్రజానాట్యమండలి కళాకారులు ప్రదర్శించిన కళారూపాలు ఆకట్టుకున్నాయి. ఏపీ ప్రజానాట్యమండలి రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులు చంద్ర నాయక్, చిన్నం పెంచలయ్య, రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రెటరీ ఆర్ రామకృష్ణ, కోశాధికారి శామ్యూల్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఆట, పాట, మాట ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకున్నాయి. శ్రీకాకుళం జిల్లాకు చెందిన జముకుల వాయిద్యకారులు ఆశ్రియ్య ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. అలాగే చిన్నారులు ప్రదర్శించిన ఎక్కడమ్మా నువ్వు లేనిది వంటి నృత్య రూపకాలు ప్రేక్షకులను మంత్రముగ్ధులను చేశాయి. అలాగే తల్లిని మించిన దేవత, తండ్రిని మించిన దేవుడు, గగనం అంతా ఎర్రబారెను, మారిపోతుందో ఈ కాలం మారిపోతుంది, ఏమైపోతుందో మన రాజ్యాంగం, భారతదేశం భాగ్యసీమరా వంటి పాటలు ప్రేక్షకులను ఆలోచనలు రేకెత్తించాయి.

# ట్రాక్టర్ల ర్యాలీ అదుర్స్

**మొదటి పేజీ తరువాయి**

హామీలు ఇచ్చిన సూపర్ సిక్స్ పథకాలలో ఇప్పటికే నాలుగు హామీలు నిలబెట్టుకోవడం జరిగిందన్నా.రు. 2014-19 సంవత్సరంలో టిడిపి ప్రభుత్వ హయాంలో రెండు లక్షల 74 వేల కోట్ల అప్పులో ఉంటే 2019 నుండి 24 వరకు వైయస్ జగన్ 9 లక్షల 77 వేల కోట్ల రూపాయలు అప్పులు ఊబిలోనికి రాష్ట్రాన్ని నెట్టాడన్నారు. వైసిపి ప్రభుత్వం హయాంలో కేవలం బటన్ నొక్కడం మాత్రమే జరిగిందని ప్రజల సంక్షేమం అభివృద్ధి మర్చిపోయాను అన్నారు ఇటీవల శ్రీ శక్తి పథకం కింద రాష్ట్రవ్యాప్తంగా 1942 కోట్లతో మహిళలకు ఉచితంగా బస్సు ప్రయాణం అవకాశం కల్పించిందన్నారు. రాష్ట్రంలో 49,329 కోట్ల రూపాయలతో సంక్షేమ అభివృద్ధి పనులు జరిగాయి అన్నారు. గతంలో మండల పరిస్థితి ఏ విధంగా ఉందో ప్రస్తుతం ఎలా ఉందో మీరే అర్థం చేసుకోవాలన్నారు టిడిపి అధికారం చేపట్టిన తర్వాత మూడు కోట్ల 92 లక్షల రూపాయలతో మండలంలో సీసీ రోడ్లు వేయించామన్నారు ఈతముక్కల కొత్తపట్నం కెనాల్ వద్ద బ్రిడ్జి ఇప్పటికీ వేయలేకపోవడం సిగ్గుచేటు అన్నారు. పల్లెపాలెం కు త్వరలోనే హార్బర్ ఏర్పాటు చేస్తామని పోలీస్ స్టేషన్ వద్ద నుండి పల్లెపాలెం వరకు డివైడర్ సెంట్రల్







లైటింగ్ తో రోడ్డు వేయడం జరుగుతుందన్నారు గుండమాల మోటు మాల వద్ద ఆగిన రోడ్డు పనులు ప్రారంభిస్తామన్నారు. ఒంగోలు మార్కెట్లో ఇటీవల తొలగించిన కూరగాయలు పూల వ్యాపారస్తులకు దగ్గర్లోనే స్థలాన్ని ఏర్పాటు చేసి అక్కడ షాపులు కట్టిస్తామని హామీ ఇచ్చారు. జనసేన పార్టీ జిల్లా అధ్యక్షులు రియాజ్ మాట్లాడుతూ మూడు వేల మంది కౌలు రైతులు చనిపోతే వారికి ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ లక్ష రూపాయలు బీమా వర్తించే విధంగా చేశారన్నారు కేంద్రంలో మోడీ రాష్ట్రంలో చంద్రబాబు నాయకత్వాన్ని బలపరచాలన్నారు గత వైసీపీ పాలనలో ఒంగోలులో ఎలాంటి అభివృద్ధి జరగలేదని దామచర్ల జనార్ధన్ గెలిచిన తర్వాత గొడవలు లేకుండా కూటమి ప్రభుత్వం అనేక అభివృద్ధి పనులు చేసిందన్నారు. కొప్పోల్ నుండి కొత్తపట్నం వరకు రైతులు ట్రాక్టర్లతో విజయోత్సవం ర్యాలీలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి పార్టీ నాయకులు ప్రధాన కార్యదర్శి మాకినేని అమరశంకర్, రాధాకృష్ణ, రమాదేవి, అపర్ణ, జిల్లా టిడిపి మహిళా అధ్యక్షురాలు రాయపాటి పద్మజ, మండల నాయకులు గేనం సుబ్బారావు, రామచంద్ర గౌడ్, బలగాని వెంకటేశ్వర్లు, డి.శ్రీనివాసులు రెడ్డి, పల్లెపాలెం మాజీ సర్పంచ్ ప్రభు ప్రకాష్, పి.దేవ ప్రసాద్, సింగిరి శ్రీనివాసులు, లక్ష్మణ్ రెడ్డి కొత్తపట్నం యూత్ అధ్యక్షులు పురిని శివ, మాజీ ఎంపీటీసీలు సర్పంచులు నాయకులు కార్యకర్తలు రైతులు తదితరులు పాల్గొన్నారు.

# పేదల ఆరోగ్యానికి ఆర్థిక భరోసా

**58 మందికి రూ.1.78 కోట్లు సీఎంఆర్ఎఫ్ మంజూరు**

**లబ్ధిదారులకు నగదు చెక్కులను పంపిణీ చేసిన ఎమ్మెల్యే దామచర్ల**





ఒంగోలు, మేజర్‌న్యూస్ : పేదల ఆరోగ్యానికి సిఎం రిలీఫ్ ఫండ్ ఆర్థిక భరోసాగా నిలుస్తుందని ఒంగోలు శాసన సభ్యులు దామచర్ల జనార్ధన్ అన్నారు. ఒంగోలు నియోజక వర్గ పరిధిలోని 58 మందికి రూ. 1.78 కోట్లు ముఖ్యమంత్రి సహాయ నిధి మంజూరు అయ్యింది. బుధవారం ఆయన నివాసంలో లబ్దిదారులకు నగదు చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా దామచర్ల మాట్లాడుతూ పేదల ఆరోగ్యానికి ప్రభుత్వం పెద్ద పీట వేసిందన్నారు. ఆరోగ్య శ్రీ ద్వారా పేదలకు అనేక వైద్య సేవలు అందిస్తుందని వివరించారు. అంతే కాకుండా సీఎం రిలీఫ్ ఫండ్ పేద ప్రజల ఆరోగ్యానికి ఎంతో ఆసరాగా నిలుస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు ఉన్నారు.





# లాస్య గ్రాండ్ హోటల్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే దామచర్ల

ఒంగోలు, మేజర్‌న్యూస్ : నగరంలోని మంగమూరు రోడ్డులో నూతనంగా నెలకొల్పిన లాస్య గ్రాండ్ హోటల్‌ను బుధవారం ఒంగోలు శాసనసభ్యులు దామచర్ల జనార్ధన్ ప్రారంభించారు. ముందుగా నిర్వహకులు దామచర్లకు సాదర స్వాగతం పలికారు. ప్రారంభోత్సవం అనంతరం డిజే మీడియాతో మాట్లాడుతూ లాస్య గ్రాండ్ హోటల్‌ను నగర ప్రజలు ఆదరించాలని కోరారు. రుచికరమైన ఆహార పదార్థాలు ప్రజలకు అందిస్తూ ప్రజల మన్ననలు అందకోవాలని, వ్యాపారం దిన దిన అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో నిర్వహకులతో పాటు పార్టీ ముఖ్య నేతలు ఉన్నారు.

# దామచర్ల సమక్షంలో టిడిపిలోకి కుంతూరి సుబ్బారెడ్డి

**కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానం**



కొత్తపట్నం, మేజర్ న్యూస్ : అన్నదాత సుఖీభవ విజయోత్సవ ర్యాలీ సందర్భంగా కొత్త పట్నం బస్టాండ్ సెంటర్లో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్ సమక్షంలో యువ నాయకులు కుంతూరి సుబ్బారెడ్డి అధికారికంగా తెలుగుదేశం పార్టీలో చేరారు. దామచర్లను శాలువాతో సన్మానించి సత్కరించారు. ఇదే కార్యక్రమంలో బీసీ నాయకులు బొబ్బల బాలాజీ కూడా దామచర్ల ను చాలువతో సన్మానించి సత్కరించారు. దీంతో కొత్తపట్నం తెలుగుదేశం నాయకులకు మంచి ఆర్థిక భరోసా కలిగిన నాయకులు పార్టీలో చేరడంతో హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దామచర్ల మాట్లాడుతూ గ్రూపులు గొడవలు వివాదాలు లేకుండా పార్టీని ప్రతిష్ట పెంచాలని జనంలోకి టిడిపిని ఇంకా చేరువ చేయాలని పిలుపునిచ్చారు.

# రైతులను ప్రభుత్వం ఆదుకోవాలి: గవిని కృష్ణమూర్తి

బాపట్ల టౌన్, మేజర్‌న్యూస్: ఈ నెలలో కురిసిన అధిక వర్షాల కారణంగా నష్టపోయిన వ్యవసాయ ఆధారిత ప్రాంతమైన బాపట్ల జిల్లా రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని వైయస్సార్ సిపి రైతు విభాగం అధ్యక్షులు గవిని కృష్ణమూర్తి అన్నారు. బాపట్ల రథం బజార్ సెంటర్లో గల వైయస్సార్ సిపి కార్యాలయంలో రైతు ఎదుర్కొంటున్న కష్టాల పై ఉపశమనంకు ప్రభుత్వానికి తెలియజేయాలని పత్రికా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో జిల్లా వైఎస్ఆర్సిపి రైతు విభాగ అధ్యక్షులు గవిని కృష్ణమూర్తి మాట్లాడుతూ జులై రెండవ వారం ఖరీఫ్ సాగుకు వరి పంటలు 60% వెద పెట్టడం జరిగిందని 20% నార్లు వేశారని ఈ నెలలో కురిసిన భారీ వర్షాలకు పెట్టిన




పెట్టుబడి నీటిపాలైందన్నారు. ఇప్పటివరకు ఏ అధికారి రైతు బలం దగ్గరకు వెళ్లి నష్టాన్ని అంచినా వేసిన దాఖలాలు లేవన్నారు. గత ప్రభుత్వంలో విపత్తులకు రైతుకు అండగా ఉంది సచివాలయాల సిబ్బంది వ్యవసాయ శాఖ వి ఏలు, ఏఈలు, డి ఈ లు అప్రమత్తమై పంటలను పరిశీలించి నష్టాన్ని అంచనా వేసి రైతుకు అండగా ఉంది భరోసా కల్పిస్తూ రైతుకు అందవలసిన నష్టపరిహారం, ఇన్పుట్ లు, ఇన్సూరెన్స్ ప్రభుత్వమే రూ.లక్షల్లో చెల్లించి ఆదుకుందని గుర్తు చేశారు. రెండు రోజులుగా పొలంలోని నీరును బయటికి తరలించగా నారుమళ్ళకు ఎరువులు కావాల్సి రైతు ఎరువుల దుకాణానికి వెళ్లగా నో స్టాక్ బోర్డులు దర్శనమిస్తున్నాయని అన్నారు. ప్రస్తుతం పంటలకు డి ఎ పి మాత్రమే అవసరం ఉందని అన్నారు. మన గ్రోమోర్ దుకాణాలకు వెళ్తే పురుగుమందులు కొనుగోలు చేస్తేనే యూరియా కలుపు మందు కొనుగోలు చేస్తేనే డి ఏ పి విక్రయాలు చేస్తామని ఆంక్షలు పెడుతున్నారని అన్నారు. ఈ కార్యక్రమ ంలో చేజర్ల నారాయణరెడ్డి, కోకి రాఘవరెడ్డి, ఏడుకొండలు రెడ్డి, జాలి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## వినాయక విగ్రహాలు పెట్టేవారు అనుమతులు తప్పనిసరి




కొల్లూరు, మేజర్‌న్యూస్: కొల్లూరు మండలంలో వినాయక చవితి సందర్భంగా వినాయకుడి విగ్రహాలు పెట్టేవారు అనుమతులు తప్పని సరిగా తీసుకోవాలని కొల్లూరు ఎస్ఐ జానకి అమర వర్ధన్ తెలిపారు. బుధవారం కొల్లూరు పోలీస్ స్టేషన్ లో విలేకరుల సమావేశంలో ఎస్ఐ మాట్లాడుతూ వినాయక చవితి కి విగ్రహాలు పెట్టేవారు కమిటీని ఏర్పాటు చేసుకోవాలన్నారు. అట్టి అతి కమిటీ సభ్యుల పేర్లను పోలీస్ స్టేషన్ కు తెలియజేయాలన్నారు. వినాయకుడి విగ్రహం పెట్టిన దగ్గర నుండి నిమజ్జనం చేసే వరకు ఆ కమిటీ వారిదే బాధ్యత అని అన్నారు. ఈ కమిటీ సభ్యులు వినాయకుడి గ్రహ వద్ద ఎటువంటి అవాంఛనీయ సంఘటన జరగకుండా చూసుకోవాలని ప్రభుత్వం వారి నియమ నిబంధనలను పాటించాలని అన్నారు.



## శక్తి యాప్ మహిళల భద్రత: ఎస్సై

వేమూరు(భట్టిప్రోలు)మేజర్ న్యూస్: మహిళల భద్రత కోసం వరం లాంటి శక్తి యాప్ ఎంతగానో దోహదపడుతుందని వేమూరు ఎస్ ఐ జి శ్రీనివాసరావు తెలియజేశారు. జిల్లా ఎస్పీ తుషార్ డూడి ఆదేశాల మేరకు మహిళల భద్రతకు అత్యంత ప్రాధాన్యమిస్తున్న శక్తి యాప్ పై కుచ్చెళ్ళపాడు పాఠశాలలో విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ ఐ శ్రీనివాసరావు మాట్లాడుతూ బాలికలు ఏదన్న ప్రమాదంలో ఉన్నట్లయితే శక్తి యాప్ ఉపయోగించి ఒక బటన్ నొక్కుతూ పోలీసులకు సమాచారం అందించవచ్చు నన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



## ఏపి ప్రజావేదిక గౌరవాధ్యక్షుల జాన్‌కు శుభాకాంక్షలు

చీరాల రూరల్, మేజర్‌న్యూస్: ఆంధ్రప్రదేశ్ ప్రజావేదిక గౌరవాధ్యక్షులు మోపర్తి జాన్ అమెరికా పర్యటన ముగించుకొని తిరిగి స్వస్థలానికి వచ్చిన సందర్భంగా పలువురు నాయకులు ఈ సందర్భంగా మర్యాద పూర్వకంగా కలసి శుభకాంక్షలు తెలిపారు. ప్రజావేదిక నాయకులు గుమ్మడి యేసురత్నం, పాస్టర్ డేవిడ్ లూక్, పాస్టర్ కె.డేవిడ్ పాల్గొన్నారు.

## నులిపురుగుల నివారణ దినోత్సవ మాప్ అప్ డే

బాపట్ల టౌన్ మేజర్‌న్యూస్: నులి పురుగులు చేరకుండా వ్యక్తిగత పరిశుభ్రతను పాటిస్తూ తినక ముందు తిన్నాక చేతులను శుభ్రంగా కడుక్కోవాలి అని డాక్టర్ లలిత రాజేశ్వరి అన్నారు. బుధవారం పురపాలక ఉన్నత పాఠశాల లో ఆర్ బి ఎస్ కే పి ఓ డాక్టర్ లలిత రాజేశ్వరి ఆధ్వర్యంలో జాతీయ నులి పురుగుల నిర్మూలన కార్యక్రమంలో భాగంగా మాప్ అప్ డే సందర్భంగా పాఠశాల విద్యార్థులకు ఆల్బెండజోల్ మాత్రలు డాక్టర్ స్వయంగా వేశారు. ఈ సందర్భంగా డాక్టర్ లలిత కుమారి మాట్లాడుతూ నులిపురుగుల వల్ల పిల్లలలో ఎదు గుదల సరిగా ఉండదని ఆల్బెండజోల్ మాత్రలు వేసుకోవడం వల్ల రక్తహీనతను నివారించవచ్చు అన్నారు. అపరిశుభ్రమైన చేతులతో మనము ఏదైనా తినేటప్పుడు నులిపురుగులు చేరుతాయని కాబట్టి ప్రతి ఒక్కరు తప్పనిసరిగా వ్యక్తిగత పరిశుభ్రతను పాటించాలని ఏదైనా తినేటప్పుడు



తిన్న తర్వాత తప్పనిసరిగా చేతులను శుభ్రంగా కడుక్కోవాలి ప్రతి ఆరు నెలలకు ఒకసారి ప్రభుత్వం ప్రైవేట్ పాఠశాలలు అంగన్వాడి కేంద్రాలు కళాశాలలో ఆల్బెండజోల్ మాత్రలు వినిపించడం జరుగుతుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ మౌనిక పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు రాజేశ్వరి, డిఎంహెచ్వో డిప్యూటీ డెమో బి మరియమ్మ, సిహెచ్ఓ నాగేశ్వరరావు, ఆర్ బి ఎస్ కే డి సి కోట బాబు, హెచ్ వి సుధారాణి, ఏఎన్ఎం రూత్, ఆశ భవ్య తదితరులు పాల్గొన్నారు.

## విజ్ఞాన్‌లో రాజీవ్‌గాంధీ సద్భావన దినోత్సవం

రేపల్లె, మేజర్‌న్యూస్: రాజీవ్ గాంధీ ఆధునీకరణ, ఉదారీకరణలపై దృష్టి సారించి కంప్యూటర్లు, టెలికమ్యూనికేషన్లు వంటి రంగాలలో అతను అనేక ముఖ్యమైన సంస్కరణలను ప్రవేశపెట్టారని విజ్ఞాన్ ఒకేషనల్ జూనియర్ కళాశాల కరస్పాండెంట్ సాజిద్ పాషా తెలిపారు. బుధవారం స్థానిక విజ్ఞాన్ ఒకేషనల్ జూనియర్ కళాశాలలో మేరా యువభారత్ గుంటూరు ఆదేశాల మేరకు రాజీవ్ గాంధీ సద్భావన దినోత్సవం అహ్మదీయ ఎడ్యుకేషనల్ అండ్ వెల్ఫేర్ సొసైటీ రేపల్లె ఆధ్వర్యంలో రాజీవ్ గాంధీ చిత్రపటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు ఈ సందర్భంగా కరస్పాండెంట్ సాజిద్ పాషా మాట్లాడుతూ రాజీవ్ గాంధీని భారతదే శంలో సమాచార విప్లవ పితామహుడిగా పరిగణిస్తారు. అని కొనియాడారు. సెక్రెటరీ సయ్యద్ తాహెర్



అహ్మద్ మాట్లాడుతూ దేశంలో కంప్యూటరైజేషన్, టెలికమ్యూనికేషన్ విప్లవం ఘనత అతనికే చెందుతుంది. అతను విదేశీ విధానంలో చురుకైన పాత్ర పోషించాడు. సెక్రెటరీ సయ్యద్ తాహెర్ అహ్మద్ మాట్లాడుతూ స్థానిక స్వపరిపాలన సంస్థల్లో మహిళలకు 33% రిజర్వేషన్లు కల్పించేందుకు కృషి చేశారన్నారు. చఈ కార్యక్రమంలో డైరెక్టర్ రి జ్వానా సుల్తానా, పి అనిల్ కుమార్, శశి కుమార్, రవి మాస్టర్, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి

రేపల్లె, మేజర్‌న్యూస్: పరిసరాలను పరిశుభ్రంగా ఉంచటం వలన దోమల వ్యాప్తిని అరికట్టవచ్చునని, తద్వారా దోమల వలన సంక్రమించే వ్యాధులకు దూరంగా ఉండవచ్చునని మునిసిపల్ కమీషనర్ కె. సాంబశివరావు తెలియచేశారు. బుధవారం ప్రపంచ దోమల దినోత్సవ సందర్భంగా మున్సిపల్



ఆరోగ్య శాఖ అధికారులు ఆంధ్రరత్న మున్సిపల్ హైస్కూల్ విద్యార్థినీ, విద్యార్థులతో కలిసి దోమల వలన వచ్చే వ్యాధుల గురించి పట్టణంలో అవగాహనా ర్యాలీ నిర్వహించారు. ఇంటి పరిసరాలలో మురుగు నీరు నిల్వ లేకుండా చూడాలని, ప్రతి శుక్రవారం డ్రై డే గా పాటించాలని, దోమ తెరలు వాడాలని నినాదాలు చేస్తూ, ప్రజలను చైతన్య పరిచారు అనంతరం పట్టణంలోని ఖాళీ నీటి కుంటలలో ఆయిల్ బాల్స్ వేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్లు సముద్రాల రమేష్, షేక్ నాతిక్, షేక్ షాహిన్, శానిటరి ఇన్స్పెక్టర్ ఆకు రాతి రామచంద్రరావు శానిటేషన్ సెక్రటరిలు, ఆరోగ్య శాఖ సిబ్బంది, ఆశాలు తదితరులు పాల్గొన్నారు.



## భట్టిప్రోలు గ్రామంలో పొలం పిలుస్తోంది

భట్టిప్రోలు,మేజర్‌న్యూస్: మండల కేంద్రమైన భట్టిప్రోలు గ్రామంలో బుధవారం పొలం పిలుస్తోంది కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మండల వ్యవసాయ అధికారి బి.బ్రహ్మారెడ్డి రైతులకు పలు సూచనలు చేశారు. వరి నారుమడి పద్ధతిలో సాగు చేసే రైతులు,నాటు వేసే ముందు ప్రధాన పొలాన్ని రెండు నుండి మూడు సార్లు వారం రోజుల వ్యవధిలో పొలాన్ని దమ్ము చెయ్యాలి ఇలా చేస్తే కలుపు మొక్కలను పూర్తిగా నాశనం చెయ్యవచ్చు అని తెలిపారు. వరి నారు వయస్సు 25 నుండి 30 రోజులు మించకుండా చూసుకోవాలి. ఈ మద్య కాలంలో పొలంలో వేసిన నారు మొదటి ఎదుగుదల బాగుంటుంది అని ఒక్కవేళ నాటు వెయ్యడం అలస్యమైనప్పుడు నారు కొనలను త్రుంచి నాటు వెయ్యాలి అని చెప్పారు. మండలంలో యూరి యా కొరత గురించి ప్రస్తావిస్తూ,మండలం లోని అన్నీ షాపుల్లో తనిఖీలు నిర్వహించామని చెప్పారు. కార్యక్రమంలో ఏ ఇ ఓలు కారంకి లక్ష్మీ ప్రసన్న,వి బుష్,టి.అఖిల,వి ఏఏ నాగూర్ వలీ,గ్రామ రైతులు పాల్గొన్నారు.



## మండలంలో పొలం పిలుస్తుంది

పిట్టలవానిపాలెం, మేజర్‌న్యూస్: మండలంలోని అల్లూరు రైతు సేవా కేంద్రంలో పొలం పిలుస్తుంది కార్యక్రమం పై అవగాహన సదస్సు నిర్వహించారు. అల్లూరు ఏఈఓ సుదర్శన్ రావు, ఖాజీ పాలెం ప్రశాంతి, అలకాపురం సొసైటీ చైర్మన్ పెనుమత్స వెంకట సత్యనారాయణ, అగ్రికల్చర్ అసిస్టెంట్ శివ నాగేశ్వరి తదితర అధికారులు హాజరయ్యారు. భూసార పరీక్షలు చేయించాలని రైతులకు సూచించారు.



## విద్యార్థులకు కొత్త చట్టాలపై అవగాహన

నిజాంపట్నం, మేజర్‌న్యూస్: డ్రగ్స్ వద్దు ఆరోగ్యమే ముద్దు అని నిజాంపట్నం ఎస్ఐ కందుల తిరుపతిరావు విద్యార్థులకు సూచించారు. ఈ మేరకు ఆయన బుధవారం నిజాంపట్నంలోని వికాస్ పాఠశాలను సందర్శించి విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. విద్యార్థులకు ఈవ్ టీజింగ్, సైబర్ నేరాలు, రోడ్డు ప్రమాదాలు, మరియు మాదకద్రవ్యాల నిర్మూ లనపై నూతన చట్టాలపై అవగాహన కల్పించారు. అనంతరం నిజాంపట్నం సంత బజార్లో డ్రోన్ కెమెరాల సహాయంతో ప్రజల యొక్క రక్షణ మరియు భద్రత దృష్ట్యా సంతలో ఎటువంటి దొంగతనాలు, అవాంఛనీయ సంఘట నలు, అసాంఘిక కార్యకలాపాలు జరగకుండా డ్రోన్ కెమెరాల పరిరక్షణలో పెట్రోలింగ్ నిర్వహించడం జరుగుతుందన్నారు. ఆయన వెంట సిబ్బంది ఉన్నారు.



## దివ్యాంగ పింఛన్లు అందుతాయి: ఎంపిడివో

అద్దంకి, మేజర్‌న్యూస్: నిబంధనలకు అనుగుణంగా ఉన్న దివ్యాంగుల పింఛన్లన్నీ పునరుద్ధరించబడతాయని, ఇందులో ఎలాంటి అధైర్య పడాల్సిన అవసరం లేదని ఎంపీడీవో బి. సింగయ్య అన్నారు. ఎంపీడీవో కార్యాలయం వద్ద బుధవారం ఉదయం సచివాలయ డిజిటల్ సహాయకుల ద్వారా నోటీ సులు అందుకున్న పింఛనర్లు బంధువుల సాయంతో వచ్చి దరఖాస్తులు అం దించారు. 45 మంది అనర్హులుగా నోటీసులు ఇచ్చారని, పురఃపరిశీలన కోసం వచ్చిన వారందరి దరఖాస్తులను ఉన్నతాధికారులకు అందించనున్న ట్లు వెల్లడించారు.

సూర్య
www.suryaa.com
PRAKASAM ప్రకాశం BAPATLA బాపట్ల

# 30శాతం మధ్యంతర భృతి ప్రకటించాలి: ఏపిటిఎఫ్



హనుమంతునిపాడు, మేజర్‌న్యూస్: 12వ పిఆర్‌సి కమిటీను వెంటనే నియామకం చేసి, 30శాతం మధ్యంతర భృతి చెల్లించాలని, ఉద్యోగ ఉపాధ్యాయుల బకాయిల చెల్లింపు వెంటనే పూర్తి చేయాలని ఏపీటీఎఫ్ హనుమంతుని పాడు మండల శాఖ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు కెవి సుబ్బయ్య, జి.శ్రీకాంత్, జిల్లా కార్యదర్శి షేక్ నాయబ్ రసూల్ డిమాండ్ చేశారు. బుధవారం హనుమంతుని పాడు మండలంలో ఏపీటీఎఫ్ సభ్యత్వ నమోదు కార్యక్రమం హనుమంతుని పాడు, కోటతిప్పల, వేములపాడు, గాయం వారి పల్లి, ఆవుల వారి పల్లి మొదలగు పాఠశాలల్లో నిర్వహిం చారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఏపీటీఎఫ్ నాయకులు మాట్లాడుతూ యంఇఓ -1 పోస్టులను కేవలం ప్రభుత్వ ఉపాధ్యాయులను నుండి మాత్రమే నియమించడం సరికాదని, జడ్పీ గవర్నమెంట్ మేనేజ్మెంట్ నుండి సంయుక్త సీనియార్టీ ప్రాతిపదికన యంఈఓ నియామకాలు చేయాలని, పంచాయతీ రాజ్ డిపార్ట్మెంట్ లో కారుణ్య నియామకాలు చేపట్టాలని, రిటైర్ అయిన ఉపాధ్యాయుల గ్రాట్యుటీ, లీవ్ ఎన్కాష్మెంట్, జిఐఎస్ బిల్లులు చెల్లించాలని, సిపిఎస్ విధానాన్ని రద్దు చేయాలని, పెండింగ్ లో ఉన్న మూడు డిఏలు ప్రకటించాలని, హై స్కూల్ ప్లస్ లను పాఠశాల విద్యా శాఖ లోనే కొనసాగించాలని, ఉపాధ్యాయులకు బోధనేతర పనులు నుండి విముక్తి కలిగించాలని, అనవసర యాప్ లను రద్దు చేయాలని వారు డిమా ండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏపీటీఎఫ్ కనిగిరి జోన్ నాయకులు పి.మాలకొండయ్య, కె.రామ్మో హన్, సుబ్రమణ్యం, హజరత్ రెడ్డి, జి.రామక్రిష్ణ, ఇండ్ల ప్రసాద్, హమ్మద్ తదితరులు పాల్గొన్నారు.




## మల్లె తోటలలో సమగ్ర సస్యరక్షణ చర్యలు చేపట్టాలి

అద్దంకి మేజర్ న్యూస్.మల్లె తోటలలో సమగ్ర సస్యరక్షణ చర్యలు తీసుకోవాలని ఉద్యాన అధికారిణి ఎస్ దీప్తి సూచించారు. ధేనువకొండ మరియు గోపాలపురం గ్రామాలలో నిర్వహించిన పొలం పిలుస్తోంది కార్యక్రమంలో భాగంగా ఆమె మాట్లాడుతూ మల్లె తోటలలో మొగ్గ తొలుచు పురుగు నివారణ చర్యలు తీసుకోవాలని సూచించారు. దీని నివారణ కొరకు స్పినో సాడ్ 0.5 ఎం.ఎల్ లీటర్ నీటికి కలిపి పిచికారీ చేయాలని సూచించారు. మండల వ్యవసాయాధికారి కొర్రపాటి వెంకటకృష్ణ మాట్లాడుతూ మొక్కజొన్న లో కత్తెర పురుగు నివారణ చర్యలు చేపట్టాలని సూచించారు. మొవ్వులో కార్బోఫ్యూరాన్ 3 జి గుళికలు ఎకరాకు 4 కేజీ లు మొవ్వులో పడేటట్లు వేయాలని సూచించారు. జిల్లా కలెక్టర్ ఉత్తర్వుల ప్రకారం బర్లీ పొగాకు సాగు చేయవద్దని సూచించారు. ప్రతి రైతు ఈ పంట నమోదు తప్పనిసరి గా చేయించుకోవాలని సూచించారు. కార్యక్రమం లో గ్రామ వ్యవసాయ సహాయకులు పృథ్వీసాయి, శివాని ,యర్రా రాఘవయ్య, యర్రా చలపతి తదితరులు పాల్గొన్నారు.




## మేలైన వ్యవసాయ పద్ధతులపై అవగాహన

చిన్నగంజాం, మేజర్‌న్యూస్: మండలంలోని సంతరావురు గ్రామంలో రైతు సేవ కేంద్రం అద్వర్యంలో మండల వ్యవసాయ అధికారి చంద్రశేఖర్ పర్యవేక్షణలో మేలైన వ్యవసాయ యాజమాన్య పద్దతులపై రైతులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమనికి జ్యోతి బిటిఎమ్ ముఖ్య అతిథిగా హజరై వరి నారుమడులు పోసేప్పుడు తీసుకోవలసిన జాగ్రత్తలు, నారుమడి తయారీ,నారు నాటులో తిసుకోవలసిన సస్యరక్షణ గుర్చి రైతులకు అవగాహన కల్పించారు. అనంతరం మండల వ్యవసాయ అధికారి మాట్లాడుతూ నాటుకు ముందు ఎక్కడైతే చౌడుబారిన పడిందో అక్కడ మురుగు తీయించాలన్నారు. అలాగే ప్రతి రెండు సంవత్సరములకు ఎకరాకు 20 కేజీల జింక్ ను అందించటం వల్ల అధిక దిగబడిన సాదించవచ్చని తెలియజేశారు. వరిలో ఉల్లికోడు సమస్య అధికంగా ఉంటుందని దీనికి పరిష్కారంగా నారు పోసిన 15 రోజులకు ఒకసారి కార్బోఫ్యూరాన్-3జీ గుళికలు మరోసారి నారు పీకబోయే ఐదు రోజులు ముందు వేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జ్యోతి, ఎఓ చంద్రశేఖర్, వివిఎలు బి.కిషోర్, వెంకటరావు, రైతులు పాల్గొన్నారు.



## వేరుశనగ రైతులకు శిక్షణ

చీరాల రూరల్, మేజర్‌న్యూస్: మండలంలోని కావూరివారిపాలెం గ్రామంలో జాతీయ నూనె గింజల మిషన్ పథకం కింద వేరుశనగ రైతులకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బాపట్ల వ్యవసాయ పరిశోధనా స్థానం శాస్త్రవేత్త కృష్ణవేణి మాట్లాడుతూ ప్రతి రైతు వేరుశనగ పైరులో జింక్, జిప్సంలను వేసుకొని సూక్ష్మ పోషకాల లోపాలను తగ్గించుకోవాలని సూచించారు. రసం పీల్చు పురుగుల నుంచి కాపాడటానికి 5% వేప గింజల కషాయాన్ని వాడుకోవాలని సూచించారు. అంతేకాక స్పైనో సాడ్ లీటర్ నీటికి రెండు ఎంఎల్ కలిపి పిచికారీ చేసుకోవాల్సిందిగా సూచించారు. కార్యక్రమంలో సహాయ వ్యవసాయ సంచాలకులు రత్నకుమారి, మండల వ్యవసాయ అధికారి నిర్మలాదేవి, ఏఈఓ శ్రీరామారావు, వివిఏ జ్యోతి, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## బాపట్ల జిల్లాకు దుగ్గిరాల పేరు పెట్టాలి



చీరాల, మేజర్‌న్యూస్: బాపట్ల జిల్లాను దుగ్గిరాల గోపాలకృష్ణయ్య జిల్లాగా పేరు మార్చాలని అదేవిధంగా చీరాలను జిల్లా కేంద్రంగా ప్రకటించాలని కోరుతూ చీరాల ఎన్ఆర్పియం హై స్కూల్ వాకర్స్ అసోసియేషన్ సభ్యులు మద్దతు తెలిపారు. బుధవారం చీరాల హైస్కూల్ ప్రాంగణంలో నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమంలో వారు మాట్లాడారు. వాకర్స్ అసోసియేషన్ సభ్యులు రామకృష్ణ, సురేష్ ,ప్రసాద్, మురళి, శ్రీరామ్ మాట్లాడుతూ చీరాల ను జిల్లా కేంద్రం చేయాలని అదేవిధంగా ఆంధ్ర గోపాలకృష్ణ పేరు పెట్టాలని, తమ సంపూర్ణ మద్దతు ఉంటుందని తెలియజేశారు. ఈ సందర్భంగా చీరాల జిల్లా సాధన జేఏసీ కన్వీనర్ డాక్టర్ తాడివలస దేవరాజు మాట్లాడుతూ ఆగస్టు 29వ తారీఖున బాపట్ల కలెక్టర్ ఆఫీస్ నందు అర్జీలు స్వీకరించడానికి జిల్లాల పునర్విభజన మంత్రుల సంఘం రానున్నది కావున చీరాలను జిల్లా కేంద్రంగా చేస్తూ బాపట్ల జిల్లాకు ఆంధ్ర రత్న దుగ్గిరాల గోపాలకృష్ణయ్య పేరు పెట్టాలి అనేటటువంటి నినాదంతో చీరాలలో ఉండేటువంటి అన్ని రాజకీయ పార్టీలు మరియు వ్యాపార సంఘాలు ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ సంఘాలు మరియు వివిధ రకాల సంఘల నాయకులందరూ కలిసి వచ్చి 29వ తారీఖున కలెక్టర్ ఆఫీసులో చీరాల ఆకాంక్షను అర్జీల రూపంలో తెలియ పరచవల సినగా పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పోలుదాసు రామకృష్ణ, చారగుళ్ళ గురుప్రసాద్,గ్రంథి నారాయణమూర్తి, దోగుపర్తి వెంకట సురేష్, వలివేటి మురళీకృష్ణ, శీరాం రమేష్, గుద్దంటి రమేష్ బాబు, ఏ.నాగ వీరభద్రాచారి, వీరాంజనేయులు, చింతా రమేష్, శ్రీనివాసరావు, చింతా అప్పారావు, వెంకట రమణారావు, దేగల తిరుపతి రావు తదితరులు పాల్గొన్నారు.

## 27వ రోజు కామాక్షి అమ్మవారి శ్రావణ మాస పూజలు





భట్టిప్రోలు,మేజర్‌న్యూస్: మండల కేంద్ర మైన భట్టిప్రోలు శ్రావణమాసం 27వ రోజు బుధవారం బెల్లంకొండ ఆదిశేషయ్య-లీలావతి దంపతుల గృహములో శుక్రవారోత్సవ కమిటీ ప్రధాన నిర్వాహకురాలు అరుణకుమారి ఆధ్వర్యంలో కామాక్షి అమ్మవారి అర్చన మరియు పారాయణ తదుపరి సత్సంగం నిర్వహిం చారు.ఈ సందర్భంగా అరుణ కుమారి మాట్లా డుతూ అష్టలక్ష్మిలను పూజిస్తూ ఆ అమ్మను వరలక్ష్మి అంటారన్నారు.ధాన్య లక్ష్మీ,ధనలక్ష్మి, ధైర్యలక్ష్మి, విజయలక్ష్మి,ఆదిలక్ష్మి,సంతాన లక్ష్మి,గజలక్ష్మి, విద్యాలక్ష్మి అమ్మవారలు ఎవరెవరు ఏ వరాలు కావాలంటే ఆ వరాలు ఇచ్చే తల్లి కనుక ఆమెను వరలక్ష్మి అని పిలుస్తారని అరుణకుమారి తెలిపారు.ఇల్లాలు సాయంసంధ్యా సమయంలో నిద్రించ రాదు,తల దువ్వరాదన్నారు.భోజనం చేయరాదు,అలా చేస్తే లక్ష్మీ ఇంటి నుంచి వెళ్ళిపోతుందన్నారు.మంచి సద్గుణాలు కలిగి ఉండాలని ఆమె పేర్కొన్నారు. కార్యక్రమంలో మాటూరు స్వరూప, గృహలక్ష్మి,దర్శి శశికళ, మద్దుల నలిని, పెనుగొండ నాగరాజు,ఎండూరి సూర్యప్రభ, టి.కన్యాకుమారి, మద్దుల శివకు మారి, బూరెల ధనలక్ష్మి,,బెల్లంకొండ వసుంధర, చీమకుర్తి జ్యోతి కమిటీ సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.

## మెట్ట, వరి సాగు పద్ధతులపై రైతులకు శిక్షణ



తర్లుపాడు, మేజర్‌న్యూస్: మండలంలోని గొల్లపల్లి గ్రామం నందు మెట్టవరి సాగు చేపట్టిన రైతులకు మండల వ్యవసాయ అధికారి పి.జోష్ణ దేవి శిక్షణ, క్షేత్ర ప్రదర్శన నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సహాయ వ్యవసాయ సంచాలకులు మార్కాపురం బాలాజీ నాయక్, కెవికే శాస్త్రవేత్త రమేష్, ఎస్‌యంయస్ వెంకటేశ్వరరెడ్డి రైతులతో చర్చించారు. కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్త రమేష్ మాట్లాడుతూ సాధారణ వరిసాగు కంటే మెట్టవరి సాగువలన కలుగు లాభాలను రైతులకు వివరించారు. ఈ కార్యక్రమంలో ఏఈఓ దేవేంద్ర గౌడ్, వివిఎ గణేష్, గొల్లపల్లి గ్రామ రైతులు పాల్గొన్నారు.



## జిల్లాలో 17 బార్లకు అనుమతులు

**ఎక్సైజ్ శాఖ డిప్యూటీ కమిషనర్ హేమంత్ నాగరాజు**

అద్దంకి, మేజర్‌న్యూస్:బాపట్ల జిల్లా వ్యాప్తంగా మొత్తం 17 బార్లకు అనుమతులు ఇస్తున్నట్లు ఎక్సైజ్ శాఖ డిప్యూటీ కమిషనర్ హేమంత్ నాగరాజు అన్నారు. అద్దంకి సర్కిల్ కార్యాలయం వద్ద మద్యం వ్యాపారులు ఔత్సాహితులతో ఆయన బుధవారం మాట్లాడారు. జిల్లాలో రేపల్లె బాపట్లలో గీత కార్మికులకు కేటాయించగా మిగిలిన 15 చోట్ల బార్లకు దరఖాస్తుల స్వీకరిస్తున్నామన్నారు. ఐదు లక్షల డిపాజిట్ (తిరిగి చెల్లించేందుకు వీలులేని), పదివేల నగదు (ప్రాసెసింగ్ ఫీజు) తో ఈనెల 26వ తేదీలోపు దరఖాస్తు చేసుకోవాలి అన్నారు. బాపట్ల ఎక్సైజ్ కార్యాలయం వద్ద ఈనెల 28వ తేదీ లాటరీ తీయడం జరుగుతుందన్నారు. 21 సంవత్సరాలు నిండిన వారు దరఖాస్తుకు అర్హులన్నారు. ఒక్కొక్కరు దరఖాస్తులెన్నైన ఇవ్వవచ్చన్నారు. అద్దంకిలో

ఒక బార్ కు అనుమతి ఇస్తున్నామన్నారు. ఇప్పటి వరకు ఏడాదికి రూ. 65 లక్షలు చెల్లించేవిధంగా ఉందని, దీన్ని తగ్గిస్తూ రూ. 35 లక్షలకు పరిమితం చేశామన్నారు. ఎక్కువ మంది వ్యాపారులకు అవకాశం కల్పించేందుకు దీన్ని ప్రవేశ పెట్టినట్లు చెప్పారు. అలాగే సమయాన్ని కూడా పెంచామన్నారు. ఉదయం నుంచి రాత్రి 12 గంటల వరకు సరుకు అమ్ముకోవచ్చన్నారు. అంతర్జాలం నేరుగా ధరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు వివరించారు. మూడేళ్ల కాలపరిమితితో మంజూరు అయ్యే ఈ లైసెన్సు రుసుము ప్రతి ఏటా 10 శాతం పెరుగుతుందని తెలిపారు.




## ఈ-క్రాప్ సకాలంలో పూర్తి చేయాలి

**- జెడిఏ శ్రీనివాసరావు**

దర్శి, మేజర్‌న్యూస్: దర్శి సబ్ డివిజన్ పరిధిలోని వ్యవసాయ శాఖలోని క్షేత్ర సహాయక సిబ్బందికి జిల్లా వ్యవసాయ అధికారి ఎస్. శ్రీనివాసరావు సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశం నందు క్షేత్ర సిబ్బంది ఈ పంటను సకాలంలో పూర్తి చేయాలని, తద్వారానే రైతులకు వ్యవసాయ శాఖకు సంబంధించిన అన్ని రాయితీలు వర్తించునని తెలియజేశారు. ప్రతి రైతు సేవ కేంద్రాల్లో యూరియా తగినంత ఉందని, రైతులు వినియోగించుకునేలా చర్యలు తీసుకోవాలని సిబ్బందికి ఆదేశించారు. కార్యక్రమంలో దర్శి సహాయ వ్యవసాయ సంచాలకులు, కె. బాలాజీ నాయక్, శ్రీనివాస్ నాయక్, వెంకటేశ్వర్లు, టెక్నికల్ ఎఓలు, మండల వ్యవసాయ అధికారులు రాధా, శ్రీనివాసరెడ్డి, బాలకృష్ణ నాయక్, ప్రసాదు, తిరుమల్ రావు, ప్రకాష్ రావు సంపత్, వెంకటేష్, క్షేత్ర సహాయక సిబ్బంది పాల్గొన్నారు.

# శక్తి యాప్ ఆవశ్యకతపై విద్యార్థులకు అవగాహన





**సూర్య ప్రతినిధి బాపట్ల**

జిల్లా ఎస్పీ తుషార్ డూడి ఆదేశాల మేరకు జిల్లా పోలీస్ అధికారులు బుధవారం జిల్లా వ్యాప్తంగా తమ పరిధిలోని పాఠ శాలలు/కళా శాలల్లో విద్యార్థుల కోసం ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు నిర్వహిం చారు. శక్తి యాప్ వలన ఉపయోగాలు, సైబర్ నేరాలు, రోడ్డు భద్రత నియమాలు, మహిళా సంబంధిత చట్టాలు, డ్రగ్స్ వలన కలిగే అనర్థాల గురించి విద్యార్థులకు వివరించారు. విద్యార్థుల అభ్యున్నతికి, ఉన్నతమైన లక్ష్యాలను సాధించడానికి తగిన మెళకువలను సూచించారు. శక్తి యాప్ గురించి విద్యార్థులకు వివరించారు. అత్యవసర పరిస్థితుల్లో మహిళలు తక్షణం పోలీస్ సహాయం పొందేందుకు శక్తి యాప్ ఎంతగానో ఉపయుక్తంగా ఉంటుందన్నారు. యాప్ లో ఎస్ ఓ ఎస్ బటన్‌ను నొక్కితే స్థానిక పోలీస్ కంట్రోల్ రూమ్ కు సమాచారం వెళ్లడంతో దగ్గరలో ఉన్న పోలీసులు సహాయం అందిస్తారని తెలిపారు. ప్రస్తుత కాలంలో యువత సోషల్ మీడియా, మొబైల్ యాప్స్, ఆన్‌లైన్ ప్లాట్‌ఫాంలను విస్తృతం గా వినియోగిస్తున్నారని, ఈ నేపథ్యంలో సైబర్ నేరాలు పెరుగుతున్నాయనే విషయాన్ని విద్యా ర్థులకు తెలియజేశారు. అనుమానాస్పద లిం కులు క్లిక్ చేయవద్దని, వ్యక్తిగత సమాచారం, పాస్‌వర్డ్‌లు ఇతరులతో పంచుకోవద్దని హెచ్చరిం చారు. ఎలాంటి సైబర్ వేధింపులు ఎదురైన వెంటనే స్థానిక పోలీస్ స్టేషన్ కు, లేదా 1930 నెంబర్ కు కాల్ చేసి సమాచారం అందించాలని సూచించారు. మహిళలు/బాలికల పై జరిగే వేధింపులు, లైంగిక దాడుల నుండి ప్రస్తుత చట్టాలు డ్రగ్స్ వినియోగం వల్ల కలిగే హానికర ప్రభా వాలపై ప్రత్యే కంగా చర్చించారు. డ్రగ్స్ కారణంగా విద్యార్థుల ఆరోగ్యం, మానసిక స్థితి, విద్యా భవిష్యత్తు అన్నీ నాశనం అవుతాయని హెచ్చరించారు.



## సంతరావూరు, గోనసపుడి గ్రామాల్లో 'పొలం పిలుస్తోంది'

చిన్నగంజాం, మేజర్‌న్యూస్: వైట్, బ్లాక్ బార్లీ పోగాకును మండలంలోని రైతులు సాగుచేయ్యవద్దాని పోగకు పంటను నిషేదించటం జరిగిందని మండల ఏవో చంద్రశేఖర్ రైతులకు సూచించారు. బుధవారం మండలంలోని సంతరావురు, గోనసపుడి గ్రామాల్లో మండల ఏవో చంద్రశేఖర్ అధ్వర్యంలో పోలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏఓ మాట్లాడుతూ మండలంలో రైతులకు సరిపడ ఎరువులు అందుబాటులో వున్నయాని ఎవరు అందోళన చెందవద్దన్నారు. వరి మాగాణి భూముల్లో ఎకరాకు 20 కేజీల జింక్ వాడాలనీ రైతులకు సూచించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి చంద్రశేఖర్, విఎఎలు కిషోర్, వెంకటరావు, రైతులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో మహిళకు తీవ్ర గాయం



మార్టూరు, మేజర్‌న్యూస్: రోడ్డు ప్రమాదంలో మహిళకు తీవ్ర గాయం అయినట్లు ఈఎంటి మనోహర్ తెలిపారు. వివరాలు ఇలా ఉన్నాయి. మార్టూరు టీచర్స్ కాలనికి చెందిన పి.భాగ్యలక్ష్మి (40) భర్త లక్ష్మీనారాయణ ద్విచక్ర వాహనంపై చిలకలూరిపేట పట్టణానికి వెళుతున్న క్రమంలో విజయలక్ష్మి కల్యాణ మండపం సమీపంలో వాహనం అదుపు తప్పి క్రిందకు పడి పోవడంతో తలకు తీవ్ర గాయంతో రక్త శ్రావం అయింది. హుటాహుటిన వారి సొంత వాహనంలో హాస్పిటల్‌కి తరలించారు.



## సమస్యల పరిష్కారానికి పెద్ద పీట

దర్శి, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని దర్శి మున్సిపాలిటీ పరిధిలోనే వార్డుల్లో సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యతనిచ్చి పరిష్కరిస్తున్నట్లు దరిశి మున్సిపల్ చైర్మన్ నారపుశెట్టి పిచ్చయ్య అన్నారు. దర్శి నగర పంచాయతీలోని 1వ వార్డులో సైడ్ కాలువల నిర్మాణం కొరకు నగర పంచాయతీ అధికారులతో కలిసి చైర్మన్ నారపుశెట్టి పిచ్చయ్య పర్యటించారు. మున్సిపల్ సిబ్బంది క్షేత్రస్థాయిలో పర్యటించి వార్డుల సమస్యలు తెలుసుకుని పరిష్కరించాలని చైర్మన్ కోరారు. ఈ కార్యక్రమంలో ఎఈలు శ్రీనివాస్, శ్రీరామ్ మూర్తి, టిడిపి నాయకులు సతీష్, రంగ సుబ్బారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# 31 వరకే పంటల భీమా నమోదు




దర్శి, మేజర్‌న్యూస్: రైతులు పండించే పంటలకు ఇన్సూరెన్స్ చేయించుకోవాలని ఈనెల 31 వరకే గడువు అని మండల వ్యవసాయ అధికారి కె.రాధా తెలిపారు. మండలంలోని బొట్లపాలెం గ్రామంలో పొలం పిలుస్తోంది కార్యక్రమం బుధవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ రాధ మాట్లాడుతూ రైతులం దరూ వేసిన ప్రతి పంటకు పంట బీమా నమోదు చేయించుకోవాలని కోరారు. ఈ పంట వలన అనేక లాభాలు ఉన్నాయని పంట బీమా, పంట నష్టపరిహారం అదే విధంగా అన్ని పథకాలు వర్తిస్తాయన్నారు. అదేవిధంగా వేసిన పంటలకు పంట బీమా చేయించుకోవాలని తెలిపారు. ప్రతి రైతు పొలం పాస్ బుక్ జిరాక్స్, ఆధార్ కార్డు బ్యాంక్ ఎకౌంటు నంబర్‌తో పాటు పంట సాగు ధ్రువీకరణ పత్రం దగ్గర్లోని మీసేవ కేంద్రము లేదా సి.ఎస్.సి సెంటర్లో నమోదు చేసుకోవాల్సిందిగా తెలియజేశారు. పంటల భీమా నమోదుకు ఆఖరు తేది ఆగస్టు 31 అని రైతులందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. అర్హులైన కౌలు రైతులందరూ సంబంధిత విఆర్వోని కలిసి కౌలు కార్డు లు పొందాలన్నారు. కౌలు రైతులకు కూడా అన్నదాత సుఖీభవ వర్తిస్తుందని , బ్యాంకు ద్వారా పంట రుణాలు పొందవచ్చు అన్నారు. ఈ కార్యక్రమంలో రైతులు, వ్యవసాయ సిబ్బంది పాల్గొన్నారు.




## మానవతా శాంతి ర్యాలీ

దర్శి, మేజర్‌న్యూస్: దర్శి మానవత సంస్థ ఆధ్వర్యంలో భారత స్వాతంత్ర్య దినోత్సవం, మానవత సంస్థ వ్యవస్థాపక దినోత్సవంలను పురస్కరించుకొని ఆగష్టు 15 వ తేదీ నుండి 22వ తేదీ వరకు కేంద్ర కమిటీ సూచనలతో, రాష్ట్రంలోని అన్నీ మానవత శాఖ లు శాంతి ర్యాలీ నిర్వహిస్తున్న దానిలో భాగంగా దరిశి లో 200 మంది విద్యార్థులతో,మానవత సంస్థ ప్రతినిధులు, పోలీసుశాఖ సంపూర్ణ సహకారంతో పురవీధులలో భారీగా శాంతి ర్యాలీని ఘనంగా నిర్వహించి,అనంతరం పట్టణ ప్రధాన కూడలైన గడియార స్తంభం సెంటర్లో విద్యార్థులందరూ మానవత ప్రతినిధులతో మానవహారంగా ఏర్పడి ప్రపంచ మానవత దినోత్సవాన్ని కూడా మననం చేసికొని ప్రపంచ శాంతికోసం ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో సంస్థ ప్రకాశం జిల్లా ప్రధాన కార్యదర్శి కపురం శ్రీనివాసరెడ్డి, చైర్మన్ దేవతి వరప్రసాదు, అధ్యక్షులు చీదెళ్ళ.బసవయ్య, కార్యదర్శి గొర్రెపాటి వేణు, కోశాధికారి చింతా తిరుపతిరెడ్డి, జె.సుశీలమ్మ, రోషారావు, ఎసెన్నీహెచ్ సుబ్బారావు, ఖాదర్ మస్తాన్ పాల్గొన్నారు.



## వాహనాలను తనిఖీ చేసిన ఎస్ఐ

పిట్టలవానిపాలెం మేజర్ న్యూస్: మండలంలోని చందోలు పోలీస్ స్టేషన్ పరిధిలోని రెడ్డిపాలెం టోల్ ప్లాజా వద్ద ఎస్సై శివకుమార్ బుధవారం వాహన తనిఖీలు చేపట్టారు. వాహన పత్రాలను తనిఖీ చేసి, వాహన పత్రాలు సరిగా లేని వాహనాలకు అపరాధ రుసుము విధించారు. ద్విచక్ర వాహనదారులు విధిగా హెల్మెట్ ధరించాలని అవగాహన కల్పించారు. ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని కోరారు. చట్టాలను ఉల్లంఘిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. ట్రైని ఎస్సై రాజ్యలక్ష్మి, పోలీస్ సిబ్బంది ఉన్నారు.

# యాజమాన్య పద్ధతులపై రైతులకు శిక్షణ



ముండ్లమూరు, మేజర్‌న్యూస్: మండలంలోని ముండ్లమూరు గ్రామంలో జిల్లా వనరుల కేంద్రం ఒంగోలు, ప్రధాన మంత్రి రాష్ట్రీయ కృషి వికాస్ యోజన 2025 క్రింద ఖరీఫ్ సీజన్ నందు సాగు చేసే పంటలలో చేపట్టవలసిన మేలైన యాజమాన్య పద్ధతులపై శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయాధికారి ఎ.తిరుమలరావు వ్యవసాయ శాఖ నందు అమలులో ఉన్న పథకాలు, విత్తన సరఫరా, క్రాప్ ఇన్సూరెన్స్, పంట నమోదు, అన్నదాత సుఖీభవ, పి.యమ్. కిసాన్ మొదలైన అంశాల గురించి వివరించారు. జిల్లా వనరుల కేంద్రం వ్యవసాయధికారి వి.వి.శేషమ్మ భూసార పరీక్ష ఫలితాల ఆధారంగా ఎరువుల యాజమాన్యం, వరి, కంది, మొక్కజొన్న,, సజ్జ, మిరప పంటలలో విత్తనం వేసే దగ్గర నుండి పంట కోత వరకు చేపట్టవలసిన మేలైన యాజమాన్య పద్ధతుల గురించి, జీవన ఎరువుల ప్రాముఖ్యత గురించి వివరించారు. అనంతరం వివిధ పంటలలో చేపట్టవలసిన మేలైన యాజమాన్య పద్ధతులు గురించిన కరదీపికలను రైతులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో వి.ఎ.ఎ కె.వీరాంజనేయులు, ప్రకృతి వ్యవసాయ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.



## 35 గోవా మద్యం ఫుల్ బాటిళ్లు సీజ్, ఒక వ్యక్తి అరెస్టు

కంభం, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని కంభం గ్రామంలో నెహ్రూ నగర్ ఎందు గోవా మద్యం అమ్మకాలపై కంభం ప్రోహిబిషన్, ఎక్సైజ్ ఇన్స్పెక్టర్, సిబ్బందితో కలిసి దాడులు నిర్వహించారు. ఈ దాడుల్లో పోతురాజుటూరు గ్రామానికి చెందిన కవలకుంట్ల నరేష్ అనే వ్యక్తిని అదుపులోకి తీసుకుని వారి వద్ద నుండి 35 గోవా ఫుల్ (750యంయల్) మద్యం బాటిళ్లను స్వాధీనం చేసుకున్నారు. ఈ సందర్భంగా ఇన్స్పెక్టర్ కొండారెడ్డి మాట్లాడుతూ ఎవరైనా ఇతర రాష్ట్రాలకు చెందిన మద్యం సీసాలు అమ్మిన,బెల్ట్ షాపులు నిర్వహించినా, అక్రమంగా మద్యం తరలించినా, అక్రమంగా మద్యం కలిగి ఉన్నా, అమ్మినా ప్రోహిబిషన్, ఎక్సైజ్ వారికి వెంటనే సమాచారం అందించాలని కోరారు. సమాచారం అందించిన వారి వివరాలు గోప్యంగా ఉంచబడతాయి అని తెలిపారు.

# వాతావరణ సమతుల్యత మొక్కలు నాటడంతోనే సాధ్యం



దొనకొండ, మేజర్‌న్యూస్: వాతావరణ సమతుల్యత మొక్కలు నాటడంతోనే సాధ్యం అవుతుందని ప్రకాశం జిల్లా టీడీపీ లీగల్ సెల్ మాజీ అధ్యక్షుడు పరిటాల సురేష్ అన్నారు. చంద్రన్న పచ్చదనం కార్యక్రమంలో భాగంగా బుధవారం దొనకొండ మండలం మల్లంపేట గ్రామంలో చెన్నయ్య వల్లపునేని వెంకట స్వామి అధ్యకతన దర్శి నియోజకవర్గ టీడీపీ ఇంచార్జ్ గొట్టిపాటి లక్ష్మి లలిత్ సాగర్ ఆదేశాల మేరకు గురువు అచ్చెన్నాయుడు ఆశీస్సులతో ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు గ్రామస్తులకు మొక్కలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సురేష్ మాట్లాడుతూ వాతావరణం సమతుల్యంగా ఉండాలి అంటే అందరూ మొక్కలు నాటి వాటిని పెంచాలి చెట్ల వలన కార్బన్డయాక్సైడ్ తగ్గి ఆక్సిజన్ పెరుగుతుంది అందుకే చెట్లు పెంచడం అవసరం అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

సూర్య www.suryaa.com PRAKASAM ప్రకాశం BAPATLA బాపట్ల

# ఐక్య పోరాటాల ద్వారానే సమస్యల పరిష్కారం




చీరాల, మేజర్‌న్యూస్‌: మున్సిపల్ రంగ కార్మికులు, ఉద్యోగుల సమస్యలకు ఐక్య పోరాటాల ద్వారానే పరిష్కారం సాధ్యమని ఏపీ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె. ఉమామహేశ్వరరావు అన్నారు. బాపట్ల జిల్లా ప్రథమ మహాసభ గురువారం స్థానిక ఎన్.జె. రంగనాయకులు బావనమ్మ కళ్యాణ మండపంలో ఘనంగా జరిగింది.ఈ సందర్భంగా మున్సిపల్ కార్యాలయం వద్ద ఏర్పాటు చేసిన సిఐటియు జెండాను ఉమామహేశ్వరరావు ఆవిష్కరించారు. అనంతరం మున్సిపల్ కార్మికులు, ఉద్యోగులతో రైల్వే స్టేషన్, గడియార స్తంభం సెంటర్, కూరగాయల మార్కెట్ రోడ్, ముంతావారి సెంటర్ ప్రధాన రహదారులపై భారీ ర్యాలీ నిర్వహించారు. ఎర్రజెండాలతో ఊరేగిన ర్యాలీ పట్టణ ప్రజల దృష్టిని ఆకర్షించింది.మహాసభలో ముఖ్య అతిథిగా మాట్లాడిన ఉమామహేశ్వరరావు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం చాపకింద నీరులా వర్క్ ఔట్‌సోర్సింగ్ విధానాన్ని ముందుకు తెస్తోందని, దీని వల్ల కాంట్రాక్ట్ కార్మికులు తీవ్ర నష్టాన్ని చవిచూడాల్సి వస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ మహాసభలో సిఐటియు జిల్లా అధ్యక్షులు సిహెచ్.మణిలాల్, ఉపాధ్యక్షులు ఎం. వసంతరావు, మున్సిపల్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర నాయకులు కె.సామ్రాజ్యం, సిఐటియు చీరాల పట్టణ అధ్యక్షులు ఎన్.బాబురావు, అంగన్వాడీ వర్కర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి రేఖ ఎలిజబెత్, నాయకులు గేరా క్రాంతి సాగర్, దుడ్డు సామేలు, యేంద్లూరి సింగయ్య, నూతలపాటి రాజు, కట్ట కోటేశ్వరరావు, శివ నాగేశ్వరరావు, బండ్లూరి సురేష్ జి కోటేశ్వరి ఐదుగు కుమారి, రాజేశ్వరి, ఎండ్లూరు సంధ్య తదితరులు పాల్గొన్నారు.



## పంటల బీమాకు 31 ఆఖరు తేదీ

దొనకొండ, మేజర్‌న్యూస్‌: ఖరీఫ్ సీజన్‌లో సాగు చేసే పంటలకు బీమా కట్టుకొనేందుకు ఈ నెల 31 ఆఖరు తేదీ అని దర్శి వ్యవసాయ సంచాలకులు కె.బాలాజీ నాయక్ తెలిపారు. మండలంలోని కొచ్చెర్లకోటసిద్దయ్యపాలెం గ్రామాలలో పొలం పిలుస్తోంది కార్యక్రమం మండల వ్యవసాయ అధికారి బాలకృష్ణ నాయక్ అధ్యక్షతన నిర్వహించారు ఈ కార్యక్రమంలో దర్శి సహాయ వ్యవసాయ సంచాలకులు బాలాజీ నాయక్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పంటలకు బీమా కట్టుకొనేందుకు ఈ నెల 31 ఆఖరు తేదీఅని బీమా కట్టుకోవడం వలన ప్రకృతి వైపరీత్యాలు సంభవించినపుడు రైతులు నష్టపోకుండా బీమా ఉపయోగ పడుతుందని తెలిపారు. అన్నదాత సుఖీభవ పిఎం కిసాన్ డబ్బులు పడని వారు గ్రామ వ్యవసాయ సహాయకులు దగ్గరకు వెళ్ళి గ్రీవెన్స్ నమోదు చేసుకోవాలని తెలిపారు. పంట వేసిన రైతులందరు అందరూ తప్పనిసరిగా పంట నమోదు చేపించుకోవలని తెలిపారు. అనంతరం దొనకొండ లోని ఎరువుల షాపులను తనిఖీ చేసి యూరియాను మండలంలోని రైతులకు మాత్రమే అమ్మాలని డీలర్లకు సూచించారు.

## దోమలపై అవగాహన కలిగి ఉండాలి

– డాక్టర్ దార్ల అనుసందీప్



హనుమంతునిపాడు, మేజర్‌న్యూస్‌: మండల కేంద్రములోని ప్రభుత్వ వైద్యశాలలో బుధవారం పరిసరాల పరిశుభ్రతతోనే దోమల నివారణ సాధ్యమని హనుమంతునిపాడు మెడికల్ ఆఫీసర్ డాక్టర్ అను సందీప్, డాక్టర్ ఎం.లక్ష్మీ భార్గవి అన్నారు. ప్రపంచ దోమల నివారణ దినోత్సవాన్ని పురస్కరించు చుకొని మండల కేంద్రంలో అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భం గా వారు మాట్లాడుతూ ప్రాణాంతక వ్యాధుల బారిన పడకుండా దోమల వ్యాప్తిని అరికట్టాలని, పరిసర ప్రాంతాలలో నీటి కుంటలలో నీరు ఉన్నట్లయి తే వాటి పైన బ్లీచింగ్ చెల్లి దోమలు వృద్ధి చెందకుండా చూడాలని అన్నారు. అలాగే పరిసరాలను,నీటి తొట్లను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, అన్నారు. దోమ రహిత గ్రామం, మండలం గా తీర్చిదిద్దేలా ప్రతిఒక్కరూ సహకరించాల న్నారు. మలేరియా కేసులు గతేడాది కంటే ఈ ఏడాది కేసుల సంఖ్య పెరుగు తోందన్నారు. దోమలు కుట్టడం వల్ల అనేక వ్యాధులు ప్రబలు తున్నాయని, ఈ వ్యాధులు ప్రాణాంతకంగా మారే అవకాశం ఉందని అన్నారు. మలేరి యా, ఫైలేరియా, డెంగీ వంటి ఎన్నో వ్యాధులకు దోమలే కారణమన్నారు. ఈ కార్యక్రమంలో మెడికల్ సూపర్వైజర్ జి బాలుడు, జి నాగరాజు వైద్య సిబ్బంది పాల్గొన్నారు.



## పథకాలు ప్రజలకు అందే విధంగా చూడాలి

తాళ్లూరు, మేజర్‌న్యూస్‌: క్షేత్ర స్థాయిలో అభివృద్ధి సంక్షేమ పథకాల అమలుకు మండల స్థాయిలో అన్ని శాఖల సమన్వయం మరింత కీలకమని ఇన్చార్జి ఎంపీడీఓ సానికొమ్ము సత్యం అన్నారు. స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో బుధవారం మండల స్థాయి అధికారుల సమన్వయ సమావేశం ఎంపీడీఓ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీఓ మాట్లాడుతూ.. ప్రభుత్వం ఎంతో ప్రతి ష్టాత్మకంగా నిర్వహిస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలు ఎంత వరకు చేరుతున్నాయి, వాటి వివరాలు ఎప్పటికప్పుడు ఎంపీడీఓ కార్యాలయానికి తమ శాఖల పధరిలో నమాచారం ఇవ్వాలని చెప్పారు. ఇక పై ప్రతి సచివాలయాన్ని తాము పర్యవేక్షిస్తామని చెప్పారు. ఆయా శాఖల పరిధిలో తమకు ఇచ్చిన లక్ష్యాలను చేరక పోయినా నిర్లక్ష్యంగా ఉన్నా తగిన చర్యలు తప్పవని అన్నారు.. పీ- 4 పథకం నిర్వహణ తీరు తెన్నులను, అన్న దాత సుఖీభవ, తల్లికి వందనం, దివ్యాంగుల పెన్షన్ల పునః పరిశీలన, నూతన రేషన్ కార్డుల మంజూరువంటి అంశాలపై చర్చించారు. కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దార్ ఫణీంద్ర వ్యవసాయాధికారి ప్రసాద రావు, ఎంఈఓ -2 సుధాకర్ రావు, ఏపీఓ వెంకట రావు, ఏపీఎం సుధాకర రావు, హౌసింగ్ ఏ.ఈ హనుమంత రావు, ఆర్‌డబ్ల్యుఎస్ ఎఈ వాలి, ఐసీడీఎస్ సిబ్బంది పాల్గొన్నారు.

## వినాయక చవితి మండపాలకు పోలీస్ అనుమతి తప్పనిసరి



దర్శి, మేజర్‌న్యూస్‌: దర్శి సర్కిల్ పరిధిలోని గ్రామాల్లో ఏర్పాటు చేసే వినాయక మండపాలకు పోలీస్ అనుమతి తప్పనిసరిగా తీసుకోవాలని దర్శి సిఐ వై.రామారావు కోరారు. దరిశి పోలీస్ సర్కిల్ పరిధిలోని గ్రామాలలో వినాయక చవితి పండగ సందర్భంగా విగ్రహాలు పెట్టుకున్న కమిటీ మెంబర్లకు సిఐ రామారావు పలు సూచనలను చేశారు. మండపాల వద్ద మత్తు పానీయాలు సేవించరాదని, సేవించి హాజరు కారాదన్నారు. మైకులు, డిజెలు తక్కువ సౌండ్ తో వినియోగించుకోవాలన్నారు. మండపాల వద్ద రాత్రి సమయాల్లో కూడా కమిటీకి సంబంధించిన మెంబర్స్ కొంతమంది లేక ఒక్కరైనా ఉండేవిధంగా చూడాలని కోరారు. పొలిటికల్ స్పీచెస్, ఇతర మతాలను రెచ్చగొట్టే విధంగా మాట్లాడరాదని కోరారు. అసభ్యకరమైన నృత్యాలు డాన్సులు నిషేధం అన్నారు. కనీసం రెండు సీసీ కెమెరాలను అమర్చుకొని ఉండాలన్నారు. నిమజ్జనాల సందర్భంలో మత్తు పానీయాలు సేవించి కాలువలు లేదా సముద్రాలు వద్దకు వెళ్ళరాదని, కరెంటు పోల్స్ దగ్గరగా గాని లేదా మురుగు కాలవల పైన గాని విగ్రహాలను పెట్టరాదాని కోరారు. పోలీసు వారి నుండి వచ్చే సూచనలను ఎప్పటికప్పుడు పాటిస్తూ ఉండాలని సిఐ రామారావు కోరారు.

## నేడు రీసర్వే అభ్యంతరాలపై అర్జీలు స్వీకరణ



చిన్నగంజాం, మేజర్‌న్యూస్‌: మండలంలోని మోటుపల్లి రెవెన్యూ గ్రామంలో రీ సర్వే పూర్తయినట్లు నోటిఫికేషన్ ఇవ్వటం జరిగిందని మండల తహశీల్దార్ జె.ప్రభాకరరావు ఓ ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా తహశీల్దార్ మాట్లాడుతూ మోటుపల్లి గ్రామంలో రీసర్వే పూర్తివ్వటంతో భూరికార్డుల్లో నమోదు ప్రక్రియ పూర్తయిందని, సర్వే నెంబర్ల స్థానంలో ల్యాండ్ పార్సిల్లను జనరేట్ చేసినట్లు తహశీల్దార్ వివరించారు. భూ యజమానుల పేర్లు, విస్తరణం మొదలగు రికార్డుల నమోదుపై అభ్యంతరాలు ఉంటే గురువారం మోటుపల్లి గ్రామ సచివాలయం నందు అర్జీ దాఖలా చేయ్యాలని కోరారు.

## సీపీఐ రాష్ట్ర మహాసభలు విజయవంతం చేయాలి



పామూరు, మేజర్‌న్యూస్‌: ఒంగోలులో జరగనున్న సీపీఐ 28వ రాష్ట్ర మహాసభలను విజయవంతం చేయాలని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు సయ్యద్ మౌలాలి పిలుపు నిచ్చారు. బుధవారం పట్టణంలోని గుజ్జల యల్లమందారెడ్డి భవనంలో మహాసభల గోడపత్రికను ఆవిష్కరిం చారు. ఈ సందర్భంగా మౌలాలి మాట్లాడుతూ 20 నుంచి 23 వరకు ప్రజానాట్యమండలి ఆధ్వర్యంలో కళా ఉత్సవాలు జరుగు తాయని, వెయ్యి కళాకారులు 100 పాటలు, 100 కళారూపాలతో అలరించనున్నారని తెలి పారు. ప్రజా సంస్కృతిని నిర్మించడమే ఉత్సవాల లక్ష్యమని అన్నారు. 23న భారీ ప్రజా ప్రదర్శన, బహిరంగ సభ ఉంటుందని, కార్మికులు, కర్షకులు, యువజ నులు, మహిళలు పెద్ద ఎత్తున పాల్గొననున్నారని తెలిపారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజావ్యతిరేక విధానాలు అవలంబిస్తున్నాయని మౌలాలి విమర్శించారు. మోదీ ప్రభుత్వం దేశ సంపదను కార్పొరేట్లకు వదులు తోందని ఎత్తిచూపారు.జిల్లాలో వెలిగొండ, గుండ్లకమ్మ ప్రాజెక్టులు సంవత్సరాలుగా నిలిచిపో యాయి అన్నారు. ఈసమావేశంలో సిపిఐ మండల కార్యదర్శి పోతల ప్రభాకర్, పాలపర్తి మస్తాన్ రావు, రాగిపాటి సూరిబాబు, వజ్రాల సుబ్బారావు, పేరం రఘునాథరెడ్డి, మహేష్, దేవకుమార్, జిలాని తదితరులు పాల్గొన్నారు.

## నేడు మండల ప్రజాప్రతినిధులకు శిక్షణ



చిన్నగంజాం, మేజర్‌న్యూస్‌: మండలంలోని జడ్పీటిసి, ఎంపీపీ, సర్పంచులు, ఎంపీటీసీలు వంటి స్థానిక ప్రజాప్రతినిధులకు ఒకరోజు శిక్షణ కార్యక్రమం గురువారం నిర్వహింపబడు తుందని ఎంపీడీ వో పూర్ణచంద్ర రావు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా అయిన మాట్లాడుతూ మండల పరిషత్ కార్యాలయం సమావేశ మందిరంలో ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు నిర్వహించనున్న ఈ శిక్షణ తరగతులకు ప్రజాప్రతినిధులు ప్రతి ఒక్కరు తప్పనిసరిగా హాజరుకావాలని ఆయన కోరారు. ఉదయం 10 గంటలకు ప్రారంభమయ్యే మండల స్థాయి సమావేశంలో స్థానిక ప్రభుత్వాలకు ఎన్నిక కాబడిన ప్రజా ప్రతినిధులందరికీ ఈ శిక్షణ ఉంటుందన్నారు.

## మహిళల శ్రేయస్సే సీఎం లక్ష్యం: ఏఎంసి చైర్మన్



పామూరు, మేజర్‌న్యూస్‌: రాష్ట్ర యన్‌డిఏ కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న సూపర్ సిక్స్ పథకాల్లో భాగంగా శ్రీశక్తి ఉచిత బస్సు ప్రయాణం గ్రామీణ మహిళలకు వరమని కనిగిరి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ యారవ రమా శ్రీనివాస్ అన్నారు. బుధవారం మండలంలోని పడమర కట్టకిందపల్లి గ్రామంలో ఆర్‌టిసి బస్సుల్లో ప్రయాణిస్తున్న మహిళలను ఉద్దేశించి ఆయన మాట్లాడారు. ప్రతి మహిళను మహారాణిగా తీర్చిదిద్దేందుకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కృతనిశ్చయంతో ఉన్నారని తెలిపారు. పేద మహిళల విద్య, ఉపాధి, రక్షణ కోసం ఈ పథకం మైలురాయి అవుతుందని పేర్కొన్నారు. కార్యక్రమంలో టిడిపి యువ నాయకుడు లక్ష్మీ నరసాపురం ఎంపిటిసి సభ్యుడు బొల్లా నరసింహారావు, టిడిపి పామూరు పట్టణ అధ్యక్షుడు సయ్యద్ అమీర్ బాబు, గ్రామ కమిటీ అధ్యక్షుడు గట్ల కొండారెడ్డి, మన్నం నరసింహులు స్థానిక ప్రజలు పాల్గొన్నారు.



## ఇంటింటికి తిరిగి కరపత్రాల పంపిణీ

పామూరు, మేజర్‌న్యూస్‌: సిపిఐ 28వ రాష్ట్ర మహాసభలను విజయవంతం చేయాలని సిపిఐ నేతలు ఇంటింటికి తిరిగి కరపత్రాలు పంచి విరాళాలు సేకరించారు. ఈ సందర్భంగా మండల కార్యదర్శి పోతల ప్రభాకర్ మాట్లాడుతూ ఒంగోలులో సిపిఐ రాష్ట్ర మహాసభలో జరుగుతున్నాయని మహాసభలకు రాష్ట్ర కార్యదర్శి మాజీ ఎమ్మెల్యే కె.రామకృష్ణ, అఖిల భారత ప్రధాన కార్యదర్శి డి.రాజా, జాతీయ కార్యదర్శి కె.నారాయణ, కోనవనేని సాంబశివరావు, ఆవుల వెంకయ్య, అక్కినేని వనజ, ముప్పాళ్ల నాగేశ్వరరావు, జెవి.సత్యనారాయణమూర్తి, జి.ఈశ్వరయ్య, నల్లూరి వెంకటేశ్వర్లు, నారాయణ, ఆర్.వెంకట్రావు సహా పలువురు ప్రముఖులు మహాసభలకు హాజరుకానున్నారని తెలిపారు. కార్యక్రమంలో పాలపర్తి మస్తాన్‌రావు, రాగిపాటి సూరిబాబు, వజ్రాల సుబ్బారావు, రఘునాథరెడ్డి, ప్రసాద్, వెంకట్రెడ్డి, దేవకుమార్, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## బొందలపాడు, మాల్యవంతునిపాడులో 'పొలం పిలుస్తుంది'

మర్రాపురం రూరల్, మేజర్‌న్యూస్‌: బొందలపాడు, మాల్యవంతునిపాడు గ్రామాలలో పొలం పిలుస్తుంది కార్యక్రమం నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమంలో భాగంగా మండల వ్యవసాయాధికారిని కె.బుజ్జి బాయ్ మాట్లాడు తూ రెండు రోజుల పాటు కురిసిన వర్షానికి వరి పొలంలో నీరు నిల్వ లేకుండా చూడాలి అని తెలియజేశారు. రైతులు, గ్రామ వ్యవసాయ సహాయకులు పాల్గొన్నారు.

## అద్దంకి నుంచే పోటీ చేస్తా - గెలుస్తా



సంతమాగులూరు మేజర్‌న్యూస్: రానున్న సార్వత్రిక ఎన్నికలలో అద్దంకి నియోజకవర్గ నుండి మళ్లీ పోటీ చేస్తానని భారీ మెజార్టీతో గెలుస్తానని గెలుపును జగనన్నకు గిఫ్టుగా ఇస్తానని అద్దంకి వైసిపి ఇంచార్జ్. పానేం హనీ మీ రెడ్డి అన్నారు. బుధవారం మండలంలోని పుట్ట వారి పాలెం అడ్డ రోడ్డు నందు వాసవి కళ్యాణ మండపంలో మండల స్థాయి కార్యకర్తల సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఈ కార్యక్రమానికి మండల వైసీపీ కన్వీనర్ ఊట్ల నాగేశ్వరరావు అధ్యక్షత వహించారు. బాబు షూరిటీ మోసం గ్యారంటీ అనే కార్యక్రమాన్ని అమలుకు సాధ్యం కానీ వాగ్దానాలు చేసి చంద్రబాబు కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిందని చెప్పిన వాగ్దానాలు తప్పిందని ఆయన విమర్శించారు. గత కొంతకాలంగా తమ వ్యక్తిగత పనులపై నియోజకవర్గంలో పర్యటించలేకపోయానని కొంతమంది వ్యక్తులు చిల్లర రాజకీయాలు చేస్తూ తనను విమర్శిస్తున్నారని రానున్న ఎన్నికల్లో అద్దంకి నుండి పోటీ చేసి విజయ డంకా మూగిస్తానని అన్నారు. మండల వైసీపీ కన్వీనర్ ఊట్ల నాగేశ్వరరావు మాట్లాడుతూ ఇచ్చిన వాగ్దానాలను అమలు పరచడంలో కూటమి ప్రభుత్వం విఫలమైందని ఇప్పటికే ప్రజలలో అసంతృప్తి చెల రేగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి అడవి శ్రీనివాసరావు బాపట్ల జిల్లా రైతు సంఘం వైసిపి అధ్యక్షులు ఈద శ్రీనివాసరెడ్డి బీసీ సెల్ అధ్యక్షులు గోలి రమణ అద్దంకి నియోజకవర్గ ప్రచార కమిటీ అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.

## ఎల్ఐసిని కాపాడాలని ఏఓఐ నిరసన



కనిగిరి, మేజర్‌న్యూస్: ఎల్ఐసి సంస్థను కాపాడాలని, ఏజెంట్లును రక్షించాలనే, నినాదంతో ఎల్ఐసి ఏజెంట్లు యూనియన్, ఏఓఐ (సిఐటియు) ఆధ్వర్యంలో బుధవారం మధ్యాహ్నం కనిగిరి ఎల్ఐసి శాటిలైట్ కార్యాలయం ఆవరణలో నిరసన కార్యక్రమం చేపట్టారు. అనంతరం మేనేజర్ జివిఎస్ సాయికుమార్‌కు వినతిపత్రం అందజేశారు. కార్పొరేషన్ అంగీకరించిన డిమాండ్లను వెంటనే అమలుచేయాలని, వృత్తి పన్నును రద్దు చేయాలని,జివిస్టిని రద్దు చేయాలని, గ్రూప్ ఇన్సూరెన్స్ 85 సంవత్సరాలు వరకు అమలు చేయాలని,ఏజెంట్లుకు మెడిక్లైమ్ సౌకర్యం కల్పించాలనే డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో ఏఓఐ యూనియన్ నెల్లూరు డివిజన్ నాయకులు వికే రావు, ఎస్.కొండలరావు, కే.అనూక్, షేక్ షఫీ, కె.సునీల్, జి.కోటిరెడ్డి, జివి రమణయ్య, పి.మహేష్ తదితరులు ఉన్నారు.

## టిడిపి నేతలతో కొంగల ప్రసాద్ జన్మదిన వేడుక



పామూరు, మేజర్‌న్యూస్: పట్టణంలోని శ్రీ మహాలక్ష్మి మిల్క్ డైరీ వద్ద బుధవారం టిడిపి యువ నాయకుడు ఆర్ఎంపి వైద్యుడు కొంగల ప్రసాద్ జన్మదినోత్సవం ఘనంగా జరిగింది. ఈ వేడుకలో మాజీ జెడ్పీటీసీ బొల్లా మహాలక్ష్మమ్మ, లక్ష్మీ నరసాపురం ఎంపీటీసీ సభ్యుడు బొల్లా నరసింహారావు, బొల్లా మున్నీ జన్మదిన వేడుకల కేక్ కట్ చేసి తినిపించారు. ఈ కార్యక్రమంలో టిడిపి పట్టణ అధ్యక్షుడు సయ్యద్ అమీర్ బాబు, ఉపాధ్యక్షుడు ఇర్రి కోటిరెడ్డి, మండ్ల రమణయ్య, పోక వినోద్, బొల్లా చిన్న మాల్యాద్రి, షేక్ నజీర్, మన్నం వెంకటస్వామి తదితరులు పాల్గొని జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

## కానిస్టేబుల్ ఉద్యోగాలకు ఎంపికైన అభ్యర్థులు 22న డాక్యుమెంట్ల ధృవీకరణకు హాజరుకావాలి

**- జిల్లా ఎస్పీ ఏ.ఆర్ దామోదర్ -**



ఒంగోలు, మేజర్‌న్యూస్ : కానిస్టేబుళ్లుగా ఎంపికైన అభ్యర్థులు ఈనెల 22వ తేదీన ఉదయం 9గంటలకు జిల్లా పోలీస్ కార్యాలయంలో హాజరుకావాలని జిల్లా ఎస్పీ ఏఆర్ దామోదర్ సూచించారు. గత డిసెంబర్, జనవరి నెలలలో ప్రకాశం జిల్లా పోలీస్ పరేడ్ గ్రౌండ్‌లో నిర్వహించిన కానిస్టేబుల్ ఉద్యోగాల ఎంపిక ప్రక్రియకు హాజరైన అభ్యర్థుల్లో, సివిల్, ఏపిఎస్పి విభాగాల్లో ఎస్‌సిటి-పిసిలుగా తుది రాత పరీక్షలో ఎంపికైన పురుష, మహిళా అభ్యర్థులు, ఆగస్టు 22వ తేదీ శుక్రవారం ఉదయం 9 గంటలకు సంభందించిన డాక్యూమెంట్స్ తీసుకోని ప్రకాశం జిల్లా పోలీస్ కార్యాలయంలో హాజరుకావాలని జిల్లా ఎస్పీ ఏ.ఆర్. దామోదర్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు.

**తీసుకురావల్సిన ధృవీకరణ పత్రాలు...**

1.అభ్యర్థులు సెలక్షన్ ప్రక్రియలో అప్పుడు అప్లికేషనుతో జతపర్చిన ధృవకరణ పత్రాలు అన్నీ ఒరిజినల్ సర్టిఫికేట్స్ తీసుకురావాలి

2.పై అన్ని ఒరిజినల్ సర్టిఫికెట్లు గెజిటెడ్ అధికారితో అటెస్టేషను చేయించిన మూడు సెట్ల జెరాక్స్ కాపీలు

3.ఇటీవల తీయించిన ఆరు పాస్పోర్టు సైజ్ కలర్ ఫోటోలతో తప్పనిసరిగా హాజరు కావాలన్నారు

4.హాజరైన అభ్యర్థి అటెస్టేషను ఫారంలో పూర్తి వివరాలు పొందుపరిచిన తర్వాత గెజిటెడ్ అధికారితో ధృవీకరణ చేయంచడం తప్పనసరి

## ఈ పంటపై శిక్షణ




కనిగిరి, మేజర్‌న్యూస్: కనిగిరి సబ్ డివిజన్ పరిధిలోని ఆరు మండలాల రైతు సేవ కేంద్రం సిబ్బందికి సహాయ వ్యవసాయ సంచాలకులు షేక్ జైనులాబ్దీన్ అధ్యక్షతన ఈ-పంట(డిజిటల్ క్రాప్ సర్వే) నమోదుపై శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. శిక్షణా కార్యక్రమంలో సాంకేతిక వ్యవసాయ అధికారి ఒంగోలు బి.శ్రీనివాసరావు నాయక్ మాట్లాడుతూ ప్రతి రెవెన్యూ గ్రామంలో ప్రతి భూకమతమును ఈ పంట నమోదులోకి తప్పకుండా తీసుకొని రావాలని రైతు సేవ కేంద్రం సిబ్బందికి తెలియజేశారు. ఈ పంట నమోదు కార్యక్రమం సెప్టెంబర్ 15లోపు పూర్తి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంను ఉద్దేశించి జిల్లా వ్యవసాయ అధికారి ఎస్ శ్రీనివాసరావు మాట్లాడుతూ యూరియా కొరత లేకుండా రైతు సేవ కేంద్రం సిబ్బంది తమ పరిధిలో ఉన్న రైతు సేవా కేంద్రాల్లో ఏపీ మార్క్‌ఫెడ్ ద్వారా యూరియా నిల్వలు ఉండేలా చూడాలని సూచించారు. రైతు సేవా కేంద్రం సిబ్బందిని సమయపాలన పాటించాలని, రెవెన్యూ గ్రామాల ప్రాథమిక సమాచారం రైతు సేవ కేంద్రం సిబ్బంది వద్ద తప్పకుండా ఉండాలని తెలియజేశారు. కనిగిరి సహాయ వ్యవసాయ సంచాలకులు షేక్ జైనులాబ్దీన్ మాట్లాడుతూ రైతు సేవ కేంద్రం సిబ్బంది జివిఏ ఎలా పెంచాలో దానికి తగ్గ ప్రణాళికలు రూపొందించే అంశంపై రైతు సేవకేంద్రం సిబ్బందికి సూచనలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఆరు మండలాల వ్యవసాయ అధికారులు, మండల ఉద్యాన అధికారులు, వ్యవసాయ విస్తరణ అధికారులు, రైతు సేవ కేంద్రం సిబ్బంది పాల్గొన్నారు.

## పరిటాలవారిపాలెం గ్రామంలో డెంగ్యూ కేసు నమోదు

సంతమాగులూరు మేజర్‌న్యూస్: మండలంలోని పరిటాల వారి పాలెం గ్రామంలోపుట్ట వీర యోగి అనే వ్యక్తికి డెంగ్యూ సోకినట్లు పరీక్షల్లో నిర్ధారణ అయిందని ఎండిఓ జ్యోతిర్మయి పీహెచ్సీ వైద్యాధికారి నిర్మల్ కుమార్ తెలిపారు. ఈనెల 16వ తేదీన గ్రామములో రాపిడ్ పరీక్షలు నిర్వహించగా వేద యోగి అనే వ్యక్తికి పాజిటివ్ రిపోర్టు వచ్చిందని వెంటనే అపరిమితమైన వైద్య శాఖ గ్రామంలో ఫాగింగ్ మిషన్ ద్వారా గ్రామంలోని అన్ని వీధుల్లో పిచికారి నిర్వహించినట్లు వారు తెలిపారు. అంతేకాకుండా గ్రామంలో పారిశుధ్య పనులపై ప్రత్యేక దృష్టి సాధించినట్లు వారు తెలిపారు.

## గణేష్ మండపాలకు అనుమతి తప్పనిసరి:ఎస్ఐ




పుల్లలచెరువు, మేజర్‌న్యూస్: గణేష్ మండపాల ఏర్పాటు, ఉత్సవాల నిర్వహణకు సంబంధిత పోలీసు అధికారుల అనుమతి తప్పనిసరిగా తీసుకోవాలని ఎస్ఐ సంపత్ కుమార్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈనెల 27 నుంచి జరిగే వినాయక చవితిఉత్సవాలు నిర్వహించే నిర్వాహకులు నిబంధనలు పాటించాలని కోరారు.గణేష్ ఉత్సవాల అనుమతులకు దరఖాస్తు పెట్టేముందు దరఖాస్తుతోపాటు పంచాయతీ,అగ్నిమాపక, విద్యుత్ అధికారులు ఇచ్చిన అనుమతులు తప్పనిసరిగా జతచేయాలని పేర్కొన్నారు. బలవంతపు చందాలు, వసూళ్లు, దర్శనాల టికెట్లు పెట్టరాదని తెలిపారు. ఎవరైనా అటువంటి చర్యలకు పాల్పడితే డయల్ 100,లేదా పోలీసులకు సమాచారం ఇవ్వాలని పేర్కొన్నారు. విగ్రహం ఎత్తు, బరువు, ఉత్సవాలు ఎన్ని రోజులు నిర్వహిస్తారు, నిమజ్జనం చేసే తేదీ, సమయం, నిమజ్జనంచేసే ప్రాంతం, వెళ్లే తోవను పోలీసులకు ముందుగా తెలియజేయాలని కోరారు.ఎటువంటి సంఘటనలు చోటు చేసుకోకుండా నిర్వాహకులు చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఉదయం ఆరు నుంచి రాత్రి 10 గంటల వరకు మాత్రమే స్పీకర్లను వినియోగించాలని సూచించారు. మండపం వద్ద సీసీ కెమెరాలు, రాత్రి పూట కాపలాగా ఒకరు ఉండాలని తెలిపారు. నిబంధనలను ఉల్లంఘించిన వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఊరేగింపు సమయంలో అశ్లీలపాటలు ,డాన్సులు చేసినా, మందుగుండు సామగ్రి, టపాసులు వాడితే చర్యలు తప్పవని హెచ్చరించారు. నిర్ణీత సమయంలో నిర్దేశించిన ప్రాంతంలో మాత్రమే నిమజ్జనం చేయాలని తెలిపారు. వినాయక నవ రాత్రి ఉత్సవాలకు సంబంధించి మండపాల ఏర్పాటుకు, డీజేలకు అనుమతులు తప్పనిసరని ఎస్ఐ తెలిపారు. మండపాలు ఏర్పాటుచేస్తున్న ఉత్సవ కమిటీ ముందుగా స్టేషన్‌లో రిపోర్టు ఇవ్వాలన్నారు.అశ్లీలచిత్రాలు, నగ్ననృత్యాలు చేయిస్తే చర్యలు తీసుకుంటామన్నారు.

## వైకాపా మండల కన్వీనర్ బాధ్యతలు చేపట్టిన సంజీవరెడ్డి



పొదిలి, మేజర్ న్యూస్ : వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ మండల కన్వీనర్ గా రెండోసారి గుజ్జుల సంజీవరెడ్డి బాధ్యతలు చేపట్టారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ బలోపేతం చేసిన గుజ్జుల సంజీవరెడ్డికి వైకాపా అధ్యక్షుడిగా నియమించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తనతో ఎంతో నమ్మకంతో రెండవసారి మండల పార్టీ అధ్యక్ష పదవి వచ్చేందుకు కృషిచేసిన వైకాపా జిల్లా అధ్యక్షుడు దర్శి ఎమ్మెల్యే బూచేపల్లి శివప్రసాద్ రెడ్డి,మార్కాపురం నియోజకవర్గ వైకాపా ఇన్చార్జి అన్నా వెంకట రాంబాబు, మాజీ శాసనసభ్యులు చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి ఉడుముల శ్రీనివాసరెడ్డి, జంకె వెంకటరెడ్డి, నగర పంచాయతీ పట్టణ అధ్యక్షులు సాని కొమ్ము శ్రీనివాసరెడ్డి, వైకాపా రాష్ట్ర కార్యదర్శి కెవి రమణారెడ్డి తదితరులకు ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

## టిడిపి నేత మన్నే మాలకొండయ్యకు ఘన నివాళి



పామూరు, మేజర్‌న్యూస్: మండలంలోని వీరభద్రాపురం గ్రామానికి చెందిన టిడిపి కుటుంబ సభ్యుడు మన్నే మాలకొండయ్య మృతితో గ్రామంలో విషాదం నెలకొంది. ఆయన పార్థివ దేహాన్ని పలువురు నేతలు పరామర్శించి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా పామూరు మండల టిడిపి అధ్యక్షుడు పువ్వాడి వెంకటేశ్వర్లు, కనిగిరి వ్యవసాయ మార్కెట్ కమిటీ ఛైర్మన్ యారవ రమా శ్రీనివాసులు భౌతికకాయం పై పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. లక్ష్మీ నరసాపురం ఎంపీటీసీ సభ్యులు బొల్లా నరసింహారావు, వీరభద్రాపురం యూనిట్ ఇంఛార్జి పువ్వాడి రామారావు, పట్టణ టిడిపి అధ్యక్షుడు సయ్యద్ అమీర్ బాబు, ఆసుపత్రి అభివృద్ధి కమిటీ డైరెక్టర్ దేవరపు రమణమ్మ, గ్రామ అధ్యక్షుడు పునాటి వెంకటేశ్వర్లు, గొడుగులూరి కిరణ్ మన్నే నరసింహులు తదితరులు నివాళులు అర్పించారు.

## దోమల నివారణలో ప్రతి ఒక్కరూ భాగస్వామ్యం కావాలి

పొదిలి, మేజర్ న్యూస్: దోమల నివారణలో ప్రతి ఒక్కరూ భాగస్వామ్యం కావాలని డాక్టర్ శరత్ చంద్ర కోరారు. బుధవారం స్థానిక ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాలలో ప్రపంచ దోమల దినోత్సవ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాలలోనే విద్యార్థులచే ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం దోమల ద్వారా వ్యాపించి వ్యాధులపై విద్యార్థులకు వివరించారు. కార్యక్రమంలో ఎస్యూ ఓ కృష్ణయ్య , హెల్త్ అసిస్టెంట్ శ్రీనివాసరెడ్డి,ఎం ఎల్ హెచ్ పి కుమార్,స్కూల్ హెచ్ఎం, ఉపాధ్యాయులు,మరియు ఆశలు పాల్గొన్నారు